ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 162 పేజీలు: 10+4 వెల: 6.50

ఎన్ఐటిలో సీటు సాధించిన దినసరి కూలీ
కళ్లు చెదిరే జగన్నాథుడి ఖజానా 14న లెక్కింపు
5లో

# రైతుకు గరిష్ఠ పరిహారం

**భూ సేకరణలో మానవీయ కోణంతో వ్యవహరించాలి**

**ఆర్ఆర్ఆర్ దక్షిణ, ఉత్తర భాగాలకు ఒకే నంబర్ ఉండాలి**

**హైదరాబాద్-విజయవాడ 6 లేన్ల పనులు 2 నెలల్లో ప్రారంభం**

**ప్రత్యామ్నాయ భూ కేటాయింపులతో అటవీ భూముల స్వాధీనం**

**ఎన్‌హెచ్ఐ పరిధి సమస్యలపై సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి**



బుధవారం ఎన్‌హెచ్ఐ పరిధి సమస్యలపై సమీక్షలో సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి కోమటిరెడ్డి, సిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై10:** జాతీయ రహదారులకు భూసేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మానానికి ఎదురవుతున్న సమస్యలపై బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూసేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండటం,మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండటంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు(ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వేరుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్ర ప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం,ఎన్‌హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం(ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి >>2



ప్రధాని మోడీ, ఆస్ట్రియా ఛాన్సలర్ నేహామ్మర్ సెల్ఫీ

## ఇది యుద్ధాల శకం కాదు

**ఉక్రెయిన్‌కు పూర్తి సాయం అందిస్తాం: మీడియా మీట్‌లో ప్రధాని మోడీ, ఆస్ట్రియా ఛాన్సలర్ నేహామ్మర్**

**వియన్నా, జులై 10:** యుద్ధమోడుతున్న ఉక్రెయిన్‌కు సాధ్యమైనంతగా పూర్తి సాయం చేసేందుకు భారత్,ఆస్ట్రియాలు సిద్ధంగా ఉన్నాయని ప్రధానినరేంద్రమోడీ పేర్కొన్నారు. 41 ఏళ్ల తర్వాత మొదటిసారిగా ఆదేశంలో పర్యటించిన మోడీ ఆస్ట్రియా ఛాన్సలర్ కార్ల్ నేహామ్మర్‌తో చర్చల అనంతరం మీడియాతోమాట్లాడారు. ఇదియుద్ధాల శకం కానేకాదని, సమస్యలు యుద్ధభూమిలో పరిష్కారం కావని చెప్పిన మోడీ శాంతియుతంగా చర్చలద్వారానే ఉక్రెయిన్‌లోశాంతిస్థాపన జరుగుతుందనిఅన్నారు. భారత్; ఆస్ట్రియా దేశాలు రెండూ కూడా ఉక్రెయిన్‌లో శాంతి సుస్థిరత స్థాపన కోసం అవసమైనంతగా సాయం అందించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి నియమనిబంధనల మేరకే ఉక్రెయిన్‌లో శాంతిసుస్థిరత స్థాపనకోసం ఆస్ట్రియా >>2



బుధవారం డిజిపిగా బాధ్యతలు స్వీకరిస్తున్న జితేందర్

## కొత్త డిజిపిగా జితేందర్

**బాధ్యతల స్వీకరణ**

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ నూతన డిజిపిగా జితేందర్ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. హోం శాఖ ముఖ్య కార్యదర్శిగావున్న జితేందర్ నియామకంపై బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో సర్కారు ఉత్తర్వులు జారీ చేయగా ఐదు గంటల సమయంలో ఆయన డిజిపి కార్యాల యానికి చేరుకుని మొదట సాయుధ గార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య డిజిపిగా బాధ్యతలు చేబట్టారు. జితేందర్‌కు డిజిపి కార్యాలయంలో సిఐడి చీఫ్ శిఖా గోయల్, టిఎస్‌పిఎ డైరక్టర్ అభిలాష్ బిస్త్, రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, గ్రేహౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, పర్సనల్ ఐజి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. డిజిపిగా బాధ్యతలు చేబట్టిన అనం తరం జితేందర్ మీడియాతో మాట్లాడుతూ >>2

# పండించే వారికే 'భరోసా'!

**రైతుల సూచనల మేరకే ఇస్తాం**

**ప్రజల సొమ్ము ధర్మబద్ధంగానే ఖర్చు**

**అన్ని జిల్లాల రైతుల సూచనలతో మార్గదర్శకాలు**

**కౌలు రైతులకు కూడా ప్రయోజనమే: డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు**



ఖమ్మంలో రైతుభరోసా వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న డి.సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ప్రజల సొమ్మును ప్రతి పైసా వారి సూచనలు ప్రకారమే పారదర్శకంగా ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం రైతుభరోసా మంత్రి వర్గ ఉప సంఘం అధ్యక్షులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఉమ్మడి ఖమ్మంజిల్లా రైతుభరోసా వర్క్‌షాప్ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత, జౌలి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులు,రైతు సంఘాల నాయకులు వ్యవసాయేతర ప్రముఖులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి, ఎన్ని ఎకరాలు ఉన్నా రైతుకు ఇవ్వాలి, కౌలు రైతుకు ఏ విధంగా న్యాయంచేయాలి అనే అంశాలపై తమ తమ అభిప్రాయాలను మంత్రుల దృష్టికి తెచ్చారు. ముందుగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రైతుబంధు పథకం గత ప్రభుత్వం అడ్డగోలుగా అమలు చేసిందనే విమర్శలు ఉన్నాయని ఆ ప్రభుత్వం ఏకపక్షంగా ఆ పథకాన్ని ఆ విధంగా అమలు చేసిందని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం అయిన తమ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం కాకుండా రాష్ట్రంలోని అన్నిజిల్లాల రైతుల అభిప్రాయాలు తీసుకొని వారి సూచనల మేరకు మార్గదర్శకాలు రూపొందించి న్యాయబద్దంగా రైతు భరోసా ఇచ్చేందుకు ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందులో ఈ అంశంలో రైతులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంతో సహా అందరికి న్యాయం జరిగే విధంగా రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటాడుతూ వ్యవసాయ సీజన్ మొదలైన తర్వాత ప్రభుత్వం రైతుభరోసా నిధులు ఇవ్వకుండా జాప్యం చేసేందుకే ఆసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ >>2



## కెసిఆర్‌కు నోటీసులు!

**కాళేశ్వరంపై విచారణ సాగిస్తున్న పిసి ఘోష్**

**పంపుహౌజ్ ముంపు నివారణ చర్యలపై ఇంజినీర్ల విచారణ**

**హైదరాబాద్, జులై 10,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యంపై సంజాయిషీ చెప్పుకోవడానికి జస్టిస్ పిసిఘోష్ విచారణ కమిటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు నోటీసులు పంపినట్లు తెలిసింది. తుమ్మడి హట్టి నుంచి స్థలమార్పు చేయడంతోపాటు మూడు బ్యారేజిల వైఫల్యంపై జస్టిస్ ఘోష్ విచారణ చేయనున్నది. ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టులో భాగంగా తుమ్మడిహట్టి వద్ద బ్యారేజి నిర్మించల్సి ఉండాల్సింది. తుమ్మడిహట్టి వద్ద 165టిఎంసిల నీటి లభ్యత లేదని కేంద్ర జల శక్తి సంఘం తెలపడం వల్లే స్థలమార్పిడి చేశామని గత ప్రభుత్వం చేస్తున్న ప్రచారంకు ఆధారాలు చూపాలని విచారణ సంఘం కోరే అవకాశం ఉంది. నైరుతి రుతుపవన కాలంలో22లక్షల క్యూసెక్‌ల నీరు ప్రవహించే విధంగా మేడిగడ్డ బ్యారేజి >>2

## భారీగా ఐపిఎస్‌ల బదలీ

**హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా రవిగుప్త**

**శాంతిభద్రతలకు మహేష్ భగవత్**

**గ్రేహౌండ్స్‌కు స్టీఫెన్ రవీంద్ర**

3లో



## భరణానికి ముస్లిం మహిళలూ అర్హులే

**సుప్రీం కోర్టు కీలక తీర్పు**

**న్యూఢిల్లీ,జులై 10:** భరణానికి సంబంధించిన హక్కును కల్పించే 125 సీఆర్‌పీసీ సెక్షన్ కింద ముస్లిం మహిళలు పిటిషన్ దాఖలు చేయొచ్చని నేడు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ముస్లిం మహిళలకు భరణం ఇచ్చే విషయంలో బుధవారం సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. విడాకుల తర్వాత వారు కూడా భరణానికి అర్హులని స్పష్టం చేసింది. 125 సీఆర్‌పీసీ ప్రకారం విడాకులు తీసుకున్న తన భార్యకు భరణం చెల్లించాలంటూ ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ ముస్లిం వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ >>2

# రైతు ఇంట 'భూ' విషాదం



**స్థలం విక్రయించాలంటూ బిల్డర్ల ఒత్తిడి**

**మనస్తాపంతో బాధితుడి అదృశ్యం..**

**కుమారుడు కానరాక తండ్రి హఠాన్మరణం**

**కుటుంబాన్ని కాపాడాలంటూ దుండిగల్ సిఐకి బాధితుడి లేఖ**

**దుండిగల్, జులై 10 ప్రభాతవార్త:** భూవివాదం ఓ రైతు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. స్థలం విక్రయించాలంటూ యజమానిపై బిల్డర్లు బెదిరింపులకు పాల్పడగా ఆయన ససేమిరా అనడంతో తీవ్ర ఒత్తిడి గురి చేశారు. దీంతో మనస్థాపానికి చెందిన రైతు బిల్డర్ల నుండి తన కుటుంబాన్ని కాపాడాలంటూ సిఐకి లేఖ రాసి తన ఇంటి నుండి అదృశ్యమైయ్యాడు. తన కుమారుడు అదృశ్యమడంతో మనోవేదనకు గురైన తండ్రి హఠాన్మరణం చెందారు. ఈసంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండిమైసమ్మ-దుండిగల్ మండలం, బౌరంపేటకు చెందిన రైతు వంపుగూడేం మాధవరెడ్డి కుటుంబానికి దొమ్మరపోచంపల్లి సర్వేనంబర్ 188లో 1ఎకరం34గుంటల వ్యవసాయ భూమి ఉంది. అదే సర్వేనంబర్‌లో త్రిపురల్యాండ్‌మార్క్ అనే రియల్ సంస్థ విల్లాలను నిర్మిస్తుంది. మాధవరెడ్డికి సంబంధించిన వ్యవసాయ స్థలం సదరు వెంచర్ మధ్యలో ఉండడంతో తన స్థలాన్ని విక్రయించాలంటూ త్రిపుర సంస్థకు సుధాకర్ అతన్ని కోరగా నిరాకరించాడు. ఏలాగైనా స్థలం ఇవ్వాల్సిందే అంటూ నిజాంపేట కార్పొరేషన్‌కు చెందిన కార్పొరేటర్ మేకల వెంకటేశంతో కలిసి మాధవరెడ్డిపై ఒత్తిడి తీసుకు వచ్చారు. ఈవిషయంలో రెండునెలల కిందట ఇరువర్గాలకు ఘర్షణ చోటు చేసుకోవడంతో వివాదం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. ఇరువురిపై కేసులు నమోదు చేసిన పోలీసులు రైతు మాధవరెడ్డిని రిమాండ్‌కు పంపగా 15 రోజుల కిందట కండిషన్ బెయిల్‌పై ఇంటికి వచ్చాడు. అయితే మరో వర్గంకు చెందిన బిల్డర్లను అరెస్ట్ చేయకుండా యాంటిసెప్టరి బెయిల్ వచ్చే వరకు పోలీసులు వారికి సహకరించారని బాధితులు ఆరోపిస్తున్నారు.
ఈక్రమంలో కండిషన్ బెయిల్‌పై వచ్చిన రైతు వంపుగూడేం మాధవరెడ్డి సిఐకి లేఖ రాసి అదృశ్యమవడం చర్చనీయాంశంగా మారింది. లేఖలోని సారాంశం ప్రకారం..తమ వ్యవసాయ స్థలాన్ని ఏలాగైన దక్కించుకోవాలని త్రిపుర సంస్థకు చెందిన పసుపులేటి సుధాకర్, నిజాంపేట కార్పొరేటర్ మేకల వెంకటేశం తనపై తీవ్రమైన ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు. గ్రామస్థులను రెచ్చగొట్టి తమను తిట్టిస్తూ అవమానపరచారు. సమస్య పరిష్కారాం కోసం పోలీసులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయింది. ఇక తిరగడం నావల్ల కావడం లేదు. తీవ్ర మనస్థాపానికి గురైయ్యాను. సుధాకర్, వెంకటేశ్‌ల నుండి తన కుటుంబాన్ని రక్షించాలని లేఖ రాసి ఇంట్లో పెట్టి మంగళవారం ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళిపోయారు. లేఖను గమనించిన కుటుంబసభ్యులు పోలీసులకు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రైతు >>2



ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఓ కాంప్లెక్స్‌లో ఎగిసిపడుతున్న మంటలు


## ప్లాస్టిక్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

**హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్ వద్ద ఘటన**

**ప్రైవేట్ ఆసుపత్రిలోని రోగులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 10 ప్రభాత వార్త:** ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో ఓ కమర్షియల్ కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ దత్తసాయి కాంప్లెక్స్‌లోని మూడో అంతస్తులో షార్ట్‌సర్క్యూట్ కారణంగా కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా >>2

# పిల్లల ప్రాణాలకు ఏదీ భద్రత?



**వీధికుక్కల వీరంగంపై హైకోర్టు సీరియస్**

**వారంలో నిపుణుల కమిటీ**

**సర్కార్‌కు హైకోర్టు కీలక ఆదేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై10:** వీధి కుక్కల నియంత్రణపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కుక్కల నియంత్రణకు వారంలోగా నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశించింది. వీధి కుక్కల దాడుల్లో పిల్లలు చనిపోతున్నారని,ఉదాసీనంగా వ్యవహరించే అధికారుల్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని హెచ్చరించింది. పిల్లలతో పాటు జనాలపై కుక్కల దాడుల నేపథ్యంలో ఓ వ్యక్తి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో గతంలోనూ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా మరణాలకు కారణమవుతున్న వీధి కుక్కల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వీధికుక్కల నియంత్రణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని... వ్యాక్సినేషన్ వేయడం లేదని...సరైన ఆహారం లేకపోవడంతో జనాలపై దాడులు చేస్తున్నాయని ఓ వ్యక్తి పిటీషన్ దాఖలు చేశారు. గత ఏడాది ఫిబ్రవరి 19వ తేదీన బాగ్అంబర్‌పేటలో పాఠశాల విద్యార్థిపై కుక్కలు దాడి చేయగా మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యార్థి మృతి సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు ప్రజా ప్రయోజన పిటీషన్‌గా పరిగణలోకి తీసుకుంది. గత నెలలోనూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బిహార్ వలస దంపతుల ఆరేళ్ల కొడుకుపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో కన్నుమూశాడు. ఆయా ఘటనలపై హైకోర్టు బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి బాధ్యత తీరిందని భావించొద్దని...భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అనుపమ్ త్రిపాఠి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని >>2

టిటిడి మాజీ ఇఒ ధర్మారెడ్డి, ఎపి ఐ అండ్ పిఆర్ మాజీ కమిషనర్‌పై విజిలెన్స్ విచారణ
7లో
రూ. 40 లక్షల విలువైన 800 కిలోల గంజాయి పట్టివేత
నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు




న్యూఢిల్లీలో బుధవారం సీజనల్ వ్యాధులపై సమీక్ష చేసిన కేంద్ర వైద్య మంత్రి జెపి నడ్డా

# రైతుకు గరిష్ట పరిహారం

>> చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూసేకరణలో ఉన్న ఆటంకాలపై సిఎం ప్రశ్నించారు. అలైన్‌మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దీంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాద్రాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూసేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్డు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర పాస్‌లు నిర్మించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్ఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్‌చౌదరి తెలిపారు. ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ- నాగ్‌పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని, నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మానానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతంగా చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్‌హెచ్ఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సిఎం సూచించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులపై సిఎం సమీక్షించారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూసేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్రరహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శి శేషాద్రి, సిఎంవో అధికారులు మాణిక్‌రాజ్, చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్‌హెచ్ఐ ప్రాంతీయ అధికారి రజాక్, పిసిసిఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింటీ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌కు నోటీసులు!

>> 27లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహంను ఎందుకు తట్టుకోలేకుండాపోయిందనే అంశపై కూడా విచారణకమిటి నిగ్గుతేల్చేపనిలో మాజీ ముఖ్యమంత్రిని విచారణకు పిలిచే అవకాశం ఉంది. కేంద్రజలశక్తి మంత్రిత్వ సలహాదారు వెదిర శ్రీరాంకు ఇప్పటికే విచారణ కమిటి ముందు శుక్రవారం లేదా సోమవారం హాజరుకావాలని నోటీసులు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ వేగం పెంచారు అందులో భాగంగా పంపుహౌజ్ ముంపు నివారణకు తీసుకోవాల్సిన క్షేత్రస్థాయిలోతీసుకోవాల్సిన చర్యలు పంపుహౌజ్ మునిగిన సందర్భంలో తీసుకున్న చర్యలపై కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణచేస్తున్న పిసిఘోష్ కమీషన్ విచారణ చేసింది. బుధవారం పంపుహౌజ్‌లకు చెందిన ఎఇలు, జస్టిస్‌ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. పంపుహౌజ్ నిర్మాణం, డిజైన్లు, నీటినిల్వ సామర్థ్యం, ఆనకట్టల ఎత్తు, గతంలో పంప్‌హౌజ్‌లు మునిగిన సందర్భాలలో తీసుకున్న చర్యలు, సంబంధిత అంశాలపై వారి నుంచి కమీషన్ వివరాలుతీసుకొంది. వారందరిని కూడా అఫిడవిట్లుదాఖలుచేయాలని కమీషన్ ఆదేశించింది. ట్రాన్స్‌కో ఇంజనీర్లనుఇతర ప్రైవేటు వ్యక్తులను గురువారం నుంచివిచారణ చేయడానికి ఘోష్ విచారణ కమిటీ సమయాత్తం అవుతోంది.

## భారీ అగ్నిప్రమాదం

>> స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. దత్తసాయి కమర్షియల్ కాంప్లెక్ పక్కనే తపాడియా ఆసుపత్రి కూడా ఉండడంతో ఆసుపత్రి వర్గాలు కూడా అలర్ట్ అయ్యారు. ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ముందు జాగ్రత్తగా అక్కడి నుంచి బయటకు పంపించి వేశారు. కాగా ముషీరాబాద్ నుంచి ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌వైపు వెళ్లే వాహనాలను మొత్తం ట్రాఫిక్ పోలీసులు దారి మళ్లించారు. ఆ గోడౌన్‌లో ఉన్న ప్లాస్టిక్ వస్తువులకు ఒక్కసారి మంటలు అంటుకోవడంతో ఆ ప్రాంతమంతా మంటలు, పొగతో నిండిపోయింది. దీంతో ఆ కాంప్లెక్స్‌లో ఉన్న వారు భయభ్రాంతులకు గురై సురక్షిత ప్రాంతాలకు పరుగులుతీశారు. సమాచారం అందుకున్న జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, జిల్లా అదనపు ఫైర్ ఆఫీసర్ ఇ.వేణు, ముషీరాబాద్ ఫైర్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులతో పాటు చిక్కడపల్లి పోలీసు సబ్ డివిజన్ ఎసీపీ ఎల్.రమేష్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్యతో పాటు ఎస్ఐలు నాగరాజు, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశం తదితరులు సంఘటనాస్థలంలో ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు. ముషీరాబాద్, బేగంపేట, గౌలీగూడ ప్రాంతాల నుంచి ఫైరింజన్‌లను రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

# కొత్త డిజిపిగా జితేందర్

>> డిజిపిగా తనను నియమించిన ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిర క్షణతో పాటు నేరాల నివారణకు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ పోలీసులు అన్ని విభాగాల్లో దేశంలో నంబర్ వన్‌గా వున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలను రూపుమాపేందుకు, సైబర్ నేరాల నివారణకు మరింత పటిష్ట చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన విషయంలో సెబ ర్ నేరాల కట్టడికి ఇప్పటికే ప్రత్యేక విభాగాలు పనిచేస్తున్నాయని, ఈ విభాగాలు మంచి ఫలితాలను సాధిస్తున్నాయని డిజిపి కితాబునిచ్చారు. ఈ రెండు విభాగాలను మరింత పటిష్టపరిచి డ్రగ్స్ కట్టడికి, సై బర్ నేరాల నివారణకు మరింతగా కృషి చేస్తామని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాల కట్టడి విషయం లో ప్రభుత్వం కూడా తీవ్రంగానే వుందని జితేందర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశాలకనుగుణంగా పోలీసు శాఖ పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఇదిలావుండగా డిజిపిగా బాధ్యతలు చేబట్టిన వెంటనే జితేందర్ ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ భేటీకి నిఘా విభాగం అదనపు డిజి శివధర్ రెడ్డితో పాటు శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ శిఖా గోయల్, టిఎస్‌పిఎ డైరక్టర్ అభిలాష్ బిస్త్, రైల్వే అదనపు డిజి మహేష్ భగవత్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, మల్టీ జోన్ 1 ఐజి సుధీర్ బాబు, పర్సనల్ ఐజి, చంద్రశేఖర్ రెడ్డి, కో..ఆర్డినేషన్ డిఐజి గజారావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త డిజిపి జితేందర్ తన సహచర ఉన్నతాధికారులకు ప్రభుత్వ లక్ష్యాలను వివరించడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.

# పండించే వారికే 'భరోసా'!

>> అభిప్రాయ సేకరణను చేపట్టారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే తమ ప్రభుత్వానికి అటువంటి ఉద్దేశ్యం లేదని ఉమ్మడి పది జిల్లాలోను రైతుల అభిప్రాయాలను తీసుకొని ఈ ఆసెంబ్లీ సమావేశాల్లోనే రైతు భరోసాపై చర్చించి రైతులకు పంట సాయం అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా ప్రజాధనాన్ని పంట పొలాలకే కాక గుట్టలు, చెరువులు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా రైతుబంధు ఇచ్చిందని అటువంటి విధానం సరికాదని అన్నారు. అందుకే రైతులతోపాటు కౌలు రైతులకు కూడా మేలు చేసేందుకు ఏ విధంగా చర్యలు తీసుకోవాలో రైతుల నుంచే అభిప్రాయాలు తీసుకొని మార్గదర్శకాలు రూపొందిస్తామని అన్నారు. రైతు భరోసా క్యాబినేట్ సబ్ కమిటి చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రైతులందరికి న్యాయం చేసేందుకు ప్రజాదనం సక్రమమైన పద్దతిలో ఖర్చుపెట్టేందుకు పూర్తి స్థాయిలో అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

**పంట పండించే వారికే రైతు భరోసా ఇవ్వాలి**

రైతు భరోసాపై తమ అభిప్రాయాలు చెబుతూ అత్యధికంగా రైతులు పంట పండించే రైతులకే పంట సాయం అందించాలని సూచించారు. సన్న, చిన్నకారు రైతులకు ఇవ్వాలని భూస్వాములకు పంట సాయ ఇవ్వద్దని ఎక్కువ మంది తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. కొంత మంది ఒక రైతుకు ఎంత పొలం ఉన్నప్పటికి పది ఎకరాలు కటాఫ్‌గా తీసుకొని పంట సాయం చేయాలని సూచించారు. కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చి వారికి వ్యవసాయ పరికరాలపై సబ్సిడి, విత్తనాలు ఎరువులపై సబ్సిడి ఇవ్వడంతోపాటు పండించిన పంటలపై బోనస్ ఇవ్వాలని సూచించారు. దీనిపై వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భూమి యజమాని ద్వారా కౌలు రైతు తనకు భూమి కౌలుకు ఇచ్చినట్లు అగ్రిమెంటు వ్రాయించుకుంటే కౌలు రైతు కూడా న్యాయం చేసే వీలుంటుంది. అలా చేయవచ్చా అని ప్రశ్నించారు. దానికి అత్యధిక శాతం రైతుల నుండి ఆ విధంగా అగ్రిమెంట్లు వ్రాయడనే వ్యక్తమయింది. మరికొంత మంది రైతు భరోసా కాకుండా రైతులు పండించే అన్ని పంటలకు బోనస్ ఇవ్వడంతో పాటు విత్తనాలు, ఎరువులపై సబ్సిడి ఇస్తే వ్యవసాయం చేసే వారికి న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు మాట్లాడుతూ అభిప్రాయ సేకరణ వేగంగా జరగాలని రైతు భరోసా ఇచ్చే విషయంలో ఐటి, రిటర్న్లు, తెల్లరేషన్‌కార్డు వంటి అంశాలను పరిగణలోకి తీసుకోకూడదని, కౌలు రైతులకు ఖచ్చితంగా న్యాయం చేయాలన్నారు. రాష్ట్రంలో 30 నుంచి 40శాతం మంది కౌలురైతులు ఉన్నారని ఆత్మహత్యలు చేసుకునే రైతుల్లో వారే అధికమని అన్నారు. మరో రైతుసంఘం నాయకులు బొంతు రాంబాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అనేకమందికి పట్టాలు లేవని అటువంటి రైతులకు ఎటువంటి ప్రయోజనాలు సమకూరడం లేదని అన్నారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తే అన్నిరకాల రైతులకు మేలు జరగుతుందన్నారు. 2011 చట్టాన్ని అమల్లోకి తెస్తే కౌలు రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. పంట రుణమాఫీకి సంబంధించి 2018, 2014 సంవత్సరాల్లో కటాఫ్ డేట్ ప్రకటన వల్ల నష్టపోయారని ఆ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు. ఝాన్సీ అనే మహిళా రైతు మాట్లాడుతూ రైతు భరోసాను ఎవ్వరు వ్యవసాయం చేస్తే వారికే ఇవ్వాలన్నారు. వ్యవసాయం చేయని యజమానులకు రైతు భరోసా ఇవ్వడం వల్ల పొలాలను బిల్లుగా పెట్టి పంట పండించకుండా జాతికి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. సుబాబులు, జామాయిల్ వంటి తోటలు వేసేవారికి రైతు భరోసా ఇవ్వద్దని వారు సూచించారు. ఇలా ఈ చర్చలో అత్యధికంగా కౌలు రైతులకు మేలు చేయాలనే సూచిస్తూనే ఈ వ్యవసాయం చేసే వారికే రైతు భరోసా ఇవ్వాలనే సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాంనాయక్, ఆర్ధిక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కె.రామకృష్ణారావు, శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, డాక్టర్ రాగమయి దయానంద్, తెల్లం వెంకట్రావ్, గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ వి.పాటిల్, వ్యవసాయ శాఖ ఉమ్మడి జిల్లా అధికారులు విజయనిర్మల, బాబురావులు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో బుధవారం జరిగిన బోనాలు వేడుకల్లో గవర్నర్ రాధాకృష్ణన్

## ఢిల్లీలో బంగారు బోనం సమర్పించిన గవర్నర్ రాధాకృష్ణన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై10:** దేవుడిని భిన్న రూపాల్లో మొక్కడ సెక్యులరిజానికి నిదర్శనం అని, ఆ సంస్కృతి బోనాల ఉత్సవాల్లో కనిపిస్తుందని గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో లాల్ దర్వాజ బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన గవర్నర్‌అమ్మవారికి బంగారుబోనం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గోల్కొండ కోటలో అన్ని మతాలవారు అమ్మవారికి మొక్కలు సమర్పిస్తారని. ఇది నిజమైన సెక్యులరిజానికి నిదర్శమని పేర్కొన్నారు.

# రైతు ఇంట 'భూ' విషాదం

>> మాధవరెడ్డి ఆచూకీ కోసం ప్రయత్నించగా ఫలితం లేకుండా పోయింది. ఈనేపథ్యంలో తన కుమారుడు తీవ్ర అవమానికి గురై ఇంటి వెళ్ళిపోయాడని మనో వేదనకు గురైన అతని తండ్రి క్రిష్ణారెడ్డి(70) బుధవారం ఉదయం మృతి చెందాడు. ఇంటి బాధ్యతలు చూసే వ్యక్తి అదృశ్యం అవడం, ఇంట్లో పెద్ద దిక్కు కానరాని లోకాలకు వెళ్ళిపోవడంతో మాధవరెడ్డి ఇంట్లో తీవ్ర విషాదం అలముకుంది.

**కావాలనే కక్షగట్టి చేస్తున్నారు : బాధిత కుటుంబసభ్యులు**

మాధవరెడ్డి అదృశ్యం ఇంటి పెద్దాయన క్రిష్ణారెడ్డి హఠాన్మరణంతో మాధవరెడ్డి కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. త్రిపుర సంస్థకు చెందిన పసుపులేటి సుధాకర్, మేకల వెంకటేశం మరి కొందరూ కావాలనే కక్షగట్టి తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. పూర్వీకుల నుండి వచ్చిన వ్యవసాయ భూమి, దానిపై ఇన్నాళ్ళు ఆధారపడ్డాము, తమకు అంటూ ఉన్నది అదే వ్యవసాయ భూమి మాత్రమే అని తమకు న్యాయం చేయమని పోలీసులకు మొరపెట్టుకున్న ఫలితం లేదన్నారు. సంపన్నులకు సహాకరిస్తూ తమ పట్ల నిర్లక్షంగా వ్యవహరించారని పేర్కొన్నారు. కట్టలతో అధికారులను కట్టి పడేసారని, అందుకే ఇరువర్గాల పైన కేసులు నమోదు చేసినప్పడు మాధవరెడ్డిని జైలుకు పంపిన పోలీసులు సుధాకర్‌తో పాటు ఆయన వర్గానికి బెయిల్ వచ్చే వరకు అరెస్ట్ చేయకపోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఇంటి పెద్దాయన క్రిష్ణారెడ్డి మృతికి, మాధవ రెడ్డికి ఏం జరిగిన పూర్తి బాధ్యత పసుపులేటి సుధాకర్, మేకల వెంకటేశంతో పాటు బిఆర్ఎస్ నాయకులు, పలువురు అధికారులదే అని తేల్చి చెప్పారు.

## విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

**విజయవాడ, జూలై10, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పాతబస్తీ(వన్‌టౌన్)లోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద ఉన్న చిట్టూరి కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి పొద్దుపోయిన తరువాత భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ వాణిజ్యసముదాయంలో నిర్వహిస్తున్న షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల చెలరేగినట్లు గుర్తించారు. స్ధానికులు మంటలు చూసి భయంతో పరుగులు తీసారు. అగ్ని మాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని రెండు ఫైరింజన్లుతో మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంప్లెక్ ఉన్న ప్రాంతంలో అన్ని ఇరుకు మార్గాలు కావడంతో సమీప ప్రజలు భయపడుతున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:10/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NA 136434
2nd Prize Rs.1000000/- 691783
3rd Prize Rs.7000/- 20259
4th Prize Rs.3500/-
16089 20739 29675 48449 49064
59884 69053 73401 76057 86799
5th Prize Rs.200/-
0643 1421 1649 2141 3525
5234 6878 8283 8363 9153
6th Prize Rs.100/-
1011 2609 5209 6198 6260
6672 7035 7683 9027 9080
7th Prize Rs.50/-
017 193 265 383 448
513 698 766 839 912
8st Prize Rs.100000/- 136434
9st Prize Rs. 50000/- 36434
10st Prize Rs. 30000/- 6434
11st Prize Rs. 1000/- 434
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SB 117661
2nd Prize Rs.1000000/- 153179
3rd Prize Rs.7000/- 92596
4th Prize Rs.3500/-
14643 20037 29766 38038 38885
73508 80741 90160 97993 99295
5th Prize Rs.200/-
0915 1029 1372 2954 5247
6346 7510 7767 8429 9430
6th Prize Rs.100/-
0782 1228 2214 4569 5226
5279 8424 9098 9401 9887
7th Prize Rs.50/-
035 156 269 334 496
562 638 711 870 951
8st Prize Rs.100000/- 117661
9st Prize Rs. 50000/- 17661
10st Prize Rs. 30000/- 7661
11st Prize Rs. 1000/- 661
12st Prize Rs. 100/- 61
13st Prize Rs. 10/- 1

DrawDate on:10/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KD 663965
2nd Prize Rs.1000000/- 229942
3rd Prize Rs.7000/- 87520
4th Prize Rs.3500/-
06850 07686 11133 15281 34767
38015 39540 50571 54901 74297
5th Prize Rs.200/-
1085 1638 3510 3721 5001
6042 6983 7081 7565 9654
6th Prize Rs.100/-
0498 2287 2709 3006 5715
6232 6617 7056 7453 9541
7th Prize Rs.50/-
068 173 257 389 426
532 634 702 887 903
8st Prize Rs.100000/- 663965
9st Prize Rs. 50000/- 63965
10st Prize Rs. 30000/- 3965
11st Prize Rs. 1000/- 965
12st Prize Rs. 100/- 65
13st Prize Rs. 10/- 5

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- TH 016434
2nd Prize Rs.1000000/- 366838
3rd Prize Rs.7000/- 21119
4th Prize Rs.3500/-
03711 10264 25046 26729 37603
46285 54025 68021 73293 80480
5th Prize Rs.200/-
0275 1088 1527 1706 1880
2957 4054 4598 4803 5419
6th Prize Rs.100/-
0110 0785 0934 0982 2901
4890 5653 6863 7015 9375
7th Prize Rs.50/-
026 135 269 306 428
565 654 749 879 962
8st Prize Rs.100000/- 016434
9st Prize Rs. 50000/- 16434
10st Prize Rs. 30000/- 6434
11st Prize Rs. 1000/- 434
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

DrawDate on:10/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- CB 793049
2nd Prize Rs.1000000/- 443426
3rd Prize Rs.7000/- 27412
4th Prize Rs.3500/-
02474 23468 27673 35729 39902
53695 65938 69579 69943 97695
5th Prize Rs.200/-
2000 4776 5691 5951 6120
6552 7620 8339 8669 9767
6th Prize Rs.100/-
0516 1153 2886 4658 4936
5693 8568 8585 8882 8945
7th Prize Rs.50/-
011 194 276 332 460
511 686 759 875 971
8st Prize Rs.100000/- 793049
9st Prize Rs. 50000/- 93049
10st Prize Rs. 30000/- 3049
11st Prize Rs. 1000/- 049
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- BD 622136
2nd Prize Rs.1000000/- 853283
3rd Prize Rs.7000/- 74750
4th Prize Rs.3500/-
07479 07934 19152 23289 44840
58507 59138 71149 91688 94639
5th Prize Rs.200/-
1011 1130 1312 3388 3751
5218 7126 7506 9806 9999
6th Prize Rs.100/-
1269 1686 3211 3691 4558
5850 7345 7607 9952 9978
7th Prize Rs.50/-
081 168 285 374 474
553 680 748 812 928
8st Prize Rs.100000/- 622136
9st Prize Rs. 50000/- 22136
10st Prize Rs. 30000/- 2136
11st Prize Rs. 1000/- 136
12st Prize Rs. 100/- 36
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 10/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:10/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 776748
2nd Prize Rs.7000/- 69663
3rd Prize Rs.3500/-
04038 13258 16096 30575 47806
50548 57004 81840 94662 94775
4th Prize Rs.200/-
0844 1032 1158 1593 2470
4582 4670 5398 8385 8845
5th Prize Rs.100/-
0264 1872 3906 4708 4927
5740 6045 7855 8260 8633
6th Prize Rs.50/-
054 151 216 386 427
512 679 717 888 910

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 678915
2nd Prize Rs.7000/- 53513
3rd Prize Rs.3500/-
14071 19462 30790 33448 36394
43911 55457 61039 75201 92395
4th Prize Rs.200/-
0843 1386 2279 3223 4680
6540 7402 9503 9674 9991
5th Prize Rs.100/-
2148 3542 3785 5564 5702
6217 7213 8571 8897 9998
6th Prize Rs.50/-
098 113 298 339 471
517 620 764 854 997

DrawDate on:10/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 624370
2nd Prize Rs.7000/- 49182
3rd Prize Rs.3500/-
22015 26018 30583 33106 39622
47642 64518 73306 73367 92177
4th Prize Rs.200/-
1335 1675 3618 5063 5308
6119 6985 7413 8756 9792
5th Prize Rs.100/-
3327 4195 4208 4582 5025
5509 5996 7643 7720 9998
6th Prize Rs.50/-
044 192 200 385 440
526 694 746 862 997

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 462121
2nd Prize Rs.7000/- 85299
3rd Prize Rs.3500/-
11337 21043 32020 35963 36737
50953 54200 60246 62474 96478
4th Prize Rs.200/-
0866 2304 2936 3244 3938
4324 5190 5755 6212 9720
5th Prize Rs.100/-
0024 0081 1254 2127 2864
4096 5735 8861 9252 9932
6th Prize Rs.50/-
004 147 251 368 451
599 626 781 854 985

DrawDate on:10/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 583805
2nd Prize Rs.7000/- 94480
3rd Prize Rs.3500/-
15478 26801 37230 37495 37775
48313 48537 61346 61700 72803
4th Prize Rs.200/-
1019 1829 2465 2700 3633
3994 4095 4514 5275 6717
5th Prize Rs.100/-
0131 0968 1352 2998 3015
3572 6709 7268 7572 8372
6th Prize Rs.50/-
077 138 215 348 463
513 651 776 817 969

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 214964
2nd Prize Rs.7000/- 71260
3rd Prize Rs.3500/-
14418 25382 36297 47416 47647
58244 69264 71948 82361 93921
4th Prize Rs.200/-
0199 1467 1963 2693 4243
5384 6523 7585 9146 9357
5th Prize Rs.100/-
0797 1237 1846 1854 4021
4142 6098 6472 7164 8208
6th Prize Rs.50/-
053 123 238 387 449
525 622 792 862 945

## వారం - వర్జ్యం

తేది : 11-07-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.10.04
పుబ్బ మ1.03
వర్జ్యం రా.9.11-10.59
దు.ఉ.10.10-11.02, 2) మ.3.24-4.16
శుభసమయం : ఉ.7.45-8.15,
సా.4.45-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కర్కాటకం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన విరోదాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోదాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుం విలువైన సమాచారం అందుకొంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ముస్లిం మహిళలూ అర్హులే

>> వేశారు. దీనిని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆగస్టీన్, జార్జ్ మాసిహ్‌లతో కూడిన దర్మాసనం కొట్టివేసింది. విడాకుల తర్వాత తమ భర్తనుంచి వారు భరణం తీసుకోవచ్చని తీర్పునిచ్చింది. భరణానికి సంబంధించిన హక్కును కల్పించే ఆ సెక్షన్‌ను విడాకులు తీసుకున్న ముస్లిం మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. సెక్షన్ 125 వివాహితలకే కాకుండా మహిళలందరకీ వర్తిస్తుంది. మతంతో సంబంధం లేకుండా ఈసెక్షన్ కింద వివాహితలు భరణం కోరవచ్చు. భరణం ఇవ్వడం అనేది దాతృత్వంకాదు. భార్యతమపై మానసికంగా, ఇతర రకాలుగా ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని కొందరు భర్తలు గుర్తించడం లేదు. గృహిణి పాత్రను, ఆమె త్యాగాన్ని గుర్తించాల్సిన సమయం వచ్చింది' అని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది.

## యుద్ధాల శకం కాదు

>> భారత్‌లు నిరంతరం సహకరించేందుకు సిద్ధంగా ఉంటాయని ఇరుదేశాల అధినేతలు స్పష్టంచేసారు. తటస్థ దేవంగా ఉన్న ఆస్ట్రియా చర్చలకోసం వేదికను కూడా సిద్ధంచేస్తుందని, భవిష్యత్తు శాంతిసదస్సులకు మధ్యవర్తిత్వం వహించేందుకు సైతం తాము సిద్ధమేనని చెప్పారు. అలాగే తమ కేబినెట్‌కూడా నిరంతరం యూరోపియన్ యూనియన్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉందన్నారు. 19వ శతాబ్దంలోనే వియన్నా సదస్సులోనే సుస్థిర శాంతి స్థాపనకోసం పునాదులు వేసిన దేశంగా ఆస్ట్రియా నిలిచిందని ప్రశంసించారు. ఆస్ట్రియాతో దౌత్యసంబంధాలు 75 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రధానిమోడీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. 1983లో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పర్యటనతర్వాత మళ్లీ ప్రధానిమోడీయే మొదటిసారి ఈచిన్న యూరోపియన్ దేశంలోపర్యటించారు.

## ప్రాణాలకు ఏదీ భద్రత?

>> ఆదేశించింది. ప్రభుత్వం దృష్టి సారించాల్సిన ఖరీదైన కాలనీలపై కాదని, మురికివాడలపై అని సీజే ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రభుత్వం చూపించిన లెక్కలపైనా స్పందిస్తూ తమకు గణాంకాలు అక్కర్లేదని, చర్యలు తీసుకుంటే చాలని సూచించింది. అయితే ఇందుకు సంబంధించిన రూల్స్ రూపొందించామని జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేయగా.... రూల్స్ ఎప్పుడూ ఉంటాయని కుక్కల దాడుల్లో పిల్లలు చనిపోతున్నారని సీజే బెంచ్ వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను జులై 18వ తేదీకి వాయిదా వేసింది.

# ముగ్గురు పిల్లలు సహా చెరువులోకి దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## స్థానికుల అప్రమత్తతతో సురక్షితంగా బయట పడిన తండ్రి, ముగ్గురు పిల్లలు

**అబ్దుల్లాపూర్‌మెట్, జులై 10 ప్రభాతవార్త :** మార్నింగ్ వాకింగ్ చేయడానికి తన ముగ్గురు పిల్లలతో కలిసి బయటకు వచ్చిన ఓ వ్యక్తి పిల్లలతో సహా తాను చెరు వులోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికుల అప్రమత్తతో సురక్షితంగా బయటపడిన సంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకులకు చెందిన అశోక్ (40) అనే వ్యక్తి వ్యాపార నిమిత్తం


ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అశోక్, ముగ్గురు పిల్లలు

నగరానికి వలస వచ్చి మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని అల్మాస్‌గూడ శ్రీహోమ్స్ కాలనీలో నివాసముంటూ వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో వ్యాపారంలో నష్టం రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈక్రమంలో బుధవారం తెల్లవారుజామున ఉదయం 6.గంటలకు శ్రీ హోమ్స్‌లోని తన ఇంటి వద్ద నుంచి తన ముగ్గురు పిల్లలు అవిజ్ఞశ్రీ (14), శ్రీధర్ (13), సహస్ర(9) లను వాకింగ్ చేయడానికి తన వెంట తీసుకుని కారులో బయటకు వెళ్లిన అశోక్ నేరుగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడలోని భైరాన్‌ఖాన్ చెరువు వద్దకు వచ్చారు. కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే వేళ్లేందుకు అణువుగా ఉండే చెరువు కట్టపై నుంచి కారు వస్తుండడాన్ని సమీపంలోని తాటిచెట్లపై ఉన్న గీత కార్మికులతోపాటు స్థానికులు గమనిస్తుండగానే అశోక్ తన కారుతో సహా చెరువు లోకి దూకి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ సంఘటనను చూసిన స్థానికులు తక్షణమే సహాయక చర్యల్లో భాగంగా తాడు, ట్యూబుల సహాయంతో చెరువులో దూకిన అశోక్‌తో పాటు ముగ్గురు పిల్లలను సురక్షితంగా బయటకు తీశారు. కాగా ఉదయం ఇంట్లోంచి వాకింగ్‌కు వెళ్లిన తన సోదరుడు అశోక్, ముగ్గురు పిల్లలు ఇంటికి రాకపోవడంతో అశోక్ సోదరుడు సంజీవ మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, అశోక్ సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా ఆచూకీ కోసం మీర్‌పేట పోలీసులు గాలిస్తూ ఇనాంగూడ చెరువు వద్దకు వచ్చేలోపే ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో అశోక్‌తో పాటు ముగ్గురు పిల్లలను మీర్‌పేట పీఎస్‌కు తరలించి వారితో పాటు అశోక్ భార్య, సోదరుడికి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించినట్లు తెలిపారు.



## రాజ్‌తరుణ్ కేసులో ఆధారాలు సమర్పించిన లావణ్య

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాజ్‌తరుణ్ వ్యవహారంలో నార్సింగి పోలీసులకు అన్ని ఆధారాలూ సమర్పించినట్లు నటి లావణ్య వెల్లడించారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వివరాల ప్రకారం, నటి లావణ్య మాల్వి మల్హోత్రాతో పాటు ఆమె సోదరుడి పైనా మొదట ఫిర్యాదు చేశారు. అనంతరం నటుడు రాజ్ తరుణ్ తనను పెళ్ళి చేసుకుని మోసం చేశాడని, ఇప్పుడు పెళ్ళే జరగలేదని చెబుతున్నట్లు లావణ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదయినట్లు వెల్లడించారు. అందుకు సం బంధించిన ఆధారాలైన 170కి పైగా ఫొటోలు, పెళ్ళికి సంబంధించిన ఇతర ఆధారాలు, గర్భవతి అయ్యాక మిస్‌క్యారీ అయిన మెడికల్ రిపోర్టులూ, పుట్టినరోజు సందర్భంగా చెన్నైలోని ఓ హోటల్‌లో బస చేసిన ఆధారాలు పోలీసులకు ఆమె బుధవారం అందజేశారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడిన లావణ్య, 2023లో రాజ్ తరుణ్‌కూ ఆమెకూ గొడవ జరుగగా, రాజ్ తరుణ్ ఆడియో రికార్డింగ్ చేసి తాను తిట్టిన తిట్లను ఎడిట్ చేసినట్లు పేర్కొన్నారు. డ్రగ్స్ కేసుతో తనకు ఏ సంబంధం లేకపోయినా ఉద్దేశపూర్వకంగా ఇరికించారని వాపోయారు. తాను చనిపోయేంత వరకూ న్యాయపోరాటం చేస్తాననీ, తన జీవితం రాజ్‌తరుణ్‌పై ఆదారపడి ఉందనీ అతడి వల్ల తాను గర్భవతిని అయ్యాననీ, కొన్ని కారణాల వల్ల అది మిస్‌క్యారీ అయిందని చెప్పుకొచ్చారు. రాజ్‌తరుణ్‌తో తన పెళ్ళికి సంబంధించి, తమ సంసారానికి సంబంధించి ప్రతీ ఆధారాన్నీ లావణ్య పోలీసులకు సమర్పించినట్లు తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్టసేవలందించిన జితేందర్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపిగా బాధ్యతలు చేబట్టిన జితేందర్ పోలీసు శాఖలో వివాదరహితుడుగా, సౌమ్యుడుగా, సమర్థుడుగా పేరొందారు. పంజాబ్‌లోని ఫెరోజ్‌పూర్‌లో జన్మించిన ఆయన పంజాబ్‌తో పాటు ఢిల్లీలో విద్యాభ్యాసం కొనసాగించారు. 1992లో ఐపిఎస్ అధికారిగా భర్తీ అయిన జితేందర్ ఉమ్మడి ఎపి కేడర్ సాధించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తెలంగాణకు కేటాయించబడ్డారు. ఎస్‌పిగా మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాలలో పనిచేసిన తరువాత డిఐజిగా వరంగల్, వైజాగ్ రేంజిలలో సేవలందించారు. ఐజిగా పదోన్నతి పొందిన తరువాత నగర పోలీసు విభాగంలోని ట్రాఫిక్, శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్‌గా పనిచేశారు. నగర పోలీసు విభాగంలో ఈ రెండు విభాగాలకు అదనపు పోలీసు కమిషనర్‌గా ఇప్పటి వరకు తేజ్‌దీప్ మీనన్, ఎ.కె ఖాన్, జితేంద ర్‌లు మాత్రమే పనిచేశారు. నగర పోలీసు విభాగంలో శాంతి భద్రతలు, ట్రాఫిక్ విభాగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారు. అనంతరం ఆయన రాష్ట్రశాంతి భద్రతల అదనపు డిజిగా కొంతకాలం పనిచేసి, హోం శాఖ ముఖ్య కార్యదర్శిగా వున్న తరుణంలో బుధవారం సా యంత్రం డిజిపిగా సర్కారు నియమించింది. హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా వున్న తరుణంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ విభాగానికి ఇంఛార్జిగా వున్నారు. పోలీసు శాఖలో విశిష్ట సేవలందించినందుకుగానూ ఆయనకు కేంద్రం నుంచి రాష్ట్రపతి పోలీసుపతకంతో పాటు మరో మూడు పతకాలు దక్కాయి. రాష్ట్రంనుంచి అనేక రివార్డులు, అవార్డులు కూడా అందాయి. డిజిపిగా బాధ్యతలు చేబట్టిన జితేందర్ ఎక్కడ ఏ హోదాలో పనిచేసినా తనదైన ముద్ర వుండేలా చూసేవారు. తనను క లిసేందుకు వచ్చే సామాన్య ప్రజలతో ఆయన నేరుగా మాట్లాడడంతో పాటు వారి సమస్యలపై అప్పటికప్పుడు స్పందించి తగిన చర్యలకు సంబంధిత అధికారులను ఆదే శించేవారుగా పేరుంది. కాగా డిజిపిగా నియామక ఉత్తర్వులు వెలువడిన తరువాత జితేందర్, సచివాల యంలో సిఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో మీడియా సంయమనం పాటించాలని హైకోర్టు హితవు

## విచారణ 23వ తేదీకి వాయిదా

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడి యా సంయమనం పాటించాలని హైకోర్టు హితవు పలికింది. ఈ మే రకు బుధవారం నాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ అంశంపై హైకోర్టులో బుధవారం నాడు సాగిన విచారణ లో అనేక అంశాలపై న్యాయస్థానం ద ర్యాప్తు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి మీడియా వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయవద్దని హైకోర్టు కోరింది. కొన్ని పత్రికల్లో జడ్జిల పేర్లు, ఫోటోలు, ఫోన్ నంబర్లు వచ్చాయని, ఇది సరికాదని హైకోర్టు పేర్కొంది, జడ్జిలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు, ఫోటోలు బహిర్గతం చేయడం సరైంది కాదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ విషయంలో మీడియా సంయమనంతో బాధ్యతగా వ్యవహరించాలని హై కోర్టు కోరింది. ఈ విషయమై మీడియాపై తాము విశ్వాసం వుంచుతున్నామని ధర్మాసనం అభిప్రాయపడింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేశారని, అందుకే దీనిపై ప్రస్తుతానికి ఎలాంటి ఆదే శాలు ఇవ్వాలనుకోవడం లేదని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో కేంద్రం 23వ తేదీన కౌంట ర్ దాఖలు చేస్తామని చెప్పిందని హైకోర్టు గుర్తు చేసింది. ఈ కేసులో ఇప్పటికే ప్రతివాదులు కౌం టర్ దాఖలు చేసిన విషయాన్ని వెల్లడించిన హైకోర్టు దీనిపై తదుపరి విచారణను ఈ నెల 23వ తేదీకి వాయిదా వేసింది.

# మేడ్చల్ తహసీల్దార్‌పై సీఎంకు ఫిర్యాదు

**మేడ్చల్, జులై 10. ప్రభాతవార్త :** వారసత్వంగా వస్తున్న భూమిలో తనకు రావాల్సిన వాటా ఇవ్వకుండా మొత్తం భూమిని ఇతర వారసుల పేరుపై పట్టా మార్పు చేసి ఇచ్చిన మేడ్చల్ తహసీల్దార్‌పై సీఎంకు బాసురాది ఉమ ఫిర్యాదు చేసింది. మేడ్చల్ మున్సిపాలిటీలోని గిర్మాపూర్ గ్రామానికి చెందిన బాదితురాలు బాసురాది ఉమ తెలిపిన వివరాల ప్రకారం గిర్మాపూర్‌కు చెందిన బాలయ్యకు ముగ్గురు కొడుకులు మల్లేష్, వీరయ్య, కృష్ణలు ఉండగా తండ్రి బాలయ్య పేరున గ్రామంలోని సర్వే నెంబర్ 41లో 8 గుంటల భూమి ఉంది. కాగా బాలయ్య లేకపోగ సోదరుల్లో మల్లేష్, కృష్ణలు చనిపోయారు. తండ్రి పేరున ఉన్న భూమిని వీరయ్యతో పాటు కృష్ణ భార్య కళాశాతి పేరున మాత్రమే ఈ 8 గుంటల భూమిని మేడ్చల్ తహసీల్దార్ శైలజ పట్టా మార్పిడి చేసి ఇచ్చారని బాధితురాలు ఉమ ఫిర్యాదులో పేర్కొన్నది. వారసత్వంగా వస్తున్న ఈభూమిపై అభ్యంతరాలు తెలుపుతూగతంలో తహసీల్దార్‌కు లిఖిత పూరకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆమె తెలిపారు. తనకు రావాల్సిన భూమిని తనకు రాకుండా ఇతరుల పేరుపై పట్టామార్పిడి చేసిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆమె కోరారు.

# రైతు భరోసాపై 23 వరకూ వర్క్‌షాప్‌లు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రైతు భరోసా పథకం కిందికి ఎన్ని ఎకరాలను తీసుకురావాలనే దానిపై తెలంగాణ సర్కార్ మల్లగుల్లాలు పడుతోంది. ఐదు ఎకరాలకు ఇవ్వాలా లేక 10 ఎకరాల వరకూ ఇవ్వాలా అనేదానిపై తర్జన భర్జనలు పడుతోంది. ఈ నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల వర్క్‌షాప్‌లను నిర్వహించనుంది. ఈ నెల 10వ తేదీ నుండి 23వ తేదీ వరకూ ఉమ్మడి జిల్లాల వారీగా వివిధ ప్రాంతాల్లో వర్క్ షాప్‌లను నిర్వహించనున్నారు. ఈ వర్క్‌షాప్‌ల్లో రైతుల నుండి అభిప్రాయ సేకరణచేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం నుండి వర్కషాప్‌లకు శ్రీకారం చుట్టింది. తొలుత ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోఛైర్మన్ మల్లు భట్టి విక్రమార్క, సభ్యులు డి శ్రీధర్‌బాబు, పి శ్రీనివాసరెడ్డి, టి నాగేశ్వరావుతో కూడిన మంత్రివర్గ ఉప సంఘం రైతు భరోసా వర్క్‌షాప్‌ను నిర్వహించి, అందులో రైతుల నుండి అభిప్రాయ సేకరణ ప్రక్రియ మొ దలు పెట్టింది. అలాగే 11వతేదీన ఆదిలాబాద్‌లోను, 12న మహబూబ్‌నగర్‌లో, 15న వరంగల్, 16న మెదక్, 18న నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్లగొండ, 23నరంగారెడ్డి జిల్లాల్లో వర్క్‌షాప్‌లను నిర్వహించినున్నది.

## తండ్రి, కుమార్తె వీడియోపై అసభ్యకర వ్యాఖ్యలు

# యూ ట్యూబర్ ప్రణీత్ హనుమంతు అరెస్టు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తండ్రి, కుమార్తె వీడియోపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన యూ ట్యూబర్ ప్రణీత్ హనుమంతును తెలంగాణ సైబర్ క్రైం పోలీసులు బెంగళూరులో బుధవారం నాడు అరెస్టు చేశారు. వారం రోజుల క్రితం ప్రణీత్ హనుమంతు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దీనిపై సినీనటులు మొదలుకుని మహిళా సంఘాల వర కు ఆగ్రహం వ్యక్తంచేయడంతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే స్పందించి కేసు నమోదుచేయాలని ఆదేశించడం విదితమే. దీనిపై వెంటనే రంగంలో దిగిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు యూ ట్యూబర్ ప్రణీత్ హనుమంతుపై పలు సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. అయితే అతను అప్పటికే పారిపోవడంతో గాలింపుచేబట్టారు. అయితే ఇదే సమయంలో యూ ట్యూబర్ ప్రణీత్ హనుమంతు తాను కావాలని ఈ వ్యాఖ్యలు చేయలేదని,పొరపాటున చేశానని, ఇందుకు తనను అందరుక్షమించాలని వేడుకున్నాడు. అయినప్పటి కీ సైబర్ క్రైం పోలీసులు ఈ విషయా న్ని తీవ్రంగానే పరిగణించారు. ఇతనికోసం గాలించగా బెంగళూరులో వున్నట్లు తేలడంతో ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లి బుధవారంఅరెస్టు చేసింది. అనంతరం ప్రణీత్ హనుమంతును స్థానికకోర్టులో హాజరుపరిచి హైదరాబాద్ కుతరలించసాగారు. గురువారం అతన్ని హైదరాబాద్ కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించనున్నారు.



## ఇంటర్నేషనల్ వైన్స్ ఆసోషియేషన్ భారత ప్రతినిధులతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై10:** రాష్ట్ర సచివాలయంలో ఐఎస్ డబ్ల్యుఏఐ(ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అండ్ వైన్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులు,ఇతర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,అధికారులు హాజరయ్యారు.

## పెరుగుతున్న పత్తి ధరలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి ధరలు ఆశా జనకంగా ఉన్నాయి. రోజు రోజుకూ క్రమేపీ పెరుగుతున్నాయి. గత వారం రోజులుగా పత్తి ధరలను పరిశీలించినట్లయితే కేవలం వారం రోజుల వ్యవధిలో 300 రూపాయల మేర పెరుగుదల చోటు చేసుకుంది గడచిన వారంలో పత్తి క్వింటాలుకు 7.300 రూపాయల చొప్పున ధర పలుకగా, బుధవారం అది 7,600 రూపాలకు చేరి ఆమేరకు కొనుగోళ్లు జరిగాయి. రాష్ట్రంలోని జమ్మికుంట తదితర మార్కెట్లకు విడి పత్తి అమ్మకానికి రాగా, గరిష్ట ధర 7,600 రూపాయలు, కనిష్ట ధర7,400రూపాయలకువ్యాపారులుకొనుగోలు చేశారు. మోడల్ ధర క్వింటాలు7,500 రూపా యలతో ప్రైవేటు వ్యాపారులు పోటీపడి మరీ పత్తిని కొనుగోలు చేయడంతో రైతులుఒకింత సంతోషం వ్యక్తం చేస్తున్నారు,



## ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బెల్లయ్యనాయక్ బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** తెలంగాణ గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బెల్లయ్యనాయక్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం తన కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనులు, తండాల అభివృద్ధి కృషి చేయాలని సూచించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.

# డిజిపి ఆకస్మిక బదలీకి అనేక కారణాలు!

## మరోమారు సీనియర్లను కాదని, జూనియర్ అధికారికి సర్కారు ప్రాధాన్యం

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు డైరక్టర్ జనరల్‌గా వున్న రవి గుప్తాను సర్కారు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా బదిలీ చేయడం వెనుక అనేక కారణాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి రెండు నెలలుగా డిజిపి రవి గుప్తాను బదిలీ చేయనున్నారని వార్తలు వస్తున్నా ఇంత హఠాత్తుగా బదిలీ చేస్తారని పోలీసు ఉన్నతాధికారులు సైతం ఊహించలేదు. ఇక కొత్త డిజిపి నియామకంలో ప్రభుత్వం మరోమారు సీనియర్లను కాదని జూనియర్ అధికారికి పెద్దపీట వేసింది. ఇలాంటి నియా మకాలు ఉమ్మడి ఎపి హయాంలో కూడా జరగగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మూడవసారి జరగడం గమనార్హం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే సమయంలో రాష్ట్ర కేడర్ ఐపిఎస్ అధికారుల్లో 1981 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అబ్దుల్ ఖయ్యూం ఖాన్ (ఎకె ఖాన్) అందరికంటే సీనియర్. అప్పట్లో అధికారంలో వచ్చిన కెసిఆర్ స ర్కారు ఎ.కె ఖాన్‌నే డిజిపిగా నియమిస్తుందని అందరు అనుకున్నారు. కానీ తెరాస సర్కారు అనూహ్యంగా 1982 బ్యాచ్ అధికారి అనురాగ్ శర్మను డిజిపిగా నియమిం చి ఎకె ఖాన్‌ను ఎసిబి డిజిగా నియమించింది. అనురాగ్ శర్మ తరువాత రెండవ డిజిపిగా 1986 బ్యాచ్ అధికారి మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియా మకం సమయంలో అదే బ్యాచ్‌కు చెందిన రాజీవ్ త్రివేది, తెన్నేలి కృష్ణ ప్రసాద్ (ప్రస్తుతం బాపట్ల ఎంపిగా వున్నారు)ల మధ్య పోటీ నెలకొన్నా ప్రభుత్వం మాత్రం మ హేందర్ రెడ్డివైపే మొగ్గు చూపింది. అయితే డిజిపి పదవి ఆశించిన కృష్ణ ప్రసాద్ కొన్నాళ్ల పాటు విధులకు దూరంగా వుండిపోగా దీనిపై అప్పటి కెసిఆర్ సర్కారు తీవ్ర ంగా స్పందించడంతో ఆయన సైలెంట్ అయ్యారు. మహేందర్ రెడ్డి తరువాత 1990 బ్యాచ్ అధికారి అంజనీ కుమార్ డిజిపిగా నియమితులయ్యారు. వాస్తవానికి ఆ యన ఉమ్మడి ఎపి కేడర్ అయినా విభజన తరువాత ఎపికి కేటాయించబడ్డారు. అయితే ఆయన అక్కడికి వెళ్లకుండా ఇక్కడే కొనసాగి డిజిపిగా నియమించబడ్డారు. అ యితే ఆయన నియామకం సమయంలో 1990 బ్యాచ్‌కే చెందిన రవి గుప్తా సీనియర్ అయినా దీనిపై సర్కారు పట్టించుకోలేదు. అంజనీ కుమార్ డిజిగా కొనసాగుతుం డగానే గత నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగడం, ఫలితాలు వెలువడిన సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో వుండగానే ఆయన అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో భేటీ అవడం జరిగాయి. దీనిపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేసి, ఆ సమయంలో డిజి హోదాలో సీనియర్‌గా వున్న ర వి గుప్తాను డిజిగా నియమించింది. ఇలా గత ఏడాది డిసెంబర్ మూడవ తేదీన రవి గుప్తా డిజిపిగా బాధ్యతలు చేబట్టారు. ఏడు నెలలుగా ఆయన ఈ పదవిలో వు న్నా పలు విషయాల్లో సమిష్టిగా వ్యవహరించలేక పోయారనే విమర్శలను ఎదుర్కొన్నారు. కీలక సమయంలో కిందిస్థాయి అధికారులు ఆయన ఆదేశాలను పెడచెవిన పెట్టారని అభియోగాలు వున్నాయి.

పోలీసు ఉన్నతాధి కారిగా రవి గుప్తాకు మంచి పేరు వుండడంతో పాటు నిజాయితీ గల అధికారిగా పేరున్నా పోలీసు శాఖలో వుం డాల్సిన సమిష్టి వ్యూహాల అమలు, క్షేత్రస్థాయిలో వీటిని అమలు పరచడంలో ఆయన విఫలం అయ్యారని విమర్శలను ఎదుర్కొన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నిక లు రవి గుప్తా హయాంలోనే జరిగాయి. శాంతి భద్రతల వరకు రాష్ట్రంలో భేషుగ్గానే వున్నా మాదకద్రవ్యాల వినియోగం పెరగడం, సైబర్ నేరాలు ఎక్కువవడం, హ త్యలతో పాటు కొన్నిరకాల నేరాలు పెరగడం పోలీసు శాఖకు కొంతకాలంగా అపవాదును తెచ్చిపెట్టింది. ఈ నేపథ్యంలోనే పోలీసు బాస్‌ను మార్చాలని సర్కారు నిర్ణయి ంచినట్లుగా తెలుస్తోంది. ఇక రవి గుప్తా స్థానంలో ఎవరిని నియమించాలనే దానిపైనా సర్కారు అనేక తర్జనభర్జనలు జరిపినట్లు తెలుస్తోంది.

సీనియారిటీ ప్రకారం చూ స్తే 1990 బ్యాచ్ అధికారి ప్రస్తుతం రోడ్ సేఫ్టీ డిజిగా వున్న అంజనీ కుమార్ ముందు వరుసలో వున్నారు. ఆయన తరువాత 1991 బ్యాచ్ అధికారి ఎసిపి డిజిగా వు న్న సి.వి ఆనంద్ వున్నారు. అయితే వీరిని కాదని 1992 బ్యాచ్‌కు చెందిన జితేందర్‌ను సర్కారు డిజిపిగా నియమించింది. ఈ నియామకం కూడా సాయంత్రం నాలు గు గంటలకు జరగగా వెను వెంటనే ఆయన బాధ్యతలు చేబట్టారు. జితేందర్‌ను డిజిపిగా నియమించే విషయంలోనూ సర్కారు మరోమారు సీనియర్లను పక్కన పెట్టిం ది. ఇక డిజిపిగా జితేందర్‌ను నియమించిన తరువాత కేంద్రానికి డిజిపి నియామకానికి సంబంధించి ఒక జాబితాను పంపాల్సి న ఏర్పాట్లను చేయసాగింది.

ఇందులో అంజనీ కుమార్‌తో పాటు సి.వి ఆనంద్, జితేందర్ పేర్లను వుంచేందుకు నిర్ణయించింది. ప్రస్తుతం ఈ ముగ్గురు అధికారులే డిజి హోదాలో వుండడంతో వీరిపేర్లనే కేం ద్రానికి పంపాలని సర్కారు నిర్ణయించినట్లు తెలిసింది. వాస్తవానికి ఐదుగురు పేర్లను పంపే అవకాశం వున్నా డిజి హోదాలో ముగ్గురు మాత్రమే వుండడంతో వీరి పేర్లనే పంపాలని సర్కారు నిర్ణయించినట్లుగా తెలిసింది.

# భారీగా ఐపిఎస్ అధికారుల బదలీ

## హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా రవి గుప్తా

## శాంతి భద్రతల విభాగం బాస్‌గా మహేష్ భగవత్

## గ్రే హౌండ్స్‌కు స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీగా ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ సర్కారు బుధవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. డిజిపిగా వున్న రవి గుప్తాను హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. రైల్వే అద నపు డిజిగా వున్న మహేష్ భగవత్‌ను శాంతి భద్రతల అదనపు డిజిగా బదిలీ చేసి అక్కడ వున్న సంజయ్ కుమార్ జైన్‌ను తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలి యన్ అదనపు డిజిగా నియమించారు. హోంగార్డుల విభాగం అదనపు డిజిగా వున్న స్టీఫెన్ రవీంద్రను గ్రేహౌండ్స్‌కు బదిలీ చేసి అక్కడ వున్న విజయ్ కుమార్ ను పిఅండ్‌ఎల్‌లో నియమించారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్ అదనపు డిజిగా వున్న స్వాతి లక్రాను ఆర్గనైజేషన్స్ విభాగంలో నియమించగా మల్టీజోన్2 ఐజిగా వున్న సుధీర్ బాబును రాచకొండ పోలీసు కమిషనర్‌గా నియమించారు. రాచకొండ పోలీసు కమిషనర్‌గా వున్న డాక్టర్ తరుణ్ జోషిని ఎసిబి డైరక్టర్‌గా బదిలీ చేశారు. మల్టీ జోన్ 1 ఐజిగా పర్స నల్ విభాగంలో వున్న చంద్రశేఖర్ రెడ్డిని, మల్టీ జోన్ 2 ఐజిగా నగర సాయుధ బలగం అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న సత్యనారాయణను నియమించారు. వెయిటింగ్‌లో వున్న రమేష్ నాయుడును రైల్వే ఐజిగా నియమించగా మెదక్ ఎస్‌పిగా నగర పోలీసు విభాగంలోని దక్షిణ, పశ్చిమ మండల డిసిపి ఉదయ్ కుమార్ రెడ్డిని బదిలీ చేశారు. తూర్పు మండల డిసిపిగా వున్న గిరిధర్‌ను వనపర్తి జిల్లా ఎస్‌పిగా బదిలీ చేయగా ఆయన స్థానంలో బాలస్వామిని నియమించారు. వనపర్తి జిల్లా ఎస్‌పిగా పనిచేస్తున్న రక్షిత మూర్తిని నగర సాయుధ బలగం డిసిపిగా బదిలీ చేయగా దక్షిణ, పశ్చిమ మండల డిసిపిగా రాచకొండ టాస్క్‌ఫోర్స్‌లో డిసిపిగా వున్న చంద్రమోహన్‌ను నియమించారు. అయితే పోలీసు శాఖలోని కీలకమైన నిఘా విభాగం, సిటీ పోలీసు విభాగం, సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహా ఇతర విభాగాలలో వున్న వారిని అదేస్థానాల్లో కొనసాగించడం గమనార్హం.

## నేడు ఆర్థికవేత్తలతో ప్రధాని మోడీ సమావేశం



**న్యూఢిల్లీ,జులై 10:** కేంద్ర ప్రభుత్వం 23న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌కు సంబం ధించి ప్రముఖుల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించేందుకు ప్రధాని మోడీ దేశంలోని ప్రముఖ ఆర్థికవేత్తలతో గురువారం సమావేశం అవుతు న్నారు. ప్రధాని సమావేశానికి ఆర్థికవేత్తలు, వివిధ రంగాల నిపుణులతోపాటు నీతి ఆయోగ్ వైస్‌ఛైర్మన్, సుమన్ బేరీ, ఇతర సభ్యులు కూడా హాజరవుతారు. 2047నాటికి భారత దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలు భవిష్యత్తు దృష్టికి బడ్జెట్ సమర్థవంతమైన పత్రంగా ఉంటుందని అన్నారు. నిర్మలసీతారామన్ ఇప్పటికే రాబోయే బడ్జెట్‌పై ఆర్థికవేత్తలు భారతీయ పరిశ్రమలకు చెందిన పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు.

## మేడిగడ్డ బ్యారేజి దిగువకు 42వేల క్యూసెక్కుల వదర

**హైదరాబాద్, జులై 10,ప్రభాతవార్త:**కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజ్‌కు దిగువకు 41500 వరద వెళ్ళిపోతున్నది. జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ ఆదేశాలమేరకు బ్యారేజిలోని 85 గేట్లు తెరిచి ఉంచి దిగువకు నీళ్ళువదులుతున్నారు. బ్యారేజికి 41500 ఇన్‌ఫ్లో ఉండగా అదే మొత్తం కిందికి పోతున్నది. బుధవారం మధ్యాహ్నం నుంచి నీళ్ల అత్యధికంగా దిగువకు పోతున్నాయి. బ్యారేజికి వచ్చిననీరు వచ్చినట్లు కిందికి పంపుతున్నామని అదికారులు తెలిపారు. ఇదిఇలా వుండగా జియోబ్యాగ్ అడ్డుకట్టతో నీటిని పంపింగ్ చేయాలనే ఆలోచనతో రాష్ట్ర నీటిపారుదల ఇంజనీర్లు ఉన్నప్పటికి ఎన్‌డిఎస్‌ఏ, సిడబ్ల్యుసి నుంచి ఏలాంటి అనుమతులు రావడంలేదు. ఫలితంగా ఖరీఫ్ సీజన్‌కు ఎలాగు నీరు ఇవ్వడంలేదు ఇక రబీ సీజన్‌కు కూడా నీటి విడుదల ఇబ్బందులుఎదుర్కొనేందుకు ఉత్తరతెలంగాణ రైతాంగం మానసికంగా సన్నద్ధం కావాల్సి న అవసరం ఉంది. ఇదే రీతిలో వర్షాభావం పరిస్థితులు ఉంటే డిసెంబర్ నెల నుంచి తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది.



## పద్మశ్రీ గ్రహీతలకు చెక్కులు అందించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై10:** రాష్ట్ర పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున చెక్కులను సిఎం పంపిణీ చేశారు. చెక్కులను అందుకున్న వారిలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గడ్డం సమ్మయ్య,దాసరి కొండప్ప,వేలు ఆనందచారి,కూరేళ్ల విఠలాచార్య,కేతావాత్ సోంలాల్ ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పద్మశ్రీ అవార్డు గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.

## మహ్మద్ హుస్సేన్ అక్రమ అరెస్ట్ అమానుషం

### మావోయిస్టు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గతంలో మావోయిస్టు పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) కోల్‌బెల్ట్ ఏరియా ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆ రోజులలో అరెస్ట్ అయి దాదాపు పది సంవత్స రాల పాటు జైలు జీవితం అను భవించి, ప్రస్తుతం సామాన్య జీవితం గడుపుతున్న మహమ్మద్ హుస్సే న్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ తీవ్రంగా ఖండించారు. బుధవారం గోదా వరిఖని మీడియాకు పంపిన ఒక సుదీర్ఘ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మధిర మునిసిపాలిటీ కార్యాలయం, ఖమ్మం జిల్లా
Roc No.E1/11/2024-25/453, ప్రకటన తేది: 10.07.2024
మధిర మునిసిపాలిటీలో మొక్కల సరఫరా మరియు అందవేతకు సీల్డ్ కవర్‌లలో కొటేషన్ కోరబడుతోంది. ప్రారంభ తేది: 11.07.2024, చివరి తేది: 15.07.2024. ఏ ఇతర వివరాలకు పని వేళలలో మధిర మునిసిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్‌ను సంప్రదించండి. సంప్రదించవలసిన మొబైల్ నం: మునిసిపల్ ఇంజనీర్ (7995075404).
సం/- కమిషనర్, మధిర మునిసిపాలిటీ
DIPR.No.1690-PP/CL/Advt/1/2024-25, తేది: 10.07.2024

తెలంగాణ ప్రభుత్వం
కొల్లాపూర్ మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం: నాగర్‌కర్నూల్ జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానిస్తూ ప్రకటన
R.No.KLPR/DPRs/EOI/2024-25 తేది: 09.07.2024
కొల్లాపూర్ మునిసిపాలిటీలో TUFIDC/SDF/15వ FC/మునిసిపల్ సాధారణ నిధులు మరియు ఏ ఇతర గ్రాంట్‌లు/నిధుల క్రింద వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి సవివర అంచనాలు, డ్రాయింగ్‌లు మరియు డిజైన్‌ల యొక్క తయారీకి పేరొందిన/అనుభవం గల ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌ల నుండి "ఆసక్తి వ్యక్తీకరణ" (EOI) ఆ మునిసిపాలిటీ ఆహ్వానిస్తోంది. ఆసక్తి గల సంస్థలు RFP డాక్యుమెంట్‌లను కొల్లాపూర్ మునిసిపాలిటీ కమిషనర్ పేరిట RFP డాక్యుమెంట్ యొక్క వెల నిమిత్తం రూ.5,000/- డిమాండ్ డ్రాఫ్ట్ (నాన్-రిఫండబుల్) దాఖలు చేయడంచే కొల్లాపూర్ మునిసిపాలిటీ కమిషనర్ కార్యాలయం నుండి 10.07.2024 మ.3.00 గం. ఆపై RFP డాక్యుమెంట్‌లను పొందవచ్చును. ఆసక్తి వ్యక్తీకరణ సీలు కవర్ దాఖలుకు, చివరి తేది: 12.07.2024 మ.2.00 గం. మరి ఏ ఇతర వివరాలకైనా పనివేళలలో కొల్లాపూర్ మునిసిపాలిటీ ఇంజనీరింగ్ సెక్షన్‌లో సంప్రదించవచ్చును. మునిసిపల్ ఇంజనీర్ కాంట్రాక్ట్ మొబైల్ నం.(7382467691).
సం/- కమిషనర్, కొల్లాపూర్ మునిసిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా
DIPR.No.1681-PP/CL/Advt/1/2024-25, తేది: 10.07.2024

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)
రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి "పాట పార్టీ" అధ్యక్షులు శ్రీ మచ్చెర్ల వెంకట రెడ్డి గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానికానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ హెచ్. పవన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి (2) శ్రీమతి మచ్చెర్ల రాజశ్రీ గారు, కోశాధికారి మరియు పార్టీ ప్రధాన కార్యాలయము డోర్‌నెం: 8-3-229/డి/11/2, వెంకటగిరి, యూసఫ్‌గూడ, హైదరాబాద్-500045. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, డిటిసిపి భవనము, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్- 500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు "పాట పార్టీ" ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.
తేది:10-07-2024 సం/- అధ్యక్షులు : పాట పార్టీ

వార్త


గతం చూసి గర్వించడం తప్పు
ప్రస్తుతాన్ని అధ్యయనం చేయడం అవసరం.

-కుందుర్తి

# రాబడి కోసం భద్రతకు నీళ్లు!

దేశంలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. ఇంటి నుంచి బయటికి వెళ్లినవారిని క్షేమంగా తిరిగి వస్తారన్న గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయో అన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అన్నెంపున్నెం ఎరుగని వేలాదిమంది అమాయకులు ఈ రోడ్డుప్రమాదానికి బలైపోతున్నారు. ఒకరిద్దరు కాదు, ఒకరోజు రెండు రోజులు కాదు యేటా వేలాది మంది అసువులు బాస్తున్నారు. లక్షలాదిమంది అంగ వికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గుతుంటే భారత్‌లో మాత్రం పెరిగిపోతున్నాయి. విశ్వవ్యాప్తంగా రహదారి భద్రతకు సంబంధించి ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం 2010-21 మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల మరణాలు ఐదుశాతం మేర తగ్గాయి. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం ఉన్న 108దేశాల్లో రహదారి దుర్ఘటన మరణాలు తగ్గుముఖంపడితే అదే కాలానికి భారత్‌లో మాత్రం పదిహేను శాతానికి ఎగబాకాయి. తాజాగా బుధవారం తెల్లవారు జామున లక్నో ఆగ్రాఎక్స్‌ప్రెస్ రహదారిపై జరిగిన ప్రమాదంలో పద్దెనిమిది మంది సంఘటనాస్థలంలోనే మరణించగా మరో పంతొమ్మిదిమందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. బీహార్‌లోని సీతామర్హి నుంచి ఢిల్లీవెళ్తున్న స్లీపర్‌బస్ యుపిలోని ఉన్నావో వద్ద పాలట్యాంకర్‌ను ఢీ కొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. అక్కడే కాదు నిత్యం దేశంలో ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. కేంద్ర రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022లో దేశవ్యాప్తంగా నాలుగులక్షల అరవైవేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా లక్షాఅరవైవేల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నాలుగులక్షల నలభైవేల మందికిపైగా క్షతగాత్రులయ్యారు. అంతకుముందు 2021 సంవత్సరంతోపోలిస్తే 2022లో రోడ్డు ప్రమాదాలు దాదాపు పన్నెండు శాతం, మరణాలు 9.4శాతం పెరిగాయి. క్షతగాత్రుల సంఖ్య పదిహేను శాతం అధికమైంది. కేంద్ర నివేదిక ప్రకారం భారత్‌లో సరాసరి ప్రతిరోజూ పన్నెండువందలకుపైగా రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో నాలుగువందల అరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నారు. 2023లో 33శాతం రహదారి దుర్ఘటనలు జాతీయ రహదారిపైనే చోటు చేసుకున్నాయి. వాటిపైనే మరణాలు ముప్ఫైఆరుశాతానికి చేరుకున్నాయి. 2022లో డెబ్భైశాతం రహదారి ప్రమాదాలకు, వాటిలో డెబ్భైఐదు శాతం వ్యక్తుల మరణాలకు మితిమీరిన వేగమే కారణమని స్పష్టమైంది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, వీటన్నింటిని మించి మద్యం సేవించి (డ్రగ్స్ తీసుకొని వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో అరవై శాతానికిపైగా పద్దెనిమిది నుంచి ముప్పై యేళ్ల మధ్య వయసున్న వారే ఉన్నారు. దీనివల్ల దేశం విలువైన మానవ వనరులను కోల్పోతున్నది. ఇక రోడ్లల్లో తెలియని గుంతల కారణంగా కూడా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. 2018-20 మధ్యకాలంలో ఈ గుంతల కారణంగా ఐదువేలకుపైగా మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతోపోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలిన వారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ప్రాణనష్టమే కాదు ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. ఇది దేశ జిడిపిలో 1.3 శాతమని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక సంపాదన చేస్తున్న భర్తో, చేతికి అందివస్తున్న కుమారులనో కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇలా ఒకటి రెండు కుటుంబాలుకాదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధినపడుతున్నాయి. వారి పరిస్థితి ఎలా ఉంటుందో ఆ కుటుంబ సభ్యుల విషాద గాధలు వింటుంటే ద్రవించని హృదయం ఉండదు. ఈ ప్రమాదాలలో ఇంత పెద్దఎత్తున మరణించిన, మరణిస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అలాని చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి రోడ్‌సేఫ్టీ ఆథారిటీ ఏర్పాటు చేశారు. నెలనెలా జీతభత్యాలు చెల్లిస్తున్నారు. కానీ సిబ్బందిని నియమించకపోవడంతో దశాబ్దాల తరబడి తెలుగురాష్ట్రాల్లో రెండు రోడ్ సేఫ్టీ ఆథారిటీలు పనిలేకుండా కాలం గడుపుతున్నాయి. మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగా పెంచుతున్నది. ఆదాయంకోసం రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ షాపులు పెట్టిమద్యం అమ్మిస్తున్నారు. మద్యం ద్వారా జరుగు తున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించి నా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఫలితంగా లక్ష లాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కళ్లుతెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో లేక అలక్ష్యంతోనో మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లో లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులకు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.

చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి,
అలాగే కష్టాల్లోనే సత్యాలు
గోచరమవుతాయి.



శంకరాచార్యులు

ఏ పని అయినా తరచూ
చేస్తూంటేనే ఒక అలవాటుగా
మారుతుంది. ఆ అలవాటును
కొనసాగిస్తే మనసులో
పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్

## ప్రజావాక్కు



### జీవో 117ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జులైనెల 15న రాష్ట్రంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారంప్రకారం 9763 మంది ఉపాధ్యాయులు అన్ని విభాగాల్లో మిగులుగా ఉన్నట్లు అంచనా వేశారు. గత ప్రభుత్వం జీఓ 117అమలు చేయడం, స్కూళ్ల విలీనంతో మిగులుఉపాధ్యాయులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం 117 జీవో మీద ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు. ప్రస్తుత విద్యాశాఖా మంత్రి 117 జీవోపై ఎన్నికల ముందు ఇచ్చిన మాట మారవకూడదని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. పాఠశాలలవిలీనం రద్దునిర్ణయంతీసుకోకుండానే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. విద్యాసంవత్సరం మొదలైన తరుణంలో ఇప్పుడే సరైన నిర్ణయం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### కేసుల పురోగతి ఎక్కడ?

మూడు సంవత్సరాల క్రితం జరిగిన తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదు చేయడంతో పలు అవకతవకలు వెలుగు చూడటం, కొంత మంది బాధ్యులను గుర్తించడం జరిగింది. అయితే దర్యాప్తు అసంపూర్తిగా జరగడం, అసలు సూత్రధారులను గుర్తించకుండానే విషయం మరుగున పడిపోయింది. ఆపైన తాజాగా జరిగిన ఎన్నికల సందర్భంలో కూడా ఓటర్ల నమోదు, తొలగింపు జాబితాల తయారీలో అనేక అక్రమాలు వెలుగు చూడటం, కేసులు నమోదు కావడంచూశాం. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు విధినిర్వహణలో పాలకపార్టీకి వెన్నుదన్నుగా నిలవడం, దీనిపై ఎన్నికల సంఘానికి పలు ఫిర్యాదులు చేయడం జరిగింది. ఇప్పటికైనా ఎన్నికల సంఘం పూర్తి స్థాయి విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కారుణ్య నియామకాలు ఇవ్వండి

ఆదర్శపాఠశాలలోని రెగ్యులర్ సర్వీస్ నిర్వహిస్తూ మరణించిన టీచింగ్‌సిబ్బందికి కారుణ్యనియామకాలు అమలు కోసం ఒక విధానాన్ని ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ అడాప్ట్ చేసుకొని, అర్హత గల కుటుంబాల్లో ఒకరికి కారుణ్యనియామకం ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలి.

-బి.సురేష్, విజయవాడ

### సంకీర్ణాలే నేటి ట్రెండ్

ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు జరిగేలా ఫలితాలువచ్చాయి. ఏఒక్కపార్టీకి పూర్తి మెజారిటీ రాలేదు. యూరోపియన్ యూనియన్‌కి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఫ్రాన్స్‌లో జనాదరణ కలిగిన లీపెన్ సారథ్యంలో నడుస్తున్న మితవాద పార్టీ మంచి ఫలితాలురాబట్టింది. పార్లమెంటు ఎన్నికల్లోకూడా అవేఫలితాలు పునరావృతమైతే ఇబ్బందిఅని భావించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రన్ ముందస్తు ఎన్నికలకు పచ్చజెండా ఊపారు. తన పార్టీ బలం పెరిగి తన అధికారానికి స్థిరత్వం వస్తుందన్న ఆశతో. అయితే అలా జరగలేదు. అలా అని మితవాద పార్టీల గ్రూపు కూడా సానుకూల ఫలితాలు పొందలేదు. మొదటి విడతలో మితవాద పార్టీల గ్రూపు ముందంజ వేయడం గమనించి వామపక్షాలు జాగ్రత్తపడ్డాయి. మితవాద పార్టీల వ్యతిరేక ఓటు చీలకుండా ఎక్కడికక్కడ సర్దుబాట్లు చేసుకుని తమ అంతర్గత వ్యవహారాల్ని చక్కబెట్టుకుని ఏకతాటిపై వచ్చాయి. ఫలితంగావామపక్షాలగ్రూపుఎన్నికల్లోపైచేయి సాధించింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించాలి

మన రాష్ట్రంలోనూ తెలంగాణాలోనూ అనేకవేలమంది సహారా, అగ్రిగోల్డ్ సంస్థల్లో వెయ్యిరూపాయల నుండి లక్షల్లో అనేక మంది నగదు పొదుపు చేసుకొని సొమ్ము మెచూరిటీ సమయం దాటిపోయినా అందక నానాఅవస్థలు పడుతున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అయినా ఏవేవో అభ్యంతరాలు నిబంధనలు పెడుతున్నారు. 10వేల రూపాయల లోపు అమౌంట్ దాచుకున్న వారికి అమౌంట్ ఇస్తున్నారని అంటున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని సహారా, అగ్రిగోల్డ్ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి.

-శీరాపు శ్రీనివాసరావు, దాసన్నపేట, విజయనగరం

### వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో 9210 బోధన సిబ్బందిని ఈ వారంలో నియమించనున్నది. నియామకాలలో వికలాంగులు కోరుకున్న ప్రాంతాలకు ప్రాధాన్యత కల్పించాలి. 2016 వికలాంగుల చట్టం ప్రకారం ప్రాధాన్యత కల్పించాలి. రవాణా సౌకర్యం, వైద్యం, నివాస సౌకర్యం, పిల్లల చదువుల విషయంలో వికలాంగులకు గురుకులాలలో కోరుకున్న ప్రాంతాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలి. ఆ తర్వాత మహిళలకు ఇతరులకు అవకాశం కల్పించాలి..

-రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# జనాభా నియంత్రణపై అవగాహన అవసరం

**పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మనఅందరి కర్తవ్యం. జనాభా పెరుగుదలవల్ల కలిగేనష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపైస్థలం సరిపోకపోవడంలాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈవిషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి వాళ్లే వలంటరీగాకుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికివారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారమవుతాం.**



రామ కిష్టయ్య సంగనభట్ల

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చేజననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, శక్త్యర్థ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్త్యర్థ, జీవావరణ మరణ రేట్లుఉంటాయి. మరణాల రేటు కంటే జననాల రేటు ఎక్కువగా ఉన్నప్పుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్నజనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకుయేటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్యసమితి 1989లో దీనిని ప్రారంభించింది. 11.07.1987, జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20 లక్షలు అదనంగా పెరుగుతోంది. క్రీస్తు శకం వెయ్యివ శతాబ్దంలో ప్రపంచ జనాభా కేవలం 40 కోట్లు మాత్రమే. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150 యేళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చేయాభై యేళ్లలో 900 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారత దేశంలో 1872నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వ సారి 28 రాష్ట్రాలు, 7కేంద్రపాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌లో భాగంగాఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాతజనగణన ఒక్కసారికూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా1,21,05,69,573. తెలంగాణ రాష్ట్రజనాభా 3,51,93,978. తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (ఏడు మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2001-11లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7 శాతం. రాష్ట్రంలో 2001-11 మధ్యకాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2ఉండగా, రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం61.12 శాతం. 2020 మార్చి నాటికిప్రపంచ జనాభా 7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023వరకు 8బిలియన్లకు, 2037వరకు 9, 2055 వరకు 10బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డేటాప్రకారం 2020 జులై 9నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7 శాతం పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్లు ఈ సందర్భంగా ఐక్యరాజ్య



సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలువచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి. పర్యవసానం జనవిస్ఫోటనం. ప్రజలు భూమికి భారమై శాపమైపోతున్నారు. కనుకనే దేశాల మధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలాఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లయ్ తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్యఅగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలిచావులే దీనికి సాక్షీభూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూ వనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు. పనికిరావు. ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతోపాటు ఒకరినొకరు దోచుకోవడాలు, మోసాలు, దౌర్జన్యాలు దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మనదేశం జనాభా పెరుగుదల ఇదేరీతిలో కొనసాగితే 2025నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం, కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహంఅక్కరలేదు. ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మనదేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఏవైనా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాయి. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీసాధికారత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. అయినా భారత్‌లో జనాభా నియంత్రణ పథకం అమలువల్ల మన ఆర్థికరంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం, జనజీవన శైలిని ప్రమాణాలను వృద్ధిపర్చడం జరిగింది. ఈ భూమ్మీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభా గల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మకాలను వీడి, కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి. మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతురాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. జనాభాను అదుపు చేసి విద్యావ్యాప్తి చేసి ప్రతి ఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశాభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. జనస్థిరీకరణ, నియంత్రణ, ప్రస్తుత ఆర్థిక రంగానికి అనుసంధానం చేస్తే జన జీవనజ్యోతి దేదీప్యమానంగా వెలుగుతుంది. భూమాత భారంతగ్గుతుంది. పర్యావరణ నిపుణుల ప్రకారం జనాభా పెరుగుదలను తగ్గించకుంటే ప్రకృతే ఆ పనిని సమూలంగా చేపడుతుంది. భూకంపాలు, సునామీలు, వరదలు లాంటి బీభత్సాలతో అధిక భారాన్ని భూమాతే తక్కువ చేసుకుంటుంది. కనుక జనాభా నియంత్రణ మన అందరి కర్తవ్యం. జనాభా పెరుగుదల వల్ల కలిగే నష్టాలు, ఆర్థికంగా కుంగిపోవడం, నిరక్షరాస్యత, అవసరాలు తీరకపోవడం, భూమిపై స్థలం సరిపోకపోవడం లాంటి సమస్యలను ఆయా ప్రభుత్వాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. ఈ విషయాలపై వారికి క్షుణ్ణంగా అవగాహన కల్పించి, వాళ్లే వలంటరీగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకునేలా ప్రోత్సహించాలి. ఈ రకంగా ఎవరికి వారు జనాభా నియంత్రణకు పూనుకున్నట్లయితే భూమాత భారాన్ని కాస్తయినా తగ్గించిన వారవుతాం. ●

# పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అమలయ్యేనా?

జంగిటి వెంకటేష్

సుప్రీంకోర్టును ఆశ్రయించడం ద్వారా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడాన్ని అడ్డుకునేందుకు కెసిఆర్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించేఅవకాశాలు కనిపించడంలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలుఏంటి? ఫిరాయింపుల చట్టం ఏం చెబుతోంది అనే అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌లో చేరిన సొంత పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేందుకు ఓవైపు అసెంబ్లీ స్పీకర్‌కు వినతి పత్రాలు ఇస్తూనే మరోవైపు హైకోర్టును, సుప్రీంకోర్టును ఆశ్రయించి ఫిరాయింపులను అడ్డుకోవాలని మాజీ సిఎం కెసిఆర్ పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యేలపై వచ్చిన అనర్హత పిటిషన్‌పై మూడునెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలంటూ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునే అస్త్రంగా చేసుకోవాలని బిఆర్ఎస్ భావిస్తోంది. 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టంద్వారా రాజ్యాంగానికి 10వ షెడ్యూల్‌ను చేర్చి, దానిలో పార్టీఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఆర్టికల్స్ 101,102,190,191ల్లో పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టం గురించి వివిధ అంశాలను చేర్చారు. ఈ చట్టం ప్రకారం సింగిల్‌గా ఎవరైనా ఎమ్మెల్యేలు సొంత పార్టీని వీడి మరో పార్టీలో చేరినప్పుడు అతనిపై అనర్హత వేటు వేసే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. కానీ వాజ్‌పేయి నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తెచ్చిన 91వ రాజ్యాంగ సవరణ చట్టం-2003 ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలోని ఆర్టికల్ 164(ఐఎ) ప్రకారం ఎవరైనా ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీని అనర్హుడిగా ప్రకటిస్తే ఆ సభ్యుడు ఆ సభా కాలంలో మంత్రి పదవిని చేపట్టడానికి అనర్హుడు. అయితే ఒక రాజకీయపార్టీ మరోపార్టీలో విలీనమైనప్పుడు ఆ పార్టీకి చెందిన సభ్యులకు ఈ చట్టం ప్రకారం అనర్హత వర్తించదు. ఓ రాజకీయ పార్టీకి చెందిన మొత్తం సభ్యుల్లో 2/3వ వంతు సభ్యులు వేరే పార్టీలోకి మారినప్పుడు వారికి కూడా ఈ చట్టం వర్తించదు. ఈచట్టం గురించి అవగాహన ఉండే గతం లో కెసిఆర్ కాంగ్రెస్ నుండి 19 మంది ఎమ్మెల్యేలు గెలిస్తే వారిలో 12మందిని పార్టీలో చేర్చుకోవడం జరిగింది. 19లో 12మంది అంటే 2/3వ వంతు. సిఎల్పీని బిఆర్ఎస్‌లో విలీనం చేశారు కాబట్టి ఆయా ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడలేదు. అయితే ప్రస్తుతం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి ఒక్కరొక్కరుగా చేరుతుండడంతో వారిపై అనర్హతవేటు వేయించడం ద్వారా మిగిలిన వారిని పార్టీ మారకుండా అడ్డుకోవాలని కెసిఆర్ ప్రయత్నిస్తున్నారు. మంత్రివర్గాన్ని విస్తరించాలని భావిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి అంతలోపు బిఆర్ఎస్ నుండి 2/3వ వంతు మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొన్నటి ఉప ఎన్నికలో కంటోన్మెంట్‌కు కాంగ్రెస్ కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ సొంత బలం 64 సీట్లకు పెరిగింది. దీనికితోడు సిపిఐ నుండి ఒక సభ్యుడు, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లతో ఆ పార్టీ సభ్యుల సంఖ్య 71కి చేరింది. బిఆర్ఎస్‌కు 38 మంది సభ్యులు ఉండగా ఇందులో 26 మందిని చేర్చుకుంటే ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవచ్చు. దీంతో సుప్రీంకోర్టు ఆదేశాల నుండి మినహాయింపు పొందే అవకాశం ఉంటుంది. మంత్రివర్గ విస్తరణలోపు లేదా అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లోపు మరో 20 మందిని పార్టీలో చేర్చుకునే దిశగా ప్రయత్నాలు సాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ●

# కాలం ఉచ్చులో చిక్కుకున్న మావోలు!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల కంచుకోటగా భావించే అబూజ్‌మాడ్ అడవుల్లో వారికి తాజాగా మరో గట్టి ఎదురు దెబ్బతగిలింది. జులై2న జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 11 మంది మావోలు మరణించినట్లు బస్తర్ రేంజి ఐజి సుందర్‌రాజ్ మీడియాకు తెలిపారు. ఆధునిక ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్టు కూడా ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో మావోల వెన్నెముక విరిగే రీతిలో అబూజ్‌మాడ్‌లో ఎదురుకాల్పులు జరగడం, పెద్దఎత్తున మావోల ప్రాణాలు పోవడం, ఆధునిక ఆయుధాలు, మందుగుండు ఇతర ఎలక్ట్రానిక్ సామాగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకోవడం సర్వసాధారణమైంది. వామపక్ష తీవ్రవాదాన్ని దగ్గరగా పరిశీలించే విశ్లేషకులకు, పరిశీలకులకు సైతం ఈ పరిణామాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. దేశంలో కాంగ్రెస్ పార్టీ కన్నా ఎక్కువ రాష్ట్రాల్లో తమ పార్టీ ప్రభావశీలంగా పనిచేస్తోందని, మధ్యభారతంలోని అరణ్యప్రాంతాల్లో తమ సమాంతర ప్రభుత్వం కొనసాగిస్తున్నామని, తమ జనతన సర్కార్‌కు అండగా ఆదివాసీలతో కూడిన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పిఎల్‌జిఎ శక్తిమంతంగా పనిచేస్తోందని ఎన్నో 'విముక్తి ప్రాంతాలను' తాము పటిష్టపరిచి నూతన ప్రజాస్వామిక విప్లవంలో అంతర్భాగంగా గ్రామాలను, పట్టణాలను విముక్తిచేసే క్రమంలో ఉన్నామని మావోలు కొంతకాలం క్రితం గొప్పగా ఘనంగా చెప్పుకున్నారు. కాని ఇప్పుడు పరిస్థితి తిరగబడింది. వారివిశ్వాసం సన్నగిల్లింది. వారి చుట్టూ ఉన్న పరిస్థితులు అనూహ్యంగా మార్పుచెందాయి. దాన్నిపసిగట్టి సరైనరీతిలో స్పందించకపోవడంవల్ల వారి కలలునమ్మకాలు కల్లలవుతున్నాయి. అబూజ్‌మాడ్ కోట బీటలు వారుతోందా. ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మాడ్ అటవీ కొండ ప్రాంతంలోకి భారత భద్రతా బలగాలు రావని, రాలేవని, రావడానికి సాహసించలేవని, రావడానికి ప్రయత్నించినా అడుగడునా మందుపాతరలు అమర్చి ఉన్నందువల్ల మాడిమసైపోతారని తమ మిలీషియా క్షణక్షణం 'శత్రువు' జాడకనిపెడుతూసమాచారం అందిస్తుంటే విరుగుడుగా ఎత్తుగడలు వేసి చిత్తుచేసే గెరిల్లాయుద్ధతంత్రం తమవద్ద ఉందని దశాబ్దాలుగా ధీమా వ్యక్తం చేస్తూ చక్రం తిప్పుతున్న మావోలకు వర్తమానంలో వరుసగా ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. దశాబ్దాలుగా ఎన్నికల్ని బహిష్కరించాలన్న పిలుపుతో బలపడుతూ వస్తున్న మావోయిస్టులు 18వ లోక్‌సభ ఎన్నికల బహిష్కరణ పిలుపు వారికి మరణశాసనంగా మారుతుందనిఊహించలేకపోయారు. కేంద్రప్రభుత్వ ఎన్నికల్ని చాలా సీరియస్‌గా తీసుకుని, రాష్ట్రాలను అప్రమత్తం చేసి ఎట్టిపరిస్థితుల్లోనూ ఎన్నికల్ని విజయవంతం చేయాలన్న సంకల్పంతో ముందుకు కదలడంతో అంతకుముందే సంవత్సరాలుగా రూపొందించిన ప్రణాళిక, చేసిన కసరత్తు, సిఆర్‌పిఎఫ్ క్యాంపుల ఏర్పాటు, ఆదివాసీల రిక్రూట్‌మెంట్ వారికి సాయుధ శిక్షణతో ప్రత్యేక బెటాలియన్ల ఏర్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెద్దఎత్తున సమకూర్చి సమస్తఅధికారాలిచ్చి, ప్రజాస్వామ్యాన్ని ఎన్నికల ప్రక్రియను కాపాడాలన్న లక్ష్యంతో ముందుకుసాగడంతో మావోలకు ఊపిరాడకుండా అయింది. పట్టువిడుపుల్లేకుండా అన్నివైపుల నుంచి నిరంతరం నిఘాతో, వామపక్షతీవ్రవాదాన్ని 'మావోయిజాన్ని' తుదముట్టించాలన్నహోంమంత్రి ఆదేశాలను ఏమాత్రం ఊపేక్షించకుండా గతంలో తమ సహచరులను కోల్పోయినట్టు. తాజాగాతిరిగి కోల్పోకుండా పకడ్బందీ వ్యూహం, ఎత్తుగడలతో, మావోల కదలికలు ఆనుపానులు, ఆలోచనల్ని నిశితంగా పరిశీలిస్తూ, శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆయా జిల్లాల సాయుధ దళాలు, రిజర్వుపోలీసు, ఇతర కేంద్రబలగాల సహకారం, సమన్వయంతో వందల మంది జవాన్లు దట్టమైన దండకారణ్యంలో గాలింపు జరుపుతూ, కట్టడిచేస్తూ, మందుపాతరలను నిర్వీర్యం చేస్తూ, లక్ష్యం సాధించాలన్న పట్టుదలతో దూకుడుగా కదులుతుండటంతో మావోలకు వరుస పరాజయాలు ఎదురవుతున్నాయి. ఇలా దండకారణ్యమంతా వందలాది భద్రతా బలగాల క్యాంపులతో వేలాదిమంది సాయుధ సిబ్బంది నిరంతరం డేగకళ్లతో మావోల కార్యక్రమాల్ని కదలికల్ని పసిగడుతూఉంటే మావోయిస్టులు గతంలో మాదిరి సాహసించి, తెగింపుతో మెరుపుదాడులు నిర్వహించలేకపోతున్నారు. అందుకే గతంలో మాదిరి మెరుపుదాడులు మృగ్యమయ్యాయి. దండకారణ్యమంతా సాయుధ బలగాలతో, సాంకేతిక పరిజ్ఞానం, డ్రోన్లు, ఇతర సమాచార సేకరణ పరికరాలతో, మానవ నిఘా వనరులతో నిండిపోవడంతో అబూజ్‌మాడ్ కోటను కోబ్రా దళాలు, ఇతర బలగాలు బద్దలు కొట్టగలిగాయి. దాని ఫలితమే వరుస ఎన్‌కౌంటర్లు. ఒకప్పుడు ఎంతో ధీమాగా ఉన్న మావోల గుండె ధైర్యం సన్నగిల్లిందనడానికి అనేక దృష్టాంతాలు కనిపిస్తున్నాయి. కేవలం ఛత్తీస్‌గఢ్‌లోనే కాదు అటు జార్ఖండ్, బీహార్ తదితర ప్రాంతాల్లోనూ గత సార్వత్రిక ఎన్నికల సమయం నుంచి భారీఎత్తున మావోలు నష్టాల్ని పరాజయాల్ని చవిచూస్తున్నారు. జార్ఖండ్‌లోని పరందా అడవులు అబూజ్‌మాడ్‌లా మావోలకు రక్షణ కవచమనుకున్నారు. కాని తాజాగా అక్కడకూడా భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. కీలక జోనల్ కమాండర్లు, గెరిల్లాలు ఆ దాడుల్లో మరణించారు. ఆయుధాలను కోల్పోయారు. మరెందరో లొంగిపోయారు. ఈ 'క్రతువు' మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలంతటా కనిపిస్తోంది. ఇది దేనికి చిహ్నం? దేనికి సంకేతం? ఇది ఇలావుంటే ప్రధాన జనజీవన స్రవంతిలో కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షలు అభిప్రాయాలు, ఆలోచనలు మావోలకు ఏమాత్రం దగ్గరగా లేవు. వర్తమాన డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమమేధ (ఎఐ) ఆధారిత జీవనంలో తలమునకలై జీవనాన్ని పండించుకునేదిశలో ప్రజలు అహరహం శ్రమిస్తూ, కొత్త టెక్నాలజీని మరింతగా జీర్ణించుకుని సౌకర్యవంతంగా బతకాలని, అభివృద్ధిచెందిన దేశాల జీవన ప్రమాణాలను అందుకోవాలన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో కనిపిస్తున్నారు. కాలం తో పోటీపడి పరిగెడుతూ కొత్తతరాలు ఆకాశమే హద్దుగా భావిస్తూ దూసుకుపోతుంటే ఓ ప్రవాహంలా ముందుకు కొనసాగుతుంటే మావోలు ఆ వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా మారిన ఆర్థిక స్థితిగతులను తెలుసుకోకుండా సంపద సృష్టి పంపకం తీరుమారిందన్న ఎరుక లేకుండా, స్పృహలేకుండా ఇలా గెరిల్లా యుద్ధతంత్రమంటూ అబూజ్ మాడ్ అడవుల్లో కవాతు చేస్తే అది ఎవరి కల్యాణానికి ఉప యోగపడుతుంది మిత్రమా? కాలమాన పరిస్థితులకనుగుణమైన చైతన్యంతో అడుగులు వేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వెలుగుచూస్తాయి. ఈ ప్రాథమిక సత్యాన్ని సిద్ధాంతం పేర సమాధిచేస్తే మిగిలేవి శవాల దిబ్బలే మిత్రమా! ఇక నైనా లోతుగా ఆలోచించి ఆత్మపరిశీలన చేసుకుని సరైన మార్గం ఎంచుకుని అశేష భారత ప్రజలకు ఆదర్శంగా నిలు స్తారని ఆశించడం పొరపాటు కాదు. ●

# ఆస్ట్రియా ఛాన్సలర్‌తో ప్రధాని మోడీ భేటీ



## గత 4 దశాబ్దాల్లో భారత్ ప్రధాని ఆస్ట్రియాకు ఇదే తొలిసారి

**వియన్నా,జులై 10:** ప్రధాని మోడీ ఆస్ట్రియా పర్యటన ప్రారంభమైంది. ఆయనకు ఆ దేశ ఛాన్సలర్ ప్రత్యేక ఆతిథ్యంఇచ్చారు. ఆస్ట్రియాతో సంబంధాలను బలోపేతం చేసుకొనే దిశగా భారత్ మరో అడుగు ముందుకేసింది. ప్రధాని మోడీ నేడు ఆస్ట్రియాకు వెళ్లారు. ఆ దేశ ఛాన్సలర్ కార్ల్ నెహమ్మెర్‌తో భేటీ అయ్యారు. 'అద్భుతమైన స్వాగతం ఏర్పాట్లు చేసినందుకు ఛాన్సలర్ కార్ల్ నెహమ్మెర్‌కు ధన్యవాదాలు. ఇరుదేశాలు కలిసి ప్రపంచం కోసం పనిచేస్తాయి' అని ప్రధాని మోడీ ఎక్స్‌లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి దిగిన చిత్రాలను షేర్ చేశారు. అంతకు ముందు ప్రధాని మోడీకి వియన్నా విమానాశ్రయంలో ఆస్ట్రియా విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ స్కాలెన్ బర్గ్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధానికి ఛాన్సలర్ కార్ల్ ఆతిథ్యం ఇచ్చారు. ఆస్ట్రియాతో భారత్‌కు దృఢమైన, విశ్వసనీయమైన బంధం ఉంది. ఆ దేశధ్యక్షుడు అలెగ్జాండర్ వాన్‌డర్ జరపబోతున్నానని' అని పర్యటలకుముందు ఎక్స్‌వేదికగా ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. మన భారతదేశ ప్రధాని ఒకరు ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే తొలిసారి.

1983లో చివరిసారిగా ఇందిరాగాంధీ ఆ దేశాన్ని సందర్శించారు. ఇందిరాగాంధీ తర్వాత సుదీర్ఘ కాలం తర్వాత ఆ దేశలో పర్యటించిన రెండో ప్రధానిగా ఇరు దేశాలు దౌత్యసంబంధాలు ఏర్పాటు చేసుకొని 75 ఏళ్లు పూర్తయినట్లు భారత విదేశాంగశాఖ ఎక్స్‌ఖాతాలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, ఛాన్సలర్ కార్ల్ అక్కడి వ్యాపారవేత్తలతో కూడా భేటీ కానున్నారు. భారతీయ మూలాలున్న వ్యక్తులతో నేడు వియన్నాలో ప్రధాని భేటీ కానున్నారు. మరోవైపు మోడీ రష్యాలో పర్యటించిన సంగతి తెలిసిందే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు మాస్కోలో మోడీ రెండు రోజులు పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా మోడీకి పుతిన్ అధికారిక నివాసంలో విందు ఇచ్చారు. రెండో రోజు ఇద్దరు నేతలు విస్తృత చర్చలు జరిపారు. రష్యా అధ్యక్షుడి ముందు ఉక్రెయిన్ యుద్ధంపై మోడీ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా తన సైన్యంలో నియమించుకున్న భారతీయులను విముక్తి కల్పించేందుకు, వారిని వీలైనంత త్వరగా భారత్ పంపేందుకు అంగీకారం తెలిపింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన భేటీలో ఈ అంశాన్ని భారత ప్రధాని మోడీ లేవనెత్తిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకున్నదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. రష్యాసైన్యంలో 35-50 మంది భారతీయులు పనిచేస్తుండొచ్చని విదేశాంగ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే 10మంది తిరిగి భారత్‌కు వచ్చేశారని విదేశాంగ కార్యదర్శివినయ్ తెలిపారు.




## భారత్-చైనా సరిహద్దుల్లో 108 కిలోల బంగారం పట్టివేత!

**శ్రీనగర్(లడక్), జులై 10 :** భారత్ -చైనా సరిహద్దుల్లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు పెద్ద ఎత్తున బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. చొరబాటుదారుల నుంచి 108 కిలోల బంగారు కడ్డీలను పట్టుకున్నది. అయితే, సరిహద్దుల్లో ఇంత పెద్ద మొత్తంలో బంగారాన్ని పట్టుకోవడం ఐటిబిపి చరిత్రలో ఇదే తొలిసారి. లడఖ్ సెక్టార్‌లో ఇద్దరు అనుమానితుల వ్యక్తుల నుంచి అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఐటిబిపి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. లడక్ ప్రాంతంల్లో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సెరిగాప్లే ప్రాంతంలో ఇద్దరు అనుమానితులను గుర్తించినట్లు తెలిపారు. వారిని విచారించగా ఔషధ మొక్కలను సేకరిస్తున్నామని చెప్పినట్లు పేర్కొంది. ప్రస్తుతం సమయంలో చొరబాటు, స్మంగ్లింగ్‌కు ఎక్కువ అవకాశాలు ఉండగా వారి వద్ద తనిఖీలు చేయగా 108 బంగారం దొరికినట్లు తెలిపారు. అలాగే, ఓ బైనాక్యూలర్, కొన్ని కత్తులు, చైనీస్ ఫుడ్, రెండు పోనీలు, మరో రెండు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని.. మరో అనుమానిత వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఇద్దరు నిందితులను లడక్‌లోని హన్లీగ్రామానికి చెందిన టెన్జింగ్ టార్గే(40),చెరింగ్ చంబా(69) గుర్తించినట్లు పేర్కొన్నారు. లడఖ్, శ్రీనగర్ సెక్టార్‌లో ఐటిబిపి తనిఖీలు చేస్తుందని చెప్పారు. అనుమానిత వ్యక్తులను తప్పించు కునేందుకు యత్నించగా పెట్రోలింగ్ పార్టీ పట్టుకుందని తెలిపారు. లడక్ పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నామని అనుమానితు లను కస్టమ్స్ విభాగానికి అప్పగించనున్నట్లు అధికారులు వివరించారు.

## ఆప్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యేలు

### పలువురు బిజెపిలో చేరిక



**న్యూఢిల్లీ, జులై 10:** ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దళితులను మోసం చేస్తున్నారని, వంచించారని బిజెపిలో చేరిన మాజీ బిఎస్‌పి నేతాప్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఆనంద్ ఆరోపించారు. బుధవారం ఆయన ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్రసచ్‌దేవసమక్షంలో ఆయనతోపాటు ఆయన భార్యమాజీ ఆప్ ఎమ్మెల్యే వీణ కూడా భారతీయ జనతాపార్టీలోచేరారు. ఆయనతోపాటే ఎమ్మెల్యే కర్తార్‌సింగ్ తన్వర్, ఆప్ కౌన్సెలర్ ఉమేద్‌సింగ్ ఫోగట్, ఆప్ నేత రత్నేష్ గుప్తలు కూడా ఆప్‌కు రాజీనామాచేసి బిజెపిలో చేరారు. ఈకార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యదర్శి అరుణ్‌సింగ్‌కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ సిఎం కేజ్రీవాల్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన హయాంలో దళిత జాతికి చెప్పుకోగదిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు ఏవీ అమలుకాలేదన్నారు. ముఖ్యమంత్రివద్ద దళిత వర్గాలప్రయోజనాలపై ప్రస్తావించినాకూడా కేజ్రీవాల్ ఆసక్తి చూపించేవారు కాదని అన్నారు. దళిత సంక్షేమ నిధిలో భారీ కుంభకోణం జరిగిందని, అందువల్లనే తాను మంత్రిపదవికి రాజీనామాచేసానని అన్నారు. దళితుల మద్దతులో పంజాబ్, ఢిల్లీల్లో ప్రభుత్వాలు ఏర్పాటుచేసినా కేజ్రీవాల్ రాజ్యసభకు ఒక్క దళితుడిని కూడా పంపించలేదని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాలకు కృతజ్ఞతలు తెలుపుతూ తాను పార్టీలో చేరాలనుకుంటున్నట్లు చెప్పినవెంటనే ఆమోదించారని అన్నారు. ఇకపై మోడీ విజన్‌ను ఢిల్లీప్రజలకు చేరువచేసేందుకు శాయశక్తులా కృషిచేస్తానన్నారు.

పటేల్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అయిన రాజ్‌కుమార్ ఆనంద్ ఆప్‌కు ఏప్రిల్‌లోనే రాజీనామాచేసి గత మేనెలలో బిఎస్పీలో చేరారు. అలాగే ఛత్తార్‌పూర్ ఎమ్మెల్యే కర్తార్‌సింగ్ తన్వర్ బిజెపిలో చేరిన తర్వాత మాట్లాడుతూ కేజ్రీవాల్ అంతా నియంతృత్వ ధోరణితోనే వ్యవహరించారని అవినీతికి వ్యతిరేకంగాపోరాటంచేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కుంభకోణంలో ఉన్నారని రుజువయిందని అన్నారు.

ఢిల్లీని నరకంగా మార్చారని ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కోల్పోయారని ఢిల్లీప్రజలను కేజ్రీవాల్‌మోసంచేసారని ఆరోపించారు. బిజెపిలో చేరిన తాను ఢిల్లీ అభివృద్ధి సంక్షేమంకోసం అంకితభావంతో పనిచేస్తానని ఛాతర్‌పూర్ ఎమ్మెల్యే స్పష్టంచేసారు.



## ఎన్ఐటిలో సీటు సాధించిన దినసరి కూలీ

**తిరుచిరాపల్లి, జులై 10:** ఏరోజుకారోజు కూలిపనులకు వెళ్తూ తాను కూడా అందరిలాగే పెద్దచదువులుచదవాలన్న ఆమె పట్టుదలకు అందరూ ఆశ్చర్యపోయారు. తల్లితండ్రులతో పాటు కూలిపనులకు వెళుతూనే తీరిక వేళల్లో కష్టపడి చదివింది. దేశంలోకెల్లా అత్యంత కఠినమైన ప్రవేశపరీక్షల్లో ఒకటైన జెఇఇలో ఆమె సత్తా చాటింది. ఏకంగా 73.8శాతం స్కోరు సాధించి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ జాతీయ టెక్నాలజీ సంస్థ (ఎన్ఐటి తిరుచ్చి)లో సీటు సాధించింది. తమిళనాడులోని తిరుచిరాపల్లికి చెందిన గిరిజన బాలిక రోహిణి విజయగాథ భావితరాలకు స్ఫూర్తినిచ్చేదిగా ఉంది. తాను ప్రభుత్వ గిరిజన పాఠశాలలో చదువుకున్నాని నా తల్లితండ్రులు దినసరి కూలీలని తాను కూడా కూలిపనులు చేసానని, ఓవైపు పనులకు వెళుతూనే మరోవైపు చదువుకున్నానని చెప్పింది. బాగా చదవడంతోనే సీటు వచ్చిందని, మా స్కూలు హెడ్‌మాస్టర్ టీచర్ల కృషివల్లేతాను పరీక్ష బాగా రాయగలిగానని అన్నారు. తనకు తిరుచ్చిలోని ఎన్ఐటిలో సీటు వచ్చిందని, తన కాలేజీ ఫీజునంతా ప్రభుత్వం భరించేందుకు ముందుకువచ్చిందని చెప్పిన రోహిణి ముఖ్యమంత్రి స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

## రికార్డుల్లో పేరు, లింగం మార్చుకున్న ఐఆర్ఎస్ అధికారి!

**చెన్నై, జులై10:** ఓ ఐఆర్ఎస్ అధికారి రికార్డుల్లో తన పేరు, లింగాన్ని మార్పు చేయించుకున్నారు. ఇలా ఓ అధికారి తన లింగాన్ని మార్చుకోవడం సివిల్ సర్వీసెస్ చరిత్రలో ఇదే మొదటిసారి. దేశచరిత్రలో మొదటిసారిగా ఓ ఐఆర్ఎస్ అధికారిణి ప్రభుత్వం అధికారిక రికార్డుల్లో తన లింగం, పేరును మార్పు చేయించుకున్నారు. పుట్టుకతో స్త్రీగా పరిగణించిన తనను ఇకపై పురుషుడిగా గుర్తించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖను అభ్యర్థించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నైకు చెందిన ఐఆర్ఎస్ అధకారి ఎం. అనసూయ ప్రస్తుతం హైదరాబాద్‌లోని కస్టమ్స్ ఎక్సైజ్ అండ్ సర్వీస్ ట్యాక్సీ అప్పిలేట్ ట్రిబ్యునల్ చీఫ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె తన పేరును ఎం అనుకతిర్ సూర్యగా, లింగాన్ని స్త్రీకు బదులుగా పురుషుడిగా మార్చాలని మంత్రిత్వశాఖను కోరారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఉత్వర్వులు జారీ చేసింది. అందులో ఈ విధంగా పేర్కొంది 'ఇటీవల మాకు ఓ విన్నపం అందింది. 2013 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారిణి అనసూయ ప్రస్తుతం హైదరాబాద్ లోని చీఫ్ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ కమిషర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె తనకు సంబంధించిన అన్ని ప్రభుత్వ అధికారిక రికార్డుల్లో తన పేరును, లింగాన్ని మార్చాల్సింది గా అభ్యర్థించారు. అన్ని అధికారిక రికార్డుల్లో మార్పులు చేసి ఇకపై ఆమెను పురుషుడిగా పరిగణిస్తున్నాం' అని వెల్లడించింది.

## ఒక్క యేడాదిలో 68 దేశాల్లోని వెయ్యి నగరాలపట్ల భారతీయుల ఆసక్తి

**న్యూఢిల్లీ, జులై 10:** ఒక సంవత్సర కాలంలో భారతీయులు 68 దేశాల్లోని1000కిపైగా నగరాల్లో పర్యటించారు. బైక్‌ట్యాక్సీ ప్లాట్‌ఫామ్ ఊబర్ నిర్వహించిన సర్వేలో ఎక్కువగా వేసవి కాలంలోనే భారతీయులు దేశవిదేశాల్లోని ప్రముఖ నగరాలను సందర్శించేందుకు మక్కువ చూపిస్తున్నట్లు సర్వేలో తేలింది. విదేశీ పర్యటనలు గత ఏడాదిలో ఎక్కువగామేనెలలోనే జరిగాయి. అదే 2002 జూన్‌నెలతో పోలిస్తే 2023 మేనెలలో ఎక్కువమంది భారతీయులు విదేశీ పర్యటనలు చేసినట్లు తెలుస్తోంది.

## నాకు, నాకుటుంబానికి భిభవ్‌నుంచి ప్రాణహాని

### ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్మన్ స్వాతిమలివాల్



**న్యూఢిల్లీ, జులై 10:** ముఖ్యమంత్రి కార్యాలయంలోనే తనపై దాడిచేసిన భిభవ్‌కుమార్‌నుంచి తనకు తన కుటుంబసభ్యులకు ప్రాణహాని ఉందని రాజ్యసభ ఎంపి ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్మన్ స్వాతి మలివాల్ కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టుకు తెలిపారు. తన స్నేహితుల కారులో వైద్యచికిత్సకోసం వెళుతుంటే ఆ కారువివరాలు కూడా వారికి తెలిసిపోతున్నాయని, నిత్యం తనను తన కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

తన పేరుపెట్టి దూషిస్తూ అసభ్యంగా వ్యవహరించడంతోపాటు తనపై దాడిచేసి కొట్టారని ఆమె ఆరోపించారు. తనకు, తన కుటుంబానికి కూడా ప్రాణహాని ఉందని, తనపై పాశవికంగా దాడిజరిగిందని ఆమె వాపోయారు. కమిషన్ ఛైర్మన్‌గా తాను ఎంతోమంది మహిళలకు న్యాయంచేసానని, ఇపుడు తాను స్వయంగా న్యాయంకోసం పోరాడాల్సి వస్తోందని ఆమె వాపోయారు. ఢిల్లీ హైకోర్టు బిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వుచేసింది. ఈనెల 12వ తేదీ వెల్లడిస్తామని ప్రకటించింది. ఢిల్లీపోలీసులు కూడా హైకోర్టుకు భిభవ్‌పై నివేదిక ఇచ్చారు. ఆయన అత్యంత ప్రభావశీలుడైన వ్యక్తి అని ముఖ్యమంత్రి తర్వాత సీఎంగాపనిచేసారని జాయింట్ సెక్రటరీకి సమానమైన వేతనం అందుకున్నారని వివరించారు. అంతేకాకుండా ఆయన హోదాను డిస్మిస్‌చేసినా కూడా జీతం తీసుకున్నట్లు తెలిపారు.

సాక్షులను ప్రభావితంచేసే శక్తి భిభవ్‌కు ఉందని, ముఖ్యమంత్రి నివాసం, కార్యాలయంలో ఆయన శక్తివంతమైన అధికారిగా నిలిచారని అన్నారు. ఢిల్లీకోర్టు కూడా జులై ఆరవ తేదీ భిభవ్‌కుమార్ కస్టడీని ఈనెల 16వ తేదీవరకూ పొడిగించింది. ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ ఎంపి స్వాతి మలివాల్‌పై గత మేనెల 13వ తేదీ ముఖ్యమంత్రి నివాసంలోనే భిభవ్‌కుమార్ దాడిచేసినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసిన సంగతి తెలిసిందే.

## పాలట్యాంకర్‌ను ఢీకొట్టిన డబుల్‌డెక్కర్ బస్

### 18 మందిమృతి, 19 మందికి తీవ్ర గాయాలు



**న్యూఢిల్లీ,జులై 10:** ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదేరోడ్డుపై వెళుతున్న మిల్క్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో 18 మంది స్పాట్‌లోనే చనిపోగా మరో 19 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక మహిళ ఒక చిన్నారి కూడా చనిపోయినవారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డబుల్ డెక్కర్ బస్సు బీహార్‌లోని సీతామర్హి నుంచి ఢిల్లీకి వెళుతోంది. లక్నో ఆగ్రా ఎక్స్‌ప్రెస్ వేపై అదేరోడ్డుపై వెళుతున్న పాల ట్యాంకర్‌ను వెనుకనుంచి ఢీకొట్టిందని ఫలితంగా భారీ ఎత్తున ప్రాణనష్టం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదం తీవ్రస్థాయిలో ఉండటంతో బస్సులో నుంచి ప్రయాణీకులు ఒక్కసారిగా విసిరివేసినట్లు బస్సులోంచి బయటపడ్డారు. బుధవారం ఉదయం 5.15 గంటలకు మోతిహరినుంచి వెళుతున్న ఒక బస్సు మిల్క్ ట్యాంకర్‌ను ఢీకొట్టిందని, 18 మంది చనిపోగా 19 మంది తీవ్రంగా ఆయపడ్డారనిఉన్నావ్ జిల్లామేజిస్ట్రేట్ గౌరంగ్ రాఠి తెలిపారు. గాయాల పాలయిన వారిని ఆసుపత్రికి తరలించామని, అక్కడ వారికి చికిత్స జరుగుతున్నదన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆసుపత్రుల్లో బాధితులకుమెరుగైన చికిత్స అందించేటట్లు చూడాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రమాద మృతులకు ఒక్కొక్కరికి రెండు లక్షలపరిహారం, గాయపడినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం విడుదలచేసారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా ఈ ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. ఈప్రమాదం అత్యంత విచారకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## కళ్లు చెదిరే జగన్నాథుడి ఖజానా!

### 14వ తేదీన తెరిచేందుకు నిర్ణయం

**భువనేశ్వర్ (గోపాల్‌పూర్), జులై10 :** ఒడిశాలోని పూరీ శ్రీ క్షేత్ర రత్నభాండాగారం ఓ అద్భుతమైన ఖజానా. జగన్నాథుని వెలకట్టలేని విలువైన ఆభణాలను ఐదు కరప్రెట్టెల్లో ఉంచి, రహస్య గదిలో భద్రరిచారు. పూర్వం అప్పుడప్పుడు దానిని తెరచి సంపద లెక్కించేవారు. 1978 తర్వాత దానిని తెరవలేదు. దీంతో ఆ భాండాగారం పై వివాదాలెన్నో! అసలు తాళం ఏమైందనే అంశమే మొన్నటి ఎన్నికల్లో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చింది. చివరకు కొత్త ప్రభుత్వం దాన్ని తెరవాలని నిర్ణయించింది. సుమారు 46 ఏళ్ల తర్వాత ఈ నెల 14న తెరవనున్నారు. ఆభణాల లెక్కింపుతోపాటు అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టనున్నారు. భాండాగారాన్ని తెరిచే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ బిశ్వనాథ్ రథ్ కమిటీ రెండో దఫా సమావేశం పూరీలో జరిగింది. 14న భాండాగారం తెరిచేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కమిటీలోని 16 మంది సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

అనంతరం జస్టిస్ రథ్ విలేకరు లతో మాట్లాడుతూ భాండాగారం తెరవడంతో పాటు సంపద లెక్కింపు,ఆభరణాల భద్రత, మరమ్మతులపై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వెల్లడించారు. రథయాత్ర పనిభారం వల్ల శ్రీ క్షేత్ర పాలనాధికారి భాండాగారం డూప్లికేట్ తాళంచెవిని కలెక్టరేట్‌లోని ట్రెజరీ నుంచి తీసుకు రాలేదని, ఆయన 14న తమకు అందజేస్తా రన్నారు. దాంతో తెరుచుకోకపోతే తాళం కప్ప పగలగొట్టి తలుపులు తెరవనున్నట్లు చెప్పారు. జగన్నాథుడికి చెందిన వజ్ర, వైఢూర్యాలు, గోమేధిక, షష్యరాగాలు, కెంపులు, రత్నాలు స్వర్ణాభరణాలు, వెండి తదితర బరువు, నాణ్యత పరిశీలించడానికి నిపుణులు అవసరం. మా కమిటీ సభ్యులకు నగల నాణ్యతపై అవగాహన లేదు. మేం కేవలం పర్యవేక్షిస్తాం. ఈ సంపదను మరోచోటికి తరలించి పటిష్ఠ భద్రత మధ్యలెక్కిస్తాం. మరమ్మతులపై అధ్యయనానికి మరో సంఘం అవసరమని జస్టిస్ రథ్ వివరించారు.

## మోడీ పర్యటన ఓ 'గేమ్ ఛేంజర్' : రష్యా



**న్యూఢిల్లీ, జులై 10:** భారత ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల మాస్కో పర్యటన, పుతిన్‌తో జరిగిన చర్చలు చరిత్రాత్మకమని రష్యా పేర్కొంది. ఈ పర్యటనను గేమ్ ఛేంజర్‌గా అభివర్ణించింది. ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా రష్యా సైన్యంలో ఉన్న భారతీయులను వెనక్కి రప్పించడంతోపాటు పలు కీలకాంశాలపై పుతిన్, మోడీలు ప్రధానంగా దృష్టి సారించినట్లు భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం వెల్లడించింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా ఘర్షణ పూరిత భౌగోళిక రాజకీయ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో మాస్కోలో పర్యటించి, పుతిన్‌తో వార్షిక శిఖరాగ్ర చర్చలు జరపడం చరిత్రాత్మకమని, ఈ పరిణామం గేమ్ ఛేంజర్ అని భారత్‌లోని రష్యా దౌత్యవేత్త రోమన్ బాబుష్కిన్ పేర్కొన్నారు. మోడీ పర్యటనను యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా గమనించిందన్న ఆయన ఇరుదేశాల మధ్య వాణిజ్య విస్తరణ, స్థానిక కరెన్సీలో చెల్లింపులపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చలు జరిపారన్నారు. తమ సైన్యంలో పనిచేస్తున్న భారతీయులను వెనక్కి పంపించే అంశంపై ఇరు దేశాలు ఒకేలా ఆలోచిస్తున్నాయని అన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 17 మందిని కాల్చి చంపిన హంతకుడు

### 'బ్రెయిన్' ఇచ్చేందుకు అంగీకారం!

**వాషింగ్టన్, జులై 10:** అమెరికాలో ఓ పాఠశాలలో కాల్పులు జరిపి 17 మందిని పొట్టన పెట్టుకున్న ఓ దుర్మార్గుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించాడు. ఎనిదేళ్ల క్రితం ఫ్లోరిడాలోని ఓ పాఠశాలలో చోటుచేసుకున్న భీకర కాల్పులు ఘటన అక్కడివారి కళ్లలో ఇంకా కదలాడుతూనే ఉంది. విద్యార్థులు, సిబ్బంది సహా మొత్తం 17 మంది చనిపోయిన ఈ కేసులో తాజాగా ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ దారుణఘటనకు పాల్పడిన నిందితుడు తన మెదడును దానం చేసేందుకు అంగీకరించడాడు. బాధితుల్లో ఒకరితో కుదుర్చుకున్న ఒప్పందంలోని విషయాలు ఇటీవల బయటకు వచ్చాయి. ఫ్లోరిడా పార్క్ ల్యాండ్‌లోని ఓ హైస్కూల్‌లో నికోలస్ క్రజ్ అనే యువకుడు ఏఆర్ -15 రైఫిల్‌తో కాల్పులకు తెగబడ్డాడు. ఫిబ్రవరి 14, 2018న జరిగిన ఘటనలో 13 మంది విద్యార్థులతో పాటు నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో నిందితుడు జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. అమెరికా చరిత్రలో అత్యంత ఘోరమైన దాడిగా నిలిచిన ఆ ఘటనలో ఆంథోనీ బోర్గెస్ అనే విద్యార్థి(15 ఏళ్లు) తీవ్ర గాయాలతో బయటపడ్డాడు. నిందితుడు క్లాస్ రూమ్‌లోకి రాకుండా డోర్‌కు అడ్డుగా నిలిచిన బోర్గెస్‌పై ఐదుచోట్ల బుల్లెట్లు దుసుకెళ్లాయి. దీంతో పదికిపైగా సర్జరీలు చేయాల్సి వచ్చింది. అయితే, ఈ కేసులో న్యాయపోరాటం చేస్తున్నబోర్గెస్.. ఇటీవల ఓ అసాధారణ ప్రతిపాదన తీసుకువచ్చారు. నిందితుడి మెదడు కావాలని.. దానిపై శాస్త్రవేత్తలు అధ్యయనం చేస్తే, ఆ దుర్మార్గానికి పాల్పడటానికి దారితీసిన కారణాలను గుర్తించవచ్చని భావించాడు. తద్వారా భవిష్యత్తులో అటువంటి ఘటనలను నిరోధిచవచ్చని అనుకున్న ఆయన నిందితుడి మెదడుకోసం న్యాయస్థానంలో పోరాడాడు. అందుకు నిందితడు అంగీకరించడంతో వారిద్దరి మధ్య సివిల్ ఒప్పందం జరిగినట్లు తెలిసింది. ఇందులో భాగంగా క్రజ్ పేరును సినిమాలు, పుస్తకాలతోపాటు ఇతర మీడియాలోనూ వాడుకునే హక్కులు సాధించాడు. వీటితోపాటు బోర్గెస్‌కు 4.3 లక్షల డాలర్లు ఇచ్చేలా అంగీకారం కుదిరింది.

గతంలో ఎన్నడూ ఇటువంటి సెటిల్‌మెంట్ చూడలదేని, నిజంగా ఇది ఊహించనిదని బాధితుల తరఫున న్యాయవాది స్కాట్ హెర్న్‌డోన్ పేర్కొన్నారు. మరోవైపు బాధిత కుటుంబాలకు 26 మిలియన్ డాలర్లను పాఠశాల యాజమాన్యం అందజేయగా, అందులో బోర్గెస్‌కు 1.25 మిలియన్ డాలర్లు లభించాయి. ఈ దుర్ఘటనను అడ్డుకోవడంలో విఫలమైనందుకు ఎఫ్‌బీఐ కూడా అతడికి కొంత పరిహారం ఇచ్చేందుకు అంగీకరించింది. ఈ వ్యవహారినిన సంబందించి పలు కేసులు ఇంకా విచారణ దశలో ఉన్నాయి.

## కర్ణాటక సిఎం సిద్ధరామయ్య భార్యపై కేసు..

### ముడా స్కామ్‌లో ఆమెకు సంబంధముందంటూ ఫిర్యాదు!



**బెంగళూరు, జులై 10:**మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కర్ణాటక ముఖ్యమంత్రి కనుసన్నల్లోనే ఈ స్కామ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యపార్వతి ఈ స్కామ్ ద్వారా లబ్ధి పొందారని ఆరోపిస్తూ ఓ సామాజిక కార్యకర్త తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిద్ధారామయ్య భార్య, ముడా అధికారులు, ఇతర పరిపాలనా అధికారులు ముడా భూకేటాయింపులో అక్రమాలకు పాల్ప డ్డారని, వారిపై చర్యలు తీసుకోవాలని స్నేహమయ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని చెబుతూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. లే అవుట్ అభివృద్ధి కోసం ముడా పరిధిలో భూమిని సేకరించారు. ఈ సేకరణలో భాగంగాభూమి కోల్పోయిన వారికి పరిహారంగా మైసూరులో ప్రైమ్ ఏరియాలో భూమిని కేటాయించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి భార్యతో సహా పలువురు ప్రభావవంతమైన వ్యక్తులు తక్కువ భూమిని ఇచ్చి చాలా ఎక్కువ భూమిని పరిహారంగా పొందారని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు.

సేకరించిన భూమి కంటే పరిహారంగా అందించిన భూమి విలువ చాలాఎక్కువని, దీనివల్ల రాష్ట్ర ఖజానాకు రూ.4,000కోట్ల నష్టం వాటిల్లిందని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా బిజెపిఆరోపణలపై సిద్ధరామయ్య స్పందించారు. బిజెపి అధికారంలో ఉన్నప్పుడే మా భూమిని లాక్కున్నారు. ఆ తర్వాత పరిహారంగా సైట్లు ఇచ్చింది వాళ్లే. వారే ఇప్పుడే అది అక్రమం అంటూంటే ఎలా?అయినా దీనిపిఐ పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని సిద్ధ రామయ్య అన్నారు.



బుధవారం అంబర్‌పేట నియోజకవర్గంలో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## ప్రజాసమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినప్పటికీ రియల్ ఎస్టేట్ దగ్గర వసూళ్ల తప్ప కాంగ్రెస్ ప్రజా సమస్యలు పట్టించుకోవటం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం అంబర్‌పేట్ నియోజ కవర్గంలో అధికారులతో కలసి ఆయన పర్య టించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు కావటం లేదని, ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలు ప్రాంతాలలో వీధి లైట్లు వేసేందుకు కూడా జీహెచ్‌ఎంసీ వద్ద డబ్బు లు లేవంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ కూడా ఆ మాటే మర్చిపోయిందని ఆరోపించారు. దీంతో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఐదు కేజీల ఉచిత బియ్యం పేదలకు అందటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతం, ఓబీసీ రాష్ట్ర అధ్య క్షులు ఆనంద్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు నాగభూషనా చారి, యశ్వంత్, కృష్ణాగౌడ్, భిక్షపతి, శ్యాం రాజ్, నవీన్‌రెడ్డి, మైలారం రాజు, దయాకర్ యాదవ్, కృష్ణముదిరాజ్, యాదగిరి, శ్రీకాంత్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మేథోమథన సదస్సులో ఐక్యతను చాటుతున్న ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావు, గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, మల్లేష్‌యాదవ్ తదితరులు

పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేదాకా

## దేశవ్యాప్తంగా మిలిటెంట్ పోరాటాలు

### బిసిల మేథోమథన సదస్సులో తీర్మానం

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 10 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బిసిబిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో వారికి 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించేంతవరకు దేశవా ్యప్తంగా మిలిటెంట్ పోరాటాలు చేయాలని బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన బిసిల మేథోమథన సదస్సు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనగణనలో బిసి కులగణన చేపట్టాలని, పంచాయితీరాజ్ సంస్థల్లో బిసిల రిజర్వేషన్‌లను 34 శాతం నుంచి 52 శాతంకు పెంచాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని సదస్సు డిమాండ్ చేసింది. ఈ సదస్సులో పలువురు ప్రొఫెసర్లు, 28ఉద్యోగసంఘాలు, 48బిసి కుల సంఘాలు, 36బిసి సంఘాలు పాల్గొన్నాయి. జాతీయ బిసి సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ మేథోమదన సదస్సులో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అసెంబ్లీ–పార్లమెంట్ సీట్లను 100 శాతంకు పెంచాలని, నామినేటేడ్ పద్దతిలో ఆంగ్లో–ఇండియన్‌లకు ఇచి ్చన మాదిరిగా బిసిలను నామి నేటేడ్ చేయాలని డిమాండ్ చేశారు. వి.హనుమం తరావు ప్రసంగిస్తూ బిసిలలో ఐక్యత లేకపోవడం వల్లనే డిమాండ్లు అమలు జరగడంలేదని విచారం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

ఈ సదస్సుకు బిసి ఫ్రంట్ చైర్మన్ గోరిగె మల్లేష్ యాదవ్ అధ్యక్షత వహించగా సమన్వయ కర్తగా సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ వ్యవహ రించారు. సదస్సులో బిసి నాయకులు ఎర్ర సత్యనారాయణ, గుజ్జ సత్యం, లాల్ కృష్ణ, ప్రొఫె సర్ ఎం.భాగయ్య, నీల వెంకటేష్, కొల జనార్ధన్, వేముల రామకృష్ణ, జిల్లపల్లిఅంజీ, అనంతయ్య, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఆర్ఎంపి, పిఎంపి సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరామ్

## ఆర్ఎంపి, పిఎంపి సేవలను మెరుగు పరిచేలా ప్రభుత్వంపై ఒత్తిడి: కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమికస్థాయిలో వైద్యసేవలందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సేవలను మెరుగుపరిచే విధంగా సిఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను అమలు చేసి వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్లు జారీ చేసి వారి స్థాయిలో వైద్యం అందేలా చూడాలని, కాని వారిపై అకారణంగా కేసులు బనాయించడం, అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు. ఆర్ఎంపి, పిఎంపి సంఘాల ఫెడరేషన్ అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఎస్ఎంసి ఆర్ఎంపి, పిఎంపిలపై దాడులు నిలపివేయాలని, వీరిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా 2009 ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని, శిక్షణ తరగతులు ప్రారంభించాల న్నారు.

ఉమ్మడి వేదిక సభ ఫెడరేషన్ అధ్యక్షుడు చొప్పరి శంకర్‌ముదిరాజ్, డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, జనవిజ్ఞానవేదిక ప్రతినిధి రమేశ్, బాలబ్రహ్మాచారి, పూలగంమోహన్, హుస్సేన్, వెంకటరెడ్డి, పంగ మల్లేషం, హరిబాబు, రాజమౌళి, రమాశంకర్, రవిశంకర్, తాహెర్, పిట్టల నాగేశ్వరరావు, గాదాసు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాపిటల్ మార్కెట్ రక్షకులుగా కంపెనీ సెక్రటరీలు

### సెక్యూరిటి అండ్ ఎక్ఛేంజ్‌బోర్డు సదరన్ రీజియన్ మేనేజర్ సూరజ్‌మోహన్



**హైదరాబాద్, జూలై 10,ప్రభాతవార్త:** క్యాపిటల్ మా ర్కెట్ అసాధరణమైన మార్పులను ఎదుర్కొంటుందనది, కంపెనీ సెక్రటరీలు భారతీయ కంపెనీలకు రక్షకులుగా వ్యవహరించాలని సెక్యూరిటీ అండ్ ఎక్ఛ్ఎంజ్ బోర్డు సదరన్ రీజినల్ మేనేజర్ చైన్నెకి చెందిన సూరజ్‌మోహన్ అన్నారు. ఇనిసి ట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా జూన్ 27 నుంచి జూలై 4వరకు క్యాపిటల్ మార్కెట్ల వారాన్ని వికసిత్‌భారత్ క్యాపిటల్ మార్కెట్లద్వారా ఆర్థిక త్వరణం అనే థీమ్‌తో జరుపుకుంది. ఈ ఫ్లాగ్‌షిప్ ఈవెంట్‌లో భాగంగా ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ జూలై4న సెమినార్‌కు సూరజ్‌మోహన్‌తోపాటు ఐసిఎస్ఐ సిఎస్ఆర్ వెంకటరమణ, సిఎస్‌మనోజ్‌కుమార్ పుర్బేలను ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. సెబి నియమాలు పాటించడం కష్టం అనిపించవచ్చు అన్యాయమైన వాణిజ్య విధానాలను పద్ధతులను నియంత్రణ చేయడానికిపెట్టుబడిదారుల ప్రయోజనాలను భంగం కలుగకుండా చూడటమే ముఖ్యమని సూరన్‌మోహన్ తెలిపారు. ఈజీఆఫ్ డూయింగ్ బిజినెస్ సులభతరంచేయడం రెగ్యులేటరీ దృక్పథం పరిశ్రమల దృకపథం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ లక్ష్మీనారాయణ గుప్తా, సిఎస్ శిల్పాబంగ్ తదితరులు పాల్గొన్నారు.


8 యేళ్లుగా ఏ పదవి లేకుండా ఉన్నా..

# టికెట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం

### సికింద్రాబాద్ ఎంపి టికెట్ ఇస్తే గెలిచేటోడిని

### ప్రతి జిల్లాలో స్టేడియం కోసం 12 ఎకరాల భూమి కేటాయించాలి: వి.హనుమంతరావు

**హైదరాబాద్,జూలై10,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల టికెట్ల కేటాయింపులో నాకు తీవ్ర అన్యాయం జరిగింది. సికిందరాబాద్‌లో నాకు ఎంపి టికెట్ వస్తే గెలిచేటోడిని అని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి,పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన బుధవారం మాట్లాడుతూ తెలంగాణకు వస్తున్న కురియన్ కమిటీ ముందుగా ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలును కలుసుకోవాలని వత్తుపుల్ల హనుమంతరావు సలహా ఇచ్చారు. సునీల్ కనుగోలు కాదు సునీల్ కొనుగోలు అంటూ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల ఓటమిపై ఏఐసిసి ప్రతినిధులు విచారణ చేస్తున్నారు. సిఎంను కాదు ముందుగా సునీల్ కొనుగోలు ఏం రిపోర్టు ఇచ్చారని తేలాలి దీపాదాస్ మున్షీ కూడా ఇక్కడే ఉన్నారు ఎవరి ఒపినియన్ వారు చెబుతారు నేను కూడా ఒక ఔత్సాహిక అభ్యర్థినే నాకు తీవ్ర అన్యాయం జరిగింది నేను చెప్పకోలేకపోతున్నాను అని ఆయన ఆవేదన చెందారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరువాత అన్ని నియోజకవర్గాలలో వెళ్లి ప్రచారం చేసింది నేనే అని విహెచ్ చెప్పుకున్నారు. నేను చనిపోయేవరకు కాంగ్రెస్‌లో ఉంటాను కాంగ్రెస్‌పార్టీ పదవులు ఇస్తే తీసుకొని పార్టీ బలోపేతంకు కృషిచేస్తాను.కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు బయటకు పోయే రకం హనుమంతరావుది కాదు అని స్వోత్కర్షలు చెప్పుకొన్నారు. టి20 వరల్డ్ కప్ గెలిచిన టీమ్ ఇండియా జట్టు సభ్యుడైన హైదరాబాదీ సిరాజ్‌కు ఇంటిస్థలం ఉద్యోగం ఇస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం శుభపరిణామని ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. సిఫ్ఐ చైర్మన్‌గా సిరాజ్ ప్రతిభను చూసి నేను సన్మానించాని గతంను గుర్తుచేసుకున్నారు. తెలంగాణలో హైదరా బాద్ మినహా క్రికెట్‌కు ఎక్కడ స్టేడియం లేదు అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో హైదరాబాద్‌లో మినహా ఎక్కడ స్టేడియం లేదని ప్రతి జిల్లాలో స్టేడియం నిర్మించడానికి 12 ఎకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 12 స్టేడియంలు ఉన్నాయని ఆయన గుర్తుచేశారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువకుడు ఆయన క్రీడాప్రాంగణాలకు ప్రాధా న్యత ఇవ్వాలని వత్తుపుల్ల హనుమంతరావు సల హా ఇచ్చారు. గత తెలంగాణ ప్రభుత్వం అధినేత కెసిఆర్ ఒక్క ఎకరంభూమి కూడా క్రీడామైదానాలకు కేటాయించలేదని విమర్శించారు.అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో క్రీడలకు ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఎనిమిది సంవత్స రాలుగా నేను ఏ పదవిలేకుండా వున్నానని రాజ్య సభకు నాకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని ఆయన కోరారు.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్‌లో

## విజయవంతమైన ఆషాఢమాసం సేల్స్




**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాల్లో ఆషాఢమాసానికి ఉన్న ప్రత్యేకత నేపథ్యంలో రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్స్ వారు భారీ తగ్గింపు ధరలతో సరికొత్త ఆఫర్ ప్రకటించారు. కిలోల్లో షాపింగ్ చేసి టన్నుల్లో ఆనందాన్ని పొందమంటూ ఆషాఢం నం.1 కిలో సేల్స్‌లో భాగంగా 66 శాతం వరకు తగ్గింపు ధరలకు అన్ని రకాల వస్త్రాలపై సరికొత్త స్టాక్‌ను విక్రయిస్తున్నారు. అంతేకాదు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డుపై ఈఎంఐ సదుపాయాన్ని కల్పించడంతో పాటు రూ.5000 వరకు తక్షణ డిస్కౌంట్‌ను అందజేస్తున్నారు. కస్టమర్ల అభిరుచుల మేరకు కంచి, ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి అదే విధంగా డిజైనర్ శారీస్, హై ఫ్యాన్సీ శారీస్, క్యాటలాగ్ శారీస్, కిడ్స్‌వేర్ వంటి వైవిధ్యభరిత వస్త్రశ్రేణిని అందుబాటులో ఉంచారు. తమ రెండు రాష్ట్రాల లోని షోరూమ్‌లలో ఆషాఢం నం.1 కిలో సేల్స్ ఆఫర్‌ను వినియోగించుకోవాల్సిందిగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని మహిళాలోకం షోరూమ్‌లకు పెద్ద ఎత్తున తరలిరావడం విశేషం. ఈ ఏడాది ఆషాఢమాస వేడుకల సందర్భంగా వస్త్రప్రియుల నుంచి న భూతో తరహాలో లభిస్తున్న అనూహ్య స్పందన పట్ల సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నిర్వాహకులు ఒక పత్రికా ప్రకటనలో తమ ఆనందాన్ని, కృతజ్ఞతనూ వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గతంలో లేని విధంగా ఈ ఏడాది ఆషాఢం నం.1 కిలో సేల్స్‌ను మరింత ఆకర్షణీయంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి రోజూ వెరైటీలతో కూడిన సరికొత్త స్టాక్‌ను వస్త్రప్రియుల ఎంపిక కోసం తమ షోరూమ్‌లను తరలిస్తున్నారు. ఈ వాస్తవాన్ని వస్త్రప్రియుల దృష్టికి తీసుకువస్తూ అందుబాటులో ఉన్న అందమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా నిర్వాహకులు కోరుతున్నారు.

## విద్యార్థి నాయకులపై లాఠీ చార్జి

### ఓ.యులో మరో సారి ఉద్రిక్త వాతావరణం


**తార్నాక, జులై 10 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నాటి తెలంగాణ ఉద్యమం సమయంలో జరిగిన ఘటనలు గుర్తుకొచ్చేవిధంగా ఆందోళనలు జరిగాయి. ఇటివల డీఎస్సీ పరీక్షను మూడు నెలలపాటు వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళ నలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో డీఎస్సీ అభ్యర్థులకు మద్దతు తెలిపుతూ బీఆర్ఎస్ విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహించారు. ఈ నిరస నను అడ్డుకునేందుకు ఓ.యూ పోలీసులు భారీ సంఖ్యలో చేరుకొని ప్రయత్నించారు. నిరసనలో పాల్గొన్న విద్యార్థి నాయకులను అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠి ఝులిపించారు. అనంతరం నిరసన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.మరో వైపు న్యూస్ కవర్ చేసేందుకు వెళ్లిన విలేకరి శ్రీచరణ్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు.

ఈ న్యూస్ వివిధ సామాజిక మాధ్యమాలు, టీవీలల్లో ప్రచారం కావడంతో విలేకరిని పిఎస్ నుంచి పంపించారు.

## ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

### డైరెక్టర్ కర్ణన్‌కు ఏఐటీయూసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న 17 వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్‌ఎం డైరెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు 510 జీవోలో అన్యాయం జరిగిన 4000 మందికి న్యాయం చేయాలనీ, పిఆర్‌సి సందర్భంగా రావాల్సిన ఏడు నెలల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. కాగా, ఈ విజ్ఞప్తిపై కర్ణన్ స్పందిస్తూ ప్రతీ నెలా 5వ తేదీ లోపు వేతనాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో నేటి నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించిన ఏఐటీయూసీ నేతలు ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితిని గమనించి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి నిధులు సమకూర్చి ఉద్యోగులకు జీతాలు చెల్లించినందుకు ఆయనను అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా మాట్లాడుతూ 510 జీవోలో అన్యాయం జరిగిన ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు సారంగుల బాలసుబ్రహ్మణ్యం, సురేష్ గౌడ్, ఆయుష్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, న్యూట్రీషన్ కౌన్సిలర్ గణేశ్, జ్యోతి, సోమశేఖరన తదితరులు పాల్గొన్నారు.





బుధవారం జరిగిన మావేశంలో మాట్లాడుతున్న క్రిస్టినా బొంగ్తూ, కమిషనర్ అమ్రపాలి

## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు

### వ్యాధుల పరిస్థితిపై రోజువారి నివేదిక సమర్పించాలి

### రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా బొంగ్తూ

**హైదరాబాద్,జూలై 10,ప్రభాతవార్త:** వర్షాకాలంలో ప్రభలే సీజనల్ వ్యాధులు నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ అధికారులకు సూచించారు. బుధవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వైద్య ఆరోగ్య, శానిటేషన్, ఎంటామాలజీ, మలేరియా విభాగాల అధికా రులతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టా ల్సిన చర్యలపై జిహెచ్‌ఎంసి కమిషనర్ అమ్ర పాలి కాటతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, జ్వరాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వం డెంగ్యూ కేసుల విషయమై రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలన చేస్తూ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. నగరంలో విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. అన్నివిభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ,సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. దోమలవ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. దోమల నియంత్రణకు చేపడుతున్న చర్యలను శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవికిరణ్ వివరించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, సిహెచ్‌ఎంవో డాక్టర్ పద్మజారాణి, ఎంటమాలజీ ఛీఫ్ రాంబాబు, హైదరాబాద్ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకట్, సంగారెడ్డి, మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల డిఎంఅడ్‌హెచ్ వోలు ,ఏఎంహెచ్‌వోలు డిప్యూటీ ఈఈలు., మలేరియా అధికారులు పాల్గొన్నారు.

## వినియోగదారుల ఫిర్యాదులపై తక్షణం స్పందించండి

### ఇంథన శాఖ కార్యదర్శి, ట్రాన్కో, జెన్కో సిఎండి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త :** వినియోగదారుల విద్యుత్ ఫిర్యాదులపై వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించాలని ఇంథన శాఖ కార్యదర్శి, ట్రాన్కో్స, జెన్కో సిఎండి రోనాల్డ రోస్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో సర్కిళ్ల వారీగా జరిగిన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వినియోగదారులకు నిత్యం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలన్నారు. అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరాను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు అవాంతరాలు ఏర్పడినట్లయితే యుద్ధ ప్రాతిపదిక పునరుద్ధరించాలన్నారు. చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజల నుండి సూచనలు, సలహాలు, ఫిర్యాదులు స్వీకరించాలని తెలిపారు. సంస్థలో పనిచేసే ప్రతీ ఉద్యోగి వినియోగదారులతో గౌరప్రదంగా వ్యవహరించాలని సూచించారు.

## టీజీఎస్‌ఆర్టీసీ నోటిఫికేషన్‌పై ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దు

### టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** టీజీఎస్‌ఆర్టీసీలో ఖాళీల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలంటూ కొన్ని లింక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయనీ, అవన్నీ ఫేక్ అని స్పష్టం చేశారు. ఈమేరకు సజ్జన్నార్ బుధవారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలసిందే. అయితే, దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందంటూ సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం ప్రారంభమైంది ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగార్థులకు ముఖ్య గమనిక అంటూ ఆయన చేసిన ట్వీట్‌లో సంస్థలో 3035 ఉద్యోగాల భర్తీకి సంబంధించి కసరత్తు ప్రారంభమైందన్నారు. కానీ, నోటిఫికేషన్ విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదన్నారు. ఈ ఫేక్ ప్రచారంలో ఉద్యోగార్థుల అర్హతలు, దరఖాస్తు ఫీజు, తదితర వివరాలను కూడా పేర్కొన్నారని తెలిపారు. అలాంటి లింక్‌లను ఉద్యోగార్థులు నమ్మవద్దనీ, క్లిక్ చేసి వ్యక్తిగత వివరాలను నమోదు చేయవద్దని సూచించారు.

## బోనాలు, మొహర్రం పండుగలకు కర్ణాటక ఏనుగు

### ఫలించిన మంత్రి కొండా సురేఖ ప్రయత్నాలు

**హైదరాబాద్, జులై 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో బోనాల ఉత్సవాల్లో అమ్మవారి అంబారీ ఊరేగింపుతో పాటు మొహర్రం పండుగ నిమిత్తం తెలంగాణకు ఏనుగు(రూపవతి)ను తరలించేందుకు కర్ణాటక అటవీ శాఖ అంగీకరించింది. ఈమేరకు మంత్రి కొండాసురేఖ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. మంత్రి కొండా కర్నాటక అటవీ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేతో ఈ విషయంపై పలు మార్లు చర్చించి ఏనుగు తరలింపునకు ఆమోదం తెలిపేలా చర్యలు చేపట్టారు. దీంతో కర్నాటక దావణగిరిలోని పాంచాచార్య మందిర ట్రస్టు నుంచి ఏనుగును తీసుకొచ్చేందుకు మార్గం సుగమమైంది. అటవీ చట్టాలను అనుసరించి ఏనుగు తరలింపులో పాటించాల్సిన జాగ్రత్తలు, పర్యవేక్షణ తదితర అన్ని మార్గదర్శకాలను అనుసరించి ఏనుగును రాష్ట్రానికి తీసుకు రానున్నట్లు మంత్రికొండా తెలిపారు. ఏనుగు రాష్ట్రానికి చేరుకున్న తరువాత పోషణ, విశ్రాంతి తదితర అంశాలకు సంబంధించి అటవీ చట్టాలను పాటించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

# నిరుద్యోగుల జీవితాలతో బిఆర్ఎస్ చెలగాటం

### తమ్ముడు కెటిఆర్... అమెరికాకు వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్ డబ్బులు లేని రోజులు మరిచావా?

### టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, జూలై 10,ప్రభాతవార్త :** ఉద్యోగ ప్రకటన నోటిఫికేషన్‌లను వాయిదావేయాలనే దుర్మార్గమైె డిమాండ్ ముందుకు తెచ్చి నిరుద్యోగుల జీవితాలతో బిఆర్ఎస్ చెలగాటమాడుతోందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఆరోపించారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ళపాలనలో ఏలాంటి రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్లు జారీచేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగ కల్పన కోసం కృషిచేస్తున్నామని ఆయన వివరించారు. ఎంతోమంది నిరుద్యోగులు తల్లుల పుస్తెల తాళ్ళను తాకట్టు పెట్టి మరీ, ఏళ్ళతరబడి నుంచి ఉద్యోగాలకోసం ప్రిపేర్ అవుతున్నారని ఇప్పుడు నోటిఫికేషన్ వాయిదా వేయమనడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులు స్వేచ్ఛగా పరీక్షలురాసేందుకు సిద్దం అవుతున్న తరుణంలో కావాలనే కుట్ర చేసి పరీక్షలను ఆపేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తంచేశారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చినట్రైనింగ్ సెంటర్లు స్వార్థం కోసం వాయిదా డిమాండ్‌ను బిఆర్ఎస్ నేతలు వినిపిస్తున్నారని ఆయన ఆరోపించారు. శిక్షణపేరుతో కోట్లాది రూపాయల మాఫియా నడుస్తున్నదని ఆయన ఆరోపించారు. పరీక్షలువాయిదా వేస్తే, ఫీజుల పేరుతో నిరుద్యోగుల రక్తం తాగదామని చూస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ప్రత్యేక దృష్టిని సారించి సీనియర్ ఐపిఎస్ అదికారులు నియమించి కుట్రకోణాన్ని వెలికితీయాల్సిన అవసరం ఉందని యాష్కీ సూచించారు. ఇక కెటిఆర్ తమ్ముడూ! అమెరికా వెళ్ళేందుకు ఫ్లైట్ టికెట్లు కొనేందుకు కూడా డబ్బులు లేని రోజులను మరిచిపోయావా అని మధుయాష్కీ ఎద్దేవాచేశారు. తెలంగాణ రాకముందు మీ అయ్యా కొడుకులు,రబ్బరు చెప్పుల మీ బావ ఆస్తులు ఎన్ని ?ఇప్పుడు ఎన్ని లెక్క చెబుతావా అని మధుయాష్కీ ప్రశ్నించారు. దుబాయిలో ఆస్తులు ఎట్లా కూడబెట్టారో మాకు తెలియదనుకున్నారా అని అని మధు నిలదీశారు. కెసిఆర్ కుటుంబం దోచుకున్నది చాలక సిగ్గులేకుండా ఢిల్లీకి పోయి లిక్కర్ స్కామ్‌లో కూడా ఇరుకున్నదని విమర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికపై కార్యకర్తల్లో కొంత ఆందోళన ఉన్న మాట వాస్తవమే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు చెమటోడ్చి తమ రక్తాన్ని ధారపోశారని అన్ని కేసులు ఎదర్కొన్నారని గుర్తుచేశారు.సిఎంగా రేవంత్‌రెడ్డి ఎన్నికైనారని అదే విధంగా ఆయన పార్టీ అధ్యక్షకాలం కూడా ముగిసిందని పిసిసి ఇతరులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# కేంద్ర ద్రవ్యలోటు 5.1% లక్ష్యం

**స్థూల మార్కెట్ రుణాలు రూ.13.5 లక్షల కోట్లు**

**డివిడెండ్ల ద్వారా రూ.లక్ష కోట్ల అదనపు ఆదాయంపై దృష్టి**

**2024-25 పూర్తి స్థాయి మోదీ 3.0 బడ్జెట్‌పై కసరత్తు**

**హైదరాబాద్, జూలై 10, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో ఈ నెల 23వ తేదీన మోదీ 3.0 కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని ఆర్థిక శాఖ అధికారులు పూర్తి బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మొత్తం రాబడి, ప్రభుత్వ వ్యయానికి మధ్య వ్యత్యాసగా పేర్కొనే ఆర్థిక లోటును 2024-25 ఆర్థిక సంవత్సరానికి 5.1 శాతం ఉండేలా కసరత్తు జరుగుతోంది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈ ఆర్థి లోటును 4.5 శాతం లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా ప్రస్తుత సంవత్సరానికి ఆదాయ వ్యయాల మధ్య అంతరాయం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇదే సమయంలో డిజిన్వెస్ట్‌మెంట్, అసెట్ మానిటైజేషన్, నాన్ ఫైనానిషయల్ సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపిఎస్‌ఇ) నుండి వచ్చే డివిడెండ్‌ల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి దాదాపు 1 లక్ష కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని పెంచే ఉద్దేశ్యంతో అంచనా బడ్జెట్‌కు రూపకల్పన జరుగుతోంది.

సిపిఎస్ఇ డివిడెండ్‌ల నుండి 48 వేల కోట్ల రూపాయలతో పాటు, ఈ ఆర్థిక సంవత్సరంలో 50 వేల కోట్ల రూపాయల లక్ష్యంతో ఇతర మూలధన రసీదుల కింద పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల మానిటైజేషన్‌ను బలపరిచేలా చర్యలు తీసుకుంటోంది. ఈ ఏడాది ప్రారంభంలో మధ్యంతర బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి జీడీపీలో 5.1 శాతానికి ద్రవ్య లోటు లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ (పీఎస్‌యులు), రిజర్వ్ బ్యాంక్ నుండి అధిక డివెండెండ్‌లతో పాటు, జిఎస్టీ రాబడుల్లో అద్భుతమైన వృద్ధి నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభకుత్వం 5 శాతం కంటే తక్కువ ఆర్థిక లోటు 4.9 శాతంగా ఉంటుందని అంచనా వేస్తోంది. 2023-24 సంవత్సరంలో ఆర్థిక లోటు లక్ష్యాన్ని స్థూల దేవీయోత్పత్తిలో 5.9 శాతంగా నిర్ణయించింది. తరువాత అది 5.8 శాతానికి తగ్గించబడింది.

ఈ నేపథ్యంలో ప్రస్తుత సంవత్సరంలో ఇది 5.1 శాతం కంటే మరింత దిగువకు వచ్చేలా ప్రణాళికను రూపొందిస్తోంది. బడ్జెట్ ద్రవ్య లోటు తగ్గినందున, మధ్యంతర బడ్జెట్‌లో 14.1 లక్షల కోట్ల రూపాయలు, నికర మార్కెట్ రుణాలు 11.8 లక్షల కోట్ల రూపాయల నుండి 11.1 లక్షల కోట్ల రూపాయలతో పోల్చి చూస్తే ఈ ఆర్థి సంవత్సరానికి ప్రభుత్వం యొక్క స్థూల మార్కెట్ రుణాలు 13.5 లక్షల కోట్ల రూపాయలకు తగ్గుతాయని ఆర్థిఖ శాఖ అంచనా వేసింది.

# రూ.40లక్షల విలువైన 800కేజీల గంజాయి పట్టివేత

**రెండు వాహనాలు సీజ్-నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు**

**తప్పించుకున్న మరో ఐదుగురు**

**గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతాం**

**చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా**





ముసుగులతో ఉన్న నిందితులు-విలేఖరులతో మాట్లాడుతున్న ఎయస్‌పి, పోలీసులు సీజ్‌చేసిన గంజాయి తరలిస్తున్న ఐసర్ వాహనం

**చింతూరు/మోతుగూడెం, జులై 10 ప్రభాతవార్త:** అక్రమంగా రవాణాచేస్తున్న రూ॥40లక్షల విలువైన 800కేజిల గంజాయి మోతుగూడెం పోలీసులకు పట్టుబడింది. గంజాయిని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేసిన పోలీసులు నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న మరో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉంది. దీనికి సంబంధించి చింతూరు ఎయస్‌పి రాహుల్‌మీనా బుధవారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నట్టు వచ్చిన పక్కాసమాచారంతో మోతుగూడెం పోలీసులు వాహనాల తనిఖిని చేపట్టారని, ఈ తనిఖిలో యంపి 07,జిఎ 2136 నెంబరుగల ఐసర్ వాహనంలో 22 బ్యాగుల్లో తరలిస్తున్న 550కేజిల గంజాయిని పట్టుకోవటం జరిగిందని, దీని విలువ సుమారు రూ॥27,50000(ఇరవైఏడులక్షల యాభైవేలు) ఉంటుందని, వాహనంతో పాటు గంజాయిని తరలిస్తున్న మద్యప్రదేశ్‌కు చెందిన అమిత్‌గిరి, శివ్‌దయాల్‌ధోర్, అలోక్‌గౌతం అనే ముగ్గురి అరెస్టు చేయగా ఈ గంజాయి అక్రమ రవాణాతో సంబంధం ఉన్న రంజిత్‌మావి, గురుదేశ్‌గోస్వామి, సంజీవ్ అనే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయాల్సి ఉందని, మరో హోండా అమేజ్ వాహనం పట్టుపడగా అందులో 10 బ్యాగుల్లో తరలిస్తున్న రూ॥12,50000(పన్నెండు లక్షల యాభైవేల) విలువైన గంజాయి దోరికిందని, ఈ కేసులో ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా కుంటకు చెందిన మజ్జి వెంకట్ సుమంత్‌ను అరెస్టు చేయగా ఈ కేసుతో సంబంధం ఉన్న తెలంగాణాలోని బూర్గంపాడు మండలం సారపాకకు చెంది గుంటక సతీష్‌రెడ్డి, వరంగల్ జిల్లా జనగామాకు చెందిన యారవ వివేక్ ను అరెస్టు చేయాల్సి ఉందని ఎయస్‌పి తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, నిందితులు ఎంతటివారు అయినా ఉపేక్షించేది లేదని, వాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులు తమ వాహనాలను అద్దెకు ఇచ్చేటప్పుడు అవతలి వ్యక్తుల గురించి క్షుణ్ణంగా తెలుసుకొని మాత్రమే వాహనాలు ఇవ్వాలని, నకీలు ఐడి కార్డులతో వాహనాలు అద్దెకు తీసుకోని గంజాయి అక్రమ రవాణాకు స్మగ్లర్లు వాహనాలను వాడుతున్నారని, అటువంటి వాహనాలు గంజాయి కేసుల్లో పట్టుబడితే వాహనం సీజ్ కావటంతో పాటు వాహనదారులు(యజమాని) కూడా కేసులో భాగస్వాములు అవుతారని దీనిని వాహన యజమానులు గుర్తించాలని ఆయన కోరారు. గంజాయిని రవాణాచేస్తున్న వాహనాలను సీజ్ చేసి నిందితులను అరెస్టు చేసిన చింతూరు సిఐ గజేంద్రకుమార్, మోతుగూడెం యస్.ఐ.గోపాల్‌ను ఎయస్‌పి రాహుల్‌మీనా ఈ సందర్భంగా అభినందించారు.

**ముంబయి హిట్ అండ్ రన్ కేసు..**

# పబ్ పైకి బుల్డోజర్



**ముంబయి, జులై 10:** ముంబయిలో శివసేన నేత రాజేశ్ షా కుమారుడు మిహిర్ మద్యం మత్తులో కారు నడిపి ఓ వివాహిత మరణానికి కారణమైన ఘటనలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నిందితుడు మిహిర్ షా (24) మద్యం తాగిన వైస్ గ్లోబల్ తపస్ బార్‌లోని కొంత భాగాన్ని బుధవారం ఎక్సైజ్ అధికారులు బుల్డోజర్‌తో కూల్చేశారు. బార్‌ను సీజ్ చేసిన ఒకరోజు అనంతరం అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ నియమాలు పాటించకుండా 25 ఏళ్ల కంటే తక్కువ వయసున్న యువతీ, యువకులకు మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలతో బార్‌ను కూల్చివేసినట్లుగా వారు పేర్కొన్నారు. బార్ యజమానుల వద్ద సరైన లెసెన్స్‌లు కూడా లేవన్నారు. ముంబయిలోని వర్లీ ప్రాంతంలో మిహిర్ మద్యం మత్తులో బిఎండబ్ల్యు కారును వేగంగా నడుపుతూ ముందువెళుతున్న స్కూటీని ఢీకొట్టాడు. దీంతో మహిళ మృతి చెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం నిందితుడు పరారయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతడికి సహకరించిన కొందరు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో నిందితుడి తండ్రి రాజేశ్ షా కూడా ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఆదేశాలతో దర్యాప్తు వేగవంతం చేశారు. అతడి ఆచూకీ కోసం 11 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగిన 72 గంటల అనంతరం ప్రధాన నిందితుడు మిహిర్‌షాను పోలీసులు అరెస్టు చేశారు. హిట్ అండ్ రన్ కేసు నిందితుడు మిహిర్‌షా తండ్రి రాజేష్ షాను పార్టీకి చెందిన అన్ని పదవుల నుంచి తొలగించినట్లుగా శివసేన వర్గాలు వెల్లడించాయి. పాల్ఘర్‌లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన డిప్యూటీ లీడర్‌గా ఉన్న రాజేష్ షా హిట్ అండ్ రన్ కేసులో అరెస్టయిన సంగతి తెలిసిందే.

# ఐఏఎస్ పేరుతో పెళ్లి చేసుకుని మోసగింపు



సందీప్ కుమార్

**కొంపల్లి, జూలై 10, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ మ్యాట్రిమోనిలో ఐఏఎస్, ఎండి రేడియోలజీ ఎంపికైనట్లు నకిలీ పత్రాలు పెట్టి ఆన్‌లైన్ మ్యాట్రిమోనిలో ఐఏఎస్ పేరుతో పెళ్లి చేసుకుని మోసం చేసిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎన్.సందీప్ కుమార్ అతని భార్య ఆరిమిల్లి శ్రావణితో కలిసి నిజాంపేట్‌లో నివాసం ఉంటున్నారు. నిందితుడు ఎన్. సందీప్ కుమార్ 2016లో సివిల్ సర్వీస్‌లో ఐఏఎస్‌గా ఎంపికై కర్ణాటక కేడర్‌లో నియమితులైనట్లు నకిలీ పత్రాలు సృష్టించి, చుట్టు ప్రక్కల వారిని నమ్మించి తనను సత్కరించి ఎన్టీఆర్ యూనివర్సిటీలో రేడియోలజీ ఎండి చదివినట్లు నకిలీ పత్రాలు సృష్టించాడు. క్వాలిఫైడ్ ఐఏఎస్ ఆఫీసర్ అని మ్యాట్రిమోనిలో తన ప్రొఫైల్ పెట్టి పెళ్లి సంబందం కోసం వెతికారు. అతనికి వాళ్ల సోదరి లక్ష్మీ సాహితి, నాన్న విజయ్ కుమార్‌తో పాటు తల్లి మాలతి సపకారంతో 2016లో వివాహం చేశారు. 2020లో సందీప్ కుమార్ తన బ్యాంక్ ఖాతా లాకర్‌లో తన అకౌంట్‌లో 40 కోట్లు ఉన్నాయి. కానీ ఆదాయపు పన్ను చెల్లిం చనందున ఆ మొత్తం హోల్డ్‌లో ఉందని, మొత్తం విడుదల కావడానికి 2కోట్లు సొమ్ము కావాలని శ్రావణిని కోరగా ఆమె తనకు తెలిసిన వ్యక్తుల నుండి రుణం తీసుకుని ఆ మొత్తాన్ని ఆమె భర్త సందీప్ కుమార్, లక్ష్మీ సాహితి, విజయ్ కుమార్‌ల అకౌంట్‌లోకి బదిలి చేసింది. పెళ్లి సమయంలో ఇచ్చిన బంగారాన్ని తన అత్త మాలతి తనఖా పెట్టి కొంత మొత్తాన్ని సందీప్ కుమా ర్‌కు ఇవ్వగా ఈ మొత్తం డబ్బును సందీప్ కుమార్ ఆన్‌లైన్ గేమ్‌లలో ఖర్చు చేసి నష్టపోయాడు. విషయం తెలుసుకున్న శ్రావణి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రైతుల ఉసురు తీస్తున్న రుణభారం



**ముంబయి, జులై 11:** మహారాష్ట్రలోరైతు ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. తీవ్రకరువు, అప్పుల భారం పంటనష్టం వంటి కారణాలతో రైతులు ప్రాణాలు తీసుకుంటున్నారు. వ్యవసాయం చేయలేక అప్పులు తీర్చలేక అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. తాజాగా ఎన్డీయే కూటమి పాలిత మహారాష్ట్రలో రైతుల ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. అధికారిక నివేదిక ప్రకారం మహారాష్ట్రలోని అమరావతి పరిపాలనా విభాగంపరిధిలో ఉనన ఐదు జిల్లాలో ఇప్పటివరకూ ఈఏడాది 500 మందికిపైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. డివిజన్‌లోని అమరావతి, అకోలా, బుల్దానా, వాసిమ్, యావత్మాల్ జిల్లాల్లో ఈఏడాది జనవరి జూన్ నెలలమధ్యకాలంలో ఏకంగా 557 మంది రైతులు ఆత్మహత్యలుచేసుకున్నారు. వీరిలో అత్యధికంగా అమరావతి జిల్లాలో 170 మందికాగా యవత్మాల్‌లో 150 మంది, బుల్దానాలో 111 మంది, అకోలాలో 92, వాసిమ్‌లో 34 మంది ప్రాణాలు తీసుకున్నారు. రైతుల ఆత్మహత్యలకు సంబంధించి 53 కేసుల్లో మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం అందించింది. మరో 284 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని నివేదిక విడుదలచేసారు. రైతుల ఆత్మహత్యలపై అమరావతి లోక్‌షభ స్థానానికి ప్రాతినిద్యం వహిస్తున్న కాంగ్రెస్ నాయకుడు బల్వంత్ వాంఖడే స్పందించారు. అత్యధికగా ఆత్మహత్యలు నమోదయ్యే రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటన్నారు. రాష్ట్రంలో అమరావతి అగ్రస్థానంలో ఉందని, పంటనష్టం, తగిన వర్షపాతం లేకపోవడం, అప్పుల భారం సకాలంలో వ్యవసాయ రుణాలు లేకపోవడం వంటిప్రధానకారణాలురైతులను ఆత్మహత్య దిశగా నడిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవతీసుకుని రైతుల ఆత్మహత్యలకు అడ్డుకట్ట వేయాలన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చి వారికి సాయం అందించాలని విజ్ఞప్తిచేసారు.

# రోడ్డు ప్రమాద మృతులకు ప్రధాని ఎక్స్‌గ్రేషియా

**లక్నో,జులై 10:** ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై ప్రదాని నరేంద్రమోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం ప్రకటించారు. క్షతగాత్రులకు సరైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారికి రూ.50వేల చొప్పున ఎక్స్‌గ్రేషియా అనౌన్స్ చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. బుధవారం ఉత్తరప్రదేశ్‌లో పాల ట్యాంకర్‌ను డబుల్ డెక్కర్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 18 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురికి తీవ్రగాయాలయ్యాయి. బుధవారం లక్నో ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఉన్నావ్ పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. క్షతగాత్రులను బస్సు నుంచి బయటకి తీసి చికిత్స నిమిత్తం ఆసపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. బస్సు బీహార్ నుంచి ఢిల్లీ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కాగా గాయపడిన వారు బంగార్ మావ్ సీహెచ్‌సీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారి గొంతెమ్మ కోర్కెలు..

**ఆమెను బదలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**




ముంబయి, జులై10: అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో ఒక ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారి బదలీ అయ్యారు. ప్రత్యేక వసతులు అందించాలని ఆమె డిమాండ్ చేయడంతో వివాదాల్లో చిక్కుకున్నారు. దాంతో ఆమెపై మహారాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పుణెలో అసిస్టెంట్ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారిణి డాక్టర్ పూజా ఖేద్కర్ ఉన్నతాధికారుల అనుమతి తీసుకోకుండానే తన ప్రైవేట్ ఆడికారుకు రెడ్, బ్లూ బీకన్ లైట్లు, విఐపి నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాక కారుకు మహారాష్ట్ర ప్రభుత్వం అనే స్టిక్కర్‌ను సైతం అమర్చారు. వీటితో పాటు తనకు వసతి సౌకర్యాలు కల్పించాలని, తగినంత సిబ్బంది, కానిస్టేబుల్‌తో ఓ అధికారిక ఛాంబర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతటితో ఆగకుండా అదనపు కలెక్టర్ అజయ్‌మోర్‌లేని సమయంలో ముందస్తు అనుమతి తీసుకోకుండా ఆయన ఛాంబర్‌లో తన ఛాంబర్‌గా వినియోగించుకున్నారు. అక్కడ ఉన్న కుర్చీలు, సోఫాలు, టేబుల్‌లతో సహా అన్ని మెటీరియల్‌లను కూడా తొలగించారు. తన పేరు మీద లెటర్ హెడ్, విజిటింగ్ కార్డ్, పేపర్ వెయిట్, నేమ్‌ప్లేట్, రాజముద్ర, ఇంటర్‌కామ్ అందించాలని రెవెన్యూ అసిస్టెంట్‌ను ఆదేశించారు. రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి అయిన పూజా ఖేద్కర్ తండ్రి కూడా తన కుమార్తె డిమాండ్‌లను నెరవేర్చాలని కలెక్టర్ కార్యాలయ అధికారులను ఒత్తిడి చేశారు. లేదంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రొబేషన్‌లో ఉన్న ట్రైనీ ఐఎఎస్ అధికారులకు విఐపి ట్రీట్‌మెంట్, పైన పేర్కొన్న అదనపు సౌకర్యాలేవీ ఉండవు. ఐఎఎస్‌లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలంటే వారు గెజిటెడ్ అధికారులై ఉండాలి. ఈ విషయాన్ని పుణె కలెక్టర్ డాక్టర్ సుహాస్ దివాసే చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లడంతో పూజా ఖేద్కర్‌ను పుణె నుంచి వాషిమ్‌కు బదిలీ చేశారు. ఆమె తన ప్రొబేషన్ కాలం పూర్తయ్యే వరకు వాషిమ్ జిల్లాలో సూపర్ న్యూమరరీ అసిస్టెంట్ కలెక్టర్‌గా వ్యవహరిస్తారని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. 2023 బ్యాచ్ ఐఎఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ యుపిఎస్‌సిలో 841 ర్యాంక్ సాధించారు. కాగా ఈ ఘటనపై ఆర్‌టిఐ కార్యకర్త స్పందిస్తూ పలు సందేహాలు లేవనెత్తారు. పూజా ఖేద్కర్ ఓబిసి నాన్ క్రిమిలేయర్ కోటాలో ఐఎఎస్ అధికారిగా సెలక్ట్ అయ్యారు. ఆమె తండ్రికి రూ.40 కోట్ల ఆస్తులు ఉన్నాయి. రూ.కోట్లలో ఆస్తులు ఉన్న వారు నాన్ క్రిమిలేయర్ కిందకు ఎలా వస్తారు? అని ఆయన ప్రశ్నించారు. ఆమెకు పలు మానసిక సమస్యలు ఉన్నాయని, ఉద్యోగంలో చేరే సమయంలో మెడికల్ టెస్ట్‌లకు కూడా హాజరుకాలేదని ఆరోపించారు. ఇవన్నీ దాటుకుని ఆమె ఎలా ఐఎఎస్ అధికారి అయ్యారనేది ఓ ప్రశ్నగా మిగిలిపోయిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# కిడ్నీ రాకెట్ వ్యవహారంలో అయిదుగురిపై కేసు

**విజయవాడ, జులై10.ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో కిడ్నీ రాకెట్ వ్యవహారానికి సంబంధించిన కేసులో అయిదుగురు నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసారు. విజయవాడ కేంద్రంగా కిడ్నీ రాకెట్ కార్యకలాపాలు జరుగు తున్నట్లు ఆరోపణలు వచ్చిన సందర్భంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా రంగంలోకి దిగారు. ఈ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుంటూరుకు చెందిన గార్లపాటి మధుబాబు విజయవాడలో కొందరు తనను నమ్మించి తన కిడ్నీ తీసుకున్నట్లు ఆరోపిస్తూ జిల్లా ఎస్పీ తుషార్ దూడీకి ఫిర్యాదు చేసారు. నిందితులు తనకు రూ.30లక్షలు డబ్బులు ఇస్తానని, చివరికి ఏమీ ఇవ్వలేదని బాధితుడు అభియోగించారు. తీవ్ర సంచలన సృష్టించిన ఈ ఘటనపై డిజిపి ద్వారకా తిరుమలరావు స్పందించారు. ఆయన ఆదేశాలతో వ్యవహారంపై ఏస్పీ గుంటూరు పశ్చిమ డీఎస్పీ మహేష్‌తో ప్రత్యేక దర్యాప్తు జరిపించారు. ఇదే సందర్భంలో గుంటూరు నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో ఈ వ్యవహారంపై కేసు నమోదైంది. ఈ క్రమంలో ఈ అంశంపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించి కేసు దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఈ క్రమంలో గుంటూరు పశ్చిమ డీఎస్పీ మహేష్ విజయవాడ నగరంలో పలువురు పోలీసు అధికారులతో కలిసి గతంలో స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రిపై ఇటువంటి ఆరోపణలు రావడంతో ఆ దిశలో దర్యాప్తు చేసారు. ఈ క్రమంలో ఫిర్యాదు మధుబాబు కిడ్నీని తొలిగించిన డాక్టర్ శరత్‌బాబుతో పాటు కిడ్నీని స్వీకరించిర వెంకటస్వామిపైనా, మరో ముగ్గురిపైన కేసు నమోదు చేసారు. ఈ కేసులో బాధితుడు మధుబాబును గుంటూరు జీజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. విజయవాడ కేంద్రం కిడ్నీ మార్పిడి వ్యవహారాలు ఎక్కువగానే జరుగుతున్నట్లు సమాచారం. ఆర్థిక అవసరతలతో ఉన్న వారిని గుర్తించి, వారికి భారీ డబ్బు ఆశ చూపించి కిడ్నీలు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.

## టిటిడి మాజీ ఇఓ ధర్మారెడ్డిపై విజిలెన్స్ విచారణ

**విజయవాడ,జూలై10,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడీ మాజీ ఈవో ధర్మారెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ మాజీ కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఇరువురు అధికారులు తమ పదవీ కాలంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారనే ఫిర్యాదులు భారీగా అందడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ధర్మారెడ్డిపై తెలుగుదేశం నేతలు ,విజయకుమార్‌రెడ్డిపై జర్నలిస్టుగ సంఘాలు ఫిర్యాదులు ఇచ్చాయి. ధర్మారెడ్డి ఇటీవల ఉద్యోగ విరమణ చేసారు. కేంద్ర సర్వీసుల్లో చేరేందుకు తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఢిల్లీ వెళ్ళారు. అయితే వెనక్కు వచ్చారు. దర్యాప్తులో భాగంగా వారి అవినీతికి సహకరించిన ఇతర ఉద్యోగులను విచారణ పరిధిలోకి తీసుకుని రావాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ధర్మారెడ్డి శ్రీవాణి టిక్కెట్లులో అక్రమాలకు పాల్పడ్డారని, అధికారపార్టీకి కొమ్ముకాసారనే అభియోగాలున్నాయి. సమాచార శాఖలో పలు రీతుల్లో అవినీతికి పాల్పడ్డారని తుమ్మాపై అభియోగం. వీరిపై అన్ని కోణాల్లో విజిలెన్స్ విచారణ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

## ఆర్‌ఎస్ బ్రదర్స్‌లో ఆషాఢ మాసం కేజీ సేల్స్




**హైదరాబాద్, జూలై 10, ప్రభాత వార్త:** ఆర్‌ఎస్ బ్రదర్స్‌లో అషాడ మాసం కేజీ సేల్స్ శరవేగంగా సాగుతున్నాయి. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకూ తగ్గింపు ధరలతో ప్రకటించిన కేజీ సేల్స్ వస్త్రాభిమానులను ఆకర్షిస్తోంది. ఈ మేరకు బుధవారం ఆర్‌ఎస్ బ్రదర్స్ ఒక ప్రకటనలో రానున్న పర్వదినాలు, శుభకార్యాలను కూడా దృష్టిలో ఉంచుకుని కంచి పట్టు చీరలను కంచి సొసైటీ ధరలకే విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. అదేవిధంగా ధర్మవరం, ఉప్పాడ, ఆరణి పఠాని, పోచంపల్లి, పటోల, రాజ్‌కోట్, జైపూర్, కోల్‌కత, బెనారస్, ఫ్యాన్సీ, డిజైనర్ శారీస్, క్యాటలాగ్ శారీస్, మెన్స్ ఎత్నిక్‌వేర్, కిడ్స్‌వేర్‌ను వస్త్ర ప్రియులకు అందుబాటులో ఉం చినట్లు వివరించింది. ఇక హెచ్‌డిఎఫ్‌సి డెబిట్, క్రెడిట్ కార్డులపై ఇఎంఐ పద్ధతిలో కొనుగోలు సదుపాయాన్ని కలిపంచి, 5 వేల రూపాయల వరకూ తక్షణ డిస్కౌంట్‌ను కూడా ఇస్తున్నట్లు పేర్కొంది. ప్రధానంగా కేజీ సేల్స్ విష యంలో మహిళా లోకం నుండి వెల్లువెత్తుతున్న ఆదరాభిమానాలను దృష్టిలో ఉంచుకుని వైవిధ్యభరితమైన సరికొత్త స్టాక్‌ను ఆర్‌ఎస్ బ్రదర్స్ షోరూమ్‌లలో ప్రతీ రోజూ పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకువస్తునట్లు తెలియచేసింది.

## నిర్లక్ష్యం వీడి కరెంట్ కోతలను అరికట్టండి

**కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై10:** రాజధాని నగరం హైదరాబాద్‌లో కరెంట్ కోతలు విద్యుత్ నిర్వహణ లోపానికి నిదర్శనమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్‌తో సహా జిల్లాల్లో కరెంట్ కోతలు సర్వ సాధారణంగా మారాయని పేర్కొన్నారు. కరెంట్ కోతలను నివారించాలని విద్యుత్ అధికారులకు రోజు కొన్నివేల వినతులు వస్తున్నాయని, అయినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎప్పుడంటే అప్పుడు కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. విద్యుత్ సౌద పక్కనే ఉన్న ఆనంద్‌నగర్, మాసాబ్‌ట్యాంక్‌లో రాత్రి నుంచి ఉదయం వరకు కరెంట్ లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడితే పట్టించుకునే వారే కరువ య్యారని ఆరోపించారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి కరెంట్ కోతలను అరికట్టేం దుకు తగిన చర్యలుతీసుకోవాలని కోరుతున్నట్లు హరీష్‌రావు పేర్కొన్నారు. పాలమూరు జిల్లాలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతుండగా 10నిమిషాల తర్వాత కరెంట్ సరఫరా నిలిచిపో యిందని, దీంతో ఫ్యాన్‌లు, లైట్లు ఆఫ్ అయ్యాయని, ఫంక్షన్ హాల్‌లో ఉన్న జనరేటర్ సహాయంతో కార్యక్రమం కొనసాగిందన్నారు. సిఎం వెళ్లిపోయాక వి ద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, ఎక్కడా నిమిషం కూడా కరెంట్ పోవడం లేదని సిఎంచెప్పారని, కానీఆయనప్రసంగంలోనే కరెంట్ పోవడం గమనార్హమన్నారు.

## కెటిఆర్ అలా స్పందించడం రాజకీయం కాదు...లొంగుబాటు: బివి రాఘవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై10:** దేశమంతా అభివృద్ధి జరిగితే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి సీట్లు ఎందుకు తగ్గాయో ప్రధాని నరేంద్రమోడీ చెప్పాలని సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు ప్రశ్నించారు. రష్యా పర్యటనలో ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. పార్లమెంట్‌లో ఇష్యూ టు ఇష్యూను బట్టి వ్యవహరిస్తామని కెటిఆర్ అన్నారని రాఘవులు గుర్తు చేశారు. అలా స్పందించడం రాజకీయం కాదని, లొంగుబాటు అని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌కు మనుగడ ఉండాలంటే బిజెపికి వ్యతిరేకంగా రాజకీయ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇండియా కూటమి విచ్ఛిన్నం కాకుండా ముందుకు వెళ్లడంలో సిపిఎం చేసిన త్యాగం మరెవరూ చేయలేదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం, కాంగ్రెస్ సీట్లు సర్దుబాటు చేసుకున్నా కాంగ్రెస్‌కు చెందిన ఏ ఒక్క జాతీయ నాయకుడూ ప్రచారం నిర్వహించలేదన్నారు. ఓట్లు సీట్లు కాదు దేశాన్ని రక్షించుకోవడమే సిపిఎం లక్ష్యం. మతోన్మాదాన్ని తెలంగాణ ప్రజల మనసు నుంచి తీసివేసే బాధ్యత సిపిఎంపై ఉందన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందా? గద్దెనెక్కుదామని బిజెపి కాచుకూర్చున్నదన్నారు. ఆ పార్టీ కుట్రలను తిప్పికొట్టేందుకు లౌకికశక్తులనను సిఎం రేవంత్‌రెడ్డి ఏకం చేయాల్సి న అవసరం ఉందన్నారు.

## విషాహారం తింటే విద్యార్థుల ప్రాణాలకు గ్యారంటీ ఎవరు?: కెటిఆర్ ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై10:** మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలంటూ పలికి మొత్తానికి కాంగ్రెస్ వాళ్లు వచ్చారని...అలాగే వారు చెప్పినట్లుగా పెద్ద మార్పే తెచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఈ మేరకు కెటిఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. జెఎన్టీయు మెస్ చట్నీలో చిట్టెలుక' అనే వార్తా క్లిప్పింగ్‌ను ఆయన జోడిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో... ప్రభుత్వ హాస్టళ్లలో దుస్థితి... పురుగుల అన్నం..నీళ్ల చారు. ఈనాటి కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లలో ఇంకా అధ్వాన్న పరిస్థితి బల్లి పడిన టిఫిన్లు, చిట్టెలుకలు తిరిగే చట్నీలు అంటూ ఎద్దేవ చేశారు. మొన్న భువనగిరి సాంఘీక సంక్షేమ స్కూల్ లో కలుషిత ఆహారం తిన్న విద్యార్థి జీవితం విషాదంతమైందని, నిన్న కోమటిపల్లి హాస్టల్లో ఉప్మాలో బల్లి పడి 20 మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారని గుర్తు చేశారు. సుల్తాన్‌పూర్ జెఎన్టీయు హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో ఇక్కడి విద్యార్థులు బెంబేలెత్తారన్నారు. ఈ విషారం తింటే... విద్యార్థుల ప్రాణాలకు గ్యారంటీ ఎవరు? అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు భరోసా ఎక్కడ? అని ప్రశ్నించారు. కలుషితం ఆహారం వల్ల పిల్లలు ఆడుకోవాల్సి నవయస్సులో ఆసుపత్రుల పాలవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అస్తవ్యస్తంగా మారిన ప్రభుత్వ వ్యవస్థ వల్లే విద్యార్థులకు ఈ అవస్థ వచ్చిపడిందని, దీంతో వారికి ఆ అస్వస్థత అని పేర్కొన్నారు.

## సీనియర్ ఐఎఎస్ ప్రవీణ్ ప్రకాశ్ స్వచ్ఛంద పదవీ విరమణకు ఎపి ప్రభుత్వం ఆమోదం

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదాస్పద సీనియర్ ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ స్వచ్ఛంద పదవీ విరమణ కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నోటిఫికేషన్ జారీ చేశారు. వీఆర్ఎస్ సెప్టెంబరు 30 నుంచి అమల్లోకి వస్తుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఇంకా ఏడేళ్ల సర్వీసు ఉన్న ప్రవీణ్ ప్రకాష్ గత నెల 25న వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వైఎస్సార్సీ తో అంటకాగిన ఆయన్ను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని సూచిం చింది. వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేయడంలోనూ ప్రవీణ్ ప్రకాష్ వివాదం సృష్టించారు. వీఆర్ఎస్ దరఖాస్తులో సంతకం చేయకుండా డిజిటల్ సంతకం చేశారు. అది చెల్లదని ప్రభుత్వం చెప్ప డంతో మరోసారి దరఖాస్తు సమర్పించారు.

# ప్రతీ ఇంట్లో జరిగే కథ 'సారంగదరియా'

హీరో నవీన్ చంద్ర

రాజా రవీంద్ర ప్రధానపాత్రల్లో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతి రావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాను జులై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. హీరో నిఖిల్ రిలీజ్ చేసిన ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది. ఈకార్యక్రమానికి హీరో నవీన్ చంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి బిగ్‌టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. ఈ ఈవెంట్‌లో.. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, 'సారంగదరియా జులై 12న రాబోతోంది. మంచి థియేటర్లు దొరికాయని చెబుతున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లిసినిమాను చూడండి. రాజా రవీంద్ర నాకు ఫ్యామిలీ వంటి వారు. ఎన్నో యేళ్ల నుంచి ఇండస్ట్రీలో ఉంటూ, మా లాంటి కొత్త యాక్టర్లకు సపోర్ట్, గైడెన్స్ ఇస్తూ ఎంకరేజ్ చేస్తుంటారు అని అన్నారు. నటుడు రాజా రవీంద్ర మాట్లాడుతూ, 'మా ఈవెంట్‌కు అడగ్గానే వచ్చిన నవీన్ చంద్రకి థాంక్స్. మహేష్ ఈ చిత్రానికి మేనేజర్‌గా పని చేశాడు. మా డైరెక్టర్ సినిమా గురించి ట్రైలర్‌లోనే మొత్తం చెప్పేశాడు అని అన్నారు. నిర్మాత శరత్ చంద్ర చల్లపల్లి మాట్లాడుతూ, మా డైరెక్టర్ పండు వచ్చాకే ఈ సినిమా టీం ఫాం అయింది. ఈ చిత్రానికి మహేష్ చాలా కష్టపడ్డాడు. మా మ్యూజిక్ డైరెక్టర్ ఎపి చాలా మంచి సంగీతాన్ని ఇచ్చారు. మా చిత్రం జులై 12న రాబోతోంది అన్నారు. దర్శకుడు పండు మాట్లాడుతూ, మా సినిమా ఈవెంట్‌కు గెస్టుగా వచ్చిన నవీన్ చంద్రకి థాంక్స్ అన్నారు. ఈ కథను చెప్పినప్పుడు సహజంగా ఎవ్వరూ ఒప్పుకోరు. కానీ మా సాయిజా ప్రొడక్షన్స్ అధినేత శరత్ వెంటనే ఒప్పుకున్నారు అన్నారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఈసినిమాను చూశాను. నాకు చాలా నచ్చింది. అందుకే రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమాను రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చాను అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎబెనెజర్ పాల్ మాట్లాడుతూ, మా దర్శకుడు పండు చాలా సున్నితమైన మనస్తత్వం కలవాడు. ప్రతీ ట్యూన్ ఎంతో చర్చించి ఫైన్ చేసే వాళ్లం అని అన్నారు. నటుడు మోయిన్ మాట్లాడుతూ, మా లాంటి కొత్త వారిని నమ్మి ఇంత బాగా నిర్మించిన నిర్మాత శరత్ గారికి థాంక్స్ అన్నారు. నటుడు మోహిత్ మాట్లాడుతూ, ఈ చిత్రంలో నేనుసాయి అనేపాత్రను పోషించానుఅన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత మహేష్ మాట్లాడుతూ, నాకు ఈ చిత్రంలో పండు మంచి పాత్రను ఇచ్చారు అన్నారు. నటి యశస్విని మాట్లాడుతూ, మా లాంటి చిన్న చిత్రాలను సపోర్ట్ చేసేందుకు వచ్చిన నవీన్ చంద్రకి థాంక్స్ అన్నారు.



# ఆగస్టు 2న 'ఆపరేషన్ రావణ్'

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా ఆపరేషన్ రావణ్. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఆపరేషన్ రావణ్ సినిమా ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ వస్తోంది. ఈసినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీపాల్ మాట్లాడుతూ, ఆపరేషన్ రావన్ సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేయడం హ్యాపీగా ఉంది అన్నారు. లిరిసిస్ట్ పూర్ణాచారి మాట్లాడుతూ, మా ఆపరేషన్ రావణ్ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన హీరో విశ్వక్ సేన్‌కి థ్యాంక్స్. హీరో రక్షిత్ గారు ఈ మూవీలో బాగా పర్ఫామ్ చేశారుఅన్నారు. హీరోయిన్ సంగీర్త విపిన్ మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్ ట్రైలర్ మీకు నచ్చిందని ఆశిస్తున్నా. ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శకుడు వెంకట సత్యకి థాంక్స్ అన్నారు. కమెడియన్ రాకెట్ రాఘవ మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్ మూవీలో మీకు మంచి వినోదాన్ని అందించబోతున్నా. ఈ సినిమాలో నాది జర్నలిస్ట్ క్యారెక్టర్ అన్నారు. రైటర్ లక్ష్మీ లోహిత్ మాట్లాడుతూ, మతి ఎంతో గతి అంతే అనే సూక్తి ఉంది. మన ఆలోచనలు ఎలా ఉంటాయో జీవితం అలాగే ఉంటుంది. ఈ లైన్‌తో మా డైరెక్టర్ వెంకట సత్య ఆపరేషన్ రావణ్ సినిమాను రూపొందించారు అన్నారు. లిరిసిస్ట్ ప్రణవం మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్‌లో పాటలు రాసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వెంకట సత్యకి థాంక్స్. పూర్ణాచారి ఒక పాట రాస్తే మిగతా సాంగ్స్ నేను రాశాను అన్నారు. ఎడిటర్ సత్య మాట్లాడుతూ, మీ ఆలోచనలే మీ శత్రువులు అనే ట్యాగ్ లైన్‌తో ఆపరేషన్ రావణ్ సినిమాను రూపొందించారు అన్నారు. డైరెక్టర్ వెంకటసత్య మాట్లాడుతూ, మా ఆపరేషన్ రావణ్ ట్రైలర్ లాంచ్‌కు మీరో విశ్వక్ రావడం సంతోషంగా ఉందన్నారు. హీరో రక్షిత్ అట్లూరి మాట్లాడుతూ, ఆపరేషన్ రావణ్ ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన విశ్వక్‌కి థాంక్స్ అన్నారు. హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ, ఆపరేషన్‌రావణ్ సినిమా ట్రైలర్ ప్రామిసింగ్‌గా ఉందన్నారు.



# 'మెర్జ్' సినిమా పూజ షురూ

లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 03 రాజు గుడిగుంట్ల నిర్మాణంలో నూతన దర్శకుడు బి.విక్రమ్ ప్రసాద్ దర్శకత్వం 'మెర్జ్' అనే చిత్రం 10.7.2024న హైదరాబాద్‌లోని శ్రీ భద్రకాళి పీఠంలో డా.సింధు మాతాజీ ఆశీస్సులతో ఘనంగా ప్రారంభం జరుపుకుంది. ఈ చిత్రంలో జబర్దస్త్ రాము, అంబటి శ్రీను, శక్తిచైతన్య, పెరికలు మాధురి, హరి తేజ, చంటి, దిలీప్, బాలరాజు, తదితరులు తారాగణం నటించనున్నారు. పూజ అనంతరం రాజు గుడిగుంట్ల మీడియాతో మాట్లాడుతూ, ఈ చిత్రం మొదటి షెడ్యూల్ ఈ నెల 15న విజయవాడలో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. నూతన దర్శకుడు విక్రమ్ ప్రసాద్ ఈ చిత్రం సైన్స్‌ఫిక్షన్ తరహాలో రొటీన్ కథకు భిన్నంగా ఉండబోతుంది అని తెలిపారు.




# బ్లాక్ బస్టర్ మూవీ 'పొలిమేర 3'

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ హారర్ థ్రిల్లర్ 'పొలిమేర 3' అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ చిత్రానికి అనిల్ విశ్వనాథ్ దర్శత్వం వహించనున్నారు. నిర్మాత భోగేంద్ర గుప్తాతో కలిసి వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి పొలిమేర 3 నిర్మించనున్నారు. పొలిమేర 3 అనౌన్స్‌మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన విడియో ఆసక్తి కలిగిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ పూర్తియింది. ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. పొలిమేర 3లో సత్యం రాజేష్, బాలాదిత్య, కామాక్షి భాస్కర్ల, గెటప్ శ్రీను, రవి వర్మ, రాకేందు మౌళి, చిత్రం శ్రీను, సాహిత్య దాసరి ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.



# మీనాక్షి చౌదరి నయా లుక్



# 'బృంద' టీజర్ విడుదల

అంతా ముగిసి పోయిందను కున్న సమయంలో వెలుగు రేఖలా కనిపించింది ఆమె ఉనికి. అదెలా సాధ్య మైందో తెలుసుకోవాలంటే, చెడు మీద మంచి సాధించిన విజయాన్ని ఆస్వాదించాలంటే మీరు సిద్ధం కావాల్సిందే. సోనీ లివ్‌లో ఆగస్టు 2న బృంద వెబ్‌సిరీస్ విడుదల కానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలి, హిందీలో ఈ సిరీస్ విడుదల కానుంది. సిరీస్ రచయిత, దర్శకుడు సూర్య మనోజ్ వంగాల మాట్లాడుతూ, సోనీ లివ్ ద్వారా ప్యాన్ ఇండియా ఆడియన్స్‌ని బృంద సిరీస్‌తో పలకరించడానికి నాకు థ్రిల్‌గా ఉంది. బృంద ఆద్యంతం సస్పెన్స్‌తో సాగుతుంది. కథానుగుణంగా బృంద పాత్రలో అత్యద్భుతమైన లేయర్స్‌ని జనాలు విట్‌నెట్ చేస్తారు. త్రిషతో పనిచేయడం చాలా ఆనందంగా అనిపించింది. ఇప్పటి వరకూ ఈ జోనర్‌లో వచ్చిన సినిమాలకు సరికొత్త నిర్వచనం చెప్పేలా ఉంటుంది అని అన్నారు. సూర్య మనోజ్ వంగాలా గ్రిప్పింగ్‌గా రాసి, అద్భుతంగా డైరెక్ట్ చేసిన సిరీస్ బృంద. టాలెంటెడ్ సౌత్ క్వీన్ త్రిష కృష్ణన్ ఈ సిరీస్‌తోనే ఒటిటి ఎంట్రీ ఇస్తున్నారు. దినేష్ కె బాబు సినిమాటోగ్రఫీ ఈ సిరీస్‌కి హైలైట్ కానుంది అన్నారు. ఇంద్రజిత్ సుకుమారన్, జయప్రకాష్, ఆమని, రవీంద్ర విజయ్, ఆనంద్ సామి, రాకేందు మౌళితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు ఈ సిరీస్‌లో కీలక పాత్ర్లో నటించారు. డ్రామా, క్రైమ్, మిస్టరీ అంశాలతో చూసినంత సేపూ ఒళ్లు గగుర్పొడిచేలా సాగుతుంది బృంద సిరీస్.



# వివిఎన్ ఆదిత్య రూపకల్పనలో 'డల్లాస్'

విఎన్ ఆదిత్య తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని దర్శకుడు. మనసంతా నువ్వే, శ్రీరామ్, నేనున్నాను వంటి సూపర్ హిట్ చిత్రాలతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన డైరెక్షన్‌లో సినిమా వస్తుందంటే, మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీ, లేదంటే కమర్షియల్ హంగులతో ఉన్న సందేశాత్మక చిత్రం అని ప్రేక్షకులు భావిస్తూ ఉంటారు. ఈ క్రమంలో విఎన్ ఆదిత్య సినిమాలకు సంబంధించి మరో కొత్త అప్‌డేట్ వచ్చేసింది. త్వరలోనే విఎన్ ఆదిత్య దర్శకత్వంలో మరో కొత్త సినిమా రాబోతుంది. ఒఎంజి ప్రొడక్షన్ హౌస్ అనే కొత్త నిర్మాణ సంస్థలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మాతగా విఎన్ ఆదిత్య డైరెక్షన్‌లో కొత్త సినిమా రాబోతు న్నట్లు చిత్ర బృందం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు మాత్రమే కాకుండా, విదేశీయులు అనగా అమెరికన్స్, స్పానిషన పీపుల్, ఆఫ్రికన్స్, యూరోపియన్స్, ఏషియన్స్, ఇండియన్స్ మరీ ముఖ్యంగా తమిళ్, కన్నడ, తెలుగు వారు భారీ సంఖ్యలో ఈ సినిమాలో నటించేం దుకు ఆసక్తి చూపుతూ అడిషన్స్‌లో పాల్గొన్నారు. దీనిపై దర్శకుడు విఎన్ ఆదిత్య తన హర్షం వ్యక్తం చేశారు. ఇక విఎన్ ఆదిత్య దర్శకత్వంలో మరో కొత్త సినిమా రాబోతుందని తెలియడంతో ఆయన అభిమానులు మాత్రమే కాకుండా మూవీ లవర్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీస్‌కు కెరాఫ్ అడ్రెస్ అయిన విఎన్ ఆదిత్య డైరెక్షన్‌లో సినిమా అంటే కచ్చితంగా సున్నితమైన భావోద్వేగాలకు పెద్దపీట వేస్తారని ప్రేక్షకులు నమ్ముతున్నారు. దేశం కాని దేశంలో ఓ తెలుగు సినిమా ఆడిషన్‌కి ఇంతటి రెస్పాండ్ రావడానికి కూడా ఇదేకారణం. ఈ కార్యక్రమం ఇంత విజయవంతంగా జరగడానికి సహకరించిన డల్లాస్ మూవీ బఫ్స్ వాట్సప్ గ్రూప్‌కి, డాలస్ ప్రొడ్యూసర్స్ వాట్సప్ గ్రూప్‌కి, ఫేస్‌బుక్ పేజెస్ ఎడ్మిన్స్‌కి, శ్రీమరి సజిత నాయుడు తిరుమల శెట్టికి, రష్మికి, వరుణ్‌కి, జీషన్‌కి, శ్యామ్ కత్రు, కమల్ నందికొండ, వరుణ్, కార్తీక్ అనిపిండి, డా.ఇస్మైల్‌కి, శ్రీనివాస్ కల్లూరి, గోవర్ధన్, కిషన్‌కి, లాకింటా హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ స్టాఫ్‌కి, మీడియా ఇన్‌ఛార్జ్ మమతా కాసంకి, తన వ్యాఖ్యానంతో అందరినీ అలరించిన కుమారి సంహిత అనిపిండికి, నిర్మాతలు, డా.మీనాక్షి అనిపిండి, శ్రీ శాస్త్రి అనిపిండి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.




# ఈ నెల 19న 'పేక మేడలు' ట్రైలర్ లాంచ్

పేక మేడలు మూవీతో తొలిసారిగా తెలుగులో హీరోగా పరిచయమవుతున్న వినోద్ కిషన్ గతంలో నా పేరు శివ, అంధగారం, గ్యాంగ్స్ ఆఫన గోదావరి సినిమాల్లో నటించారు. అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్‌నస ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ఫస్ట్ సాంగ్, సెకండ్ సాంగ్‌కు అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నీలగిరి మాట్లాడుతూ, మీడియా ప్రముఖుల ద్వారా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరి జీవితంలో జరిగే సంఘటనలకి దగ్గరగా ఈ సినిమాను చూపిస్తున్నాం. ఫ్యామిలీలో ఉండే ఎమోషన్స్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్‌ని కూడా ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. ఈ నెల 19న ఈ సినిమా రిలీజ్ చేస్తున్నాం. మీడియా, ప్రేక్షకుల సపోర్ట్ మా సినిమాపై ఉండాలని, సినిమా మంచి సక్సెక్స్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. నిర్మాత రాకేష్ వర్రే మాట్లాడుతూ, నా సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేసినప్పటి నుంచి సపోర్ట్ ఇస్తున్న మీడియా వారికి కృతజ్ఞతలు. వినూత్న రీతిలో క్యూఆర్ స్కాన్‌తో ప్రమోషన్ స్టార్ట్ చేసాం అది పెద్ద సక్సెస్ అయింది. ఇంకా సినిమా రిలీజ్ వరకు ఇలా వినూత్నంగా ప్రమోషన్స్ చేస్తూనే ఉంటాం. ఇది ఒక కామెడీ సినిమా మాత్రమే కాదు ఇందులో ఆడవారు మగవారికి ఇసునతన్న సపోర్ట్ గురించి ఒక కోర్ పాయింట్‌తో మంచి కాన్సెప్ట్ సినిమాని తీశాం. ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఎమోషనల్‌గా కూడా ఉంటుంది. ఈ సినిమా 19న విడుదల చేస్తున్నామన్నారు. హీరోయిన్ అనుష కృష్ణ మాట్లాడుతూ, మల్లి సపోర్ట్ చేయడానికి వచ్చిన మీడియా వారికి కృతజ్ఞతలు. మీ చేతుల మీదుగా ఈ ట్రైలర్ లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు మా సినిమాని ఆదరించి మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్నాను అన్నారు. మీరో వినోద్ కిషన్ మాట్లాడుతూ, తెలుగులో మీరోగా ఇది నా మొదటి సినిమా. నన్ను సెలెక్ట్ చేసుకున్న నా డైరెక్టర్ నీలగిరికి, ప్రొడ్యూసర్ రాకేష్ వర్రేకి కృతజ్ఞతలు అన్నారు. నటీనటులు: వినోద్ కిషన్, అనూషకృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగి రాజ్, అనూష నూతల, గణేషన తిప్పరాజు, నరేన్ యాదవ్. టెక్నీషియన్స్: నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్. నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఒపి: హరిచరణ్ కె.




# 'మట్కా' హ్యూజ్ ఫైట్ సీక్వెన్స్ షూటింగ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన అప్ కమింగ్ పాన్-ఇండియన్ మూవీ 'మట్కా'తో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నారు. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ విజయేందర్ రెడ్డి తీగల, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ రజనీ తాళ్లూరితో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. సినిమా కోసం నిర్మించిన మ్యాసివ్ సెట్‌లో ప్రస్తుతం ఓ భారీ ఫైట్ సీక్వెన్స్‌ని షూట్ చేస్తున్నారు. వెర్సటైల్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకునే వరుణ్ తేజ్ 'మట్కా'లో మునుపెన్నడూ చేయని డిఫరెంట్ క్యారెక్టర్ చేస్తున్నారు. దేశాన్ని కదిలించిన యధార్థ సంఘటనల ఆధారంగా దర్శకుడు కరుణ కుమార్ మ్యాసివ్ స్క్రిప్ట్‌ను రూపొందించారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటి నోరా ఫతేహి కీలక పాత్రలో కనిపించనుంది. మట్కాకి సినిమాటోగ్రఫి ఎ.కిషోర్ కుమార్ అందిస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎడిటింగ్‌ను కార్తీక శ్రీనివాస్ ఆర్ హ్యాండిల్ చేస్తున్నారు. టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్, వింటేజ్ వైజాగ్ రిక్రియేషన్ హైలైట్‌లుగా ఉంటూ వరుణ్ తేజ్ కెరీర్‌లో మట్కా ఒక స్టోన్ మూవీ కాబోతోంది. విభిన్నమైన చిత్రాలూ చూస్తూ తన కంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న డైరెక్టర్ కరుణ కుమార్ ఈ సినిమాని చాలా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తూ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో మట్కా ఓ మెమరబుల్ మూవీగా ఉండబోతోంది. నటీనటులు: వరుణ్ తేజ్, నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి.రవి శంకర్ తదితరులు.



# జులై 26న 'కేస్ నం.15'

అజయ్, రవిప్రకాశ్, హర్షిణి, మాండవియా సెజల్, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'కేస్ నం. 15'. బీజీ వెంచర్స్ పతాకంపై స్వీయ దర్శకత్వంలో తడకల వంకర్ రాజేశ్ రూపొందించిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా తడకల వంకర్ రాజేశ్ మాట్లాడుతూ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించిన చిత్రం ఇది. బలమైన కథాంశంతో తెరకెక్కించిన ఈ చిత్రంలోని సన్నివేశాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి. అజయ్‌కి మంచి పేరు వస్తుంది. రవి ప్రకాష్ ఓ డిఫరెంట్ పోలీస్ ఆఫీసర్ పాత్ర చేశారు. ఈ చిత్రానికి జాన్ మంచి సంగీతం ఇచ్చారు. సినిమాలో ఉన్న ఒకే ఒక్క పాటకు మంచి స్పందన లభించింది. ఆనం వెంకట్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ ఇచ్చారు. ఎక్కడా రాజీపడకుండా నిర్మించిన ఈ చిత్రం ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చే విధంగా ఉంటుంది. నా అభివృద్ధికి అండగా నిలబడిన సి.కల్యాణ్ గారికి ధన్యవాదాలు అన్నారు. ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: రాజేశ్ తడకల, సంగీతం: జాన్, పాటలు: బాలకృష్ణ, కెమెరా: ఆనం వెంకట్, ఎడిటింగ్: ఆర్‌కె స్వామి, ఆర్ట్:మధు రెబ్బా.



# 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా..



చాందిని

'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా

**కాఫీ పరిమళం.. ఆ ఘుమఘుమల గురించి తెలిసిందే! ఇంకా కొత్తగా ఏం తెలుసుకుంటాం అంటారా? కాఫీ అనే సబ్జెక్ట్ సముద్రమంత! దాని గురించి ఎంత తెలుసుకున్నా తక్కువే అంటారు 'స్పెషాలిటీ కాఫీ'ల తయారీలో క్యూ గ్రేడర్‌గా రాణిస్తున్న శ్రీరాజాకలిదిండి చాందిని. ఆ కాఫీ గూర్చి తెలుసుకుందాం..**

నా స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్లూరు. నాన్న చంద్రశేఖర్‌రాజు, వ్యవసాయం చేసేవారు. వ్యాపారవేత్త కూడా. అమ్మ లత గృహిణి. చిన్నప్పట్నుంచీ ఏదైనా కొత్తగా ప్రయత్నించు అనేవారు అమ్మానాన్నలు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ చేశాక పుణెలో రెండేళ్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశా. పెళ్లైన తర్వాత ఎంబిఏ చేయడం కోసం యుకె వెళ్లాను. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్ నుంచి న్యూవెంచర్ క్రియేషన్‌లో ఎంబిఏ చేశా. కొన్ని క్లాసులు సుదీర్ఘంగా సాగేవి. అలాంటప్పుడు బోర్ కొట్టకుండా మా కాలేజీ ముందుండే ఓ కేఫేకి వెళ్లేదాన్ని. అక్కడ కాఫీ రుచి చాలా ప్రత్యేకంగా ఉండేది. ఆరాతీస్తే అవి స్పెషాలిటీ కాఫీలన్నారు. అంతవరకూ నేను తాగిన ఆర్టిఫిషియల్ ఫ్లేవర్డ్ రుచులకూ, వీటికీ చాలా తేడా ఉంది. ఇవి ఎందుకింత ప్రత్యేకం అని రిసెర్చ్ మొదలుపెట్టా. ది బెస్ట్ కాఫీని నిర్ణయించడంలో 100 పాయింట్లు ఉన్నాయనుకుంటే.. ఈ స్పెషాలిటీ వాటికి 80 కంటే ఎక్కువ పాయింట్లు ఇస్తారు క్యూగ్రేడర్లు. కాఫీ పరిమళం, రుచిని నిర్ణయించే నిపుణులచే క్యూగ్రేడర్లు అంటారు. వైన్, టి రుచులని నిర్ణయించేందుకు సమోలియర్స్ అని ఎలా ఉంటారో, అలా ఈ కాఫీ రుచి కోసం క్యూ గ్రేడర్స్ ఉంటారు. ఇందుకు ప్రత్యేకంగా లైసెన్స్ కూడా ఉంటుంది. ఈ స్పెషాలిటీ వాటిల్లో ఎక్కడా కృత్రిమ రుచులు, చికోరి వంటి వాటిని కలపరు. కాఫీ గింజల ఎంపిక, వివిధ ప్రక్రియల్లో రోస్ట్ చేయడంలోనే ఆ రుచంతా దాగి ఉంటుంది. ముఖ్యంగా ఎత్తైన ప్రదేశాల్లో పండించిన గింజలని మాత్రమే ఇందుకు వాడతారు. మనదేశంలో చిక్‌మగళూరు, కూర్గ్, తమిళనాడు వంటి ప్రాంతాల్లో పండించిన అరాబికా గింజలని ఇందుకు ఎంచుకుంటారు.

బ్రెజిల్, ఇటలీ, లండన్ వంటిచోట్ల తిరిగి నిపుణులని కలిసి ఈ కాఫీల తయారీలో మెలకువలు నేర్చుకున్నా. కొవిడ్ సమయంలో ఇండియాలోనే ఉన్నా. అప్పుడేం చేయాలో తోచేది కాదు. ఆ సమయంలో ఒక కేజీ సామర్థ్యం ఉండేరోస్టింగ్ మెషీన్ కొనుక్కొని సొంతంగా ప్రయోగాలు చేశా. కొంతమంది ఎస్టేట్ యజమానులని కలిసి వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తరవాత.. చుట్టుపక్కల కెఫేలకు వాళ్లు కోరిన రుచుల్లో కాఫీ పొడిని సరఫరా చేయడం మొదలుపెట్టాను. సాధారణంగా నాలా ఇండిపెండెంట్ రోస్టర్‌లు చాలా తక్కువగా ఉంటారు. పెద్ద పెద్ద రెస్టరంట్లూ, సంస్థల్లో అక్కడే మెషీన్లు పెట్టి రోస్ట్ చేస్తూ ఉంటారు. నాకు మాత్రం సొంతంగా పెట్టుకుని రాణించాలనిపించింది. అలా 'ఫస్ట్ క్రాక్ స్పెషాలిటీ రోస్టర్స్' సంస్థను స్థాపించా. కాస్త అనుభవం వచ్చాక.. ఇటలీలోని ఫ్లోరెన్స్‌కి వెళ్లి అక్కడి కాఫీ కోర్సులు నేర్పించే ఎస్‌ప్రెసో అకాడమీ నుంచి ప్రొఫెషనల్ రోస్టర్‌గా సర్టిఫికెట్ అందుకున్నా. ఆ సమయంలో మా పాప చిన్నది. తనని మా అమ్మ దగ్గర వదిలి ఈ పరీక్షలకు హాజరయ్యా. ఆ తరవాత కాఫీ గింజల ఎంపిక కోసం ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా గ్రేడింగ్ చేసుకొనేందుకు వీలుగా క్యూ గ్రేడర్‌గా మారాలనుకున్నా. ఇందుకూ శిక్షణ తీసుకున్నా. పరిమళం, రుచి, ఆకారం ఆధారంగా కాఫీ గింజలని ఎంచుకోవడం నేర్పిస్తారు. ఇక కాఫీ రుచి నిర్ణయించడానికి కప్పింగ్ చేయడం అంటారు.



ప్రపంచ వ్యాప్తంగా దొరికే కాఫీ పొడులని సబ్‌స్క్రైబ్ చేసుకుని వాటి రుచి చూసేదాన్ని. ఆ సమయంలో గీషా వంటి ఎన్నో ఖరీదైన కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు కాఫీల గురించి తెలిసింది. కాఫీల్లో వాడే నాణ్యమైన గింజల కోసం దేశమంతా తిరిగాను. ఇప్పుడు చిక్‌మగళూరు రైతులతో కలిసి ఈ గింజల్ని సేకరిస్తున్నా. దేశవ్యాప్తంగా 60 మంది క్యూ గ్రేడర్స్ ఉంటే అందులో నేనొక్కదాన్ని. ప్రస్తుతం ఐదుకేజీల ప్రొబాట్ రోస్టర్‌తో.. ఎస్‌ప్రెసో, సింగిల్ ఎస్టేట్ పోరోవర్స్, కోల్డ్ బ్రూ బ్లెండ్స్ కాఫీలకు అవసరం అయిన కాఫీ పొడులని కెఫేలు, రెస్టరంట్లకు అందిస్తున్నా. స్పెషాలిటీ కాఫీ రంగంలో మార్దైన ముద్ర ఉంది. త్వరలో ఈకామర్స్‌లోకి వచ్చి రిటైలర్స్‌కీ చేరువ్వాలనేది నా లక్ష్యం. ❑

# పెద్దమ్మాయికి బాధ్యత ఎక్కువ..



**చిన్నదానికి దెబ్బ తగిలింది, కూడా ఉన్నావుగా.. చూసుకోలేదా.. అంటూ ఇంట్లో పెద్ద పిల్లలను అజమాయిషీ చేస్తారంతా. తీరా చెల్లెలికన్నా పెద్దమ్మాయిది రెండేళ్లు ఎక్కువ ఉంటుంది. అయినా చిన్నవాళ్ల బాధ్యత పెద్దవాళ్లదే అంటారంతా. దీంతోపాటు పుట్టిన క్రమం పిల్లల వ్యక్తిత్వాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుందంటున్నాయి పలు పరిశోధనలు.**

సంతానంలో పిల్లలు పుట్టే క్రమం వారి స్వభావం, ప్రవర్తనను ప్రభావితం చేస్తాయంటున్నాయి అధ్యయనాలు. అందరికన్నా పెద్దవాళ్లు కుటుంబంలో బాధ్యతగా, నాయకత్వ స్థానంలో ఉంటాయి. తల్లి దండ్రుల ఏకాగ్రత, అడిగిందల్లా పొందడం వంటివన్నీ ముందుగా వీరికే దక్కుతాయి. దీంతో అందరి ప్రేమ దక్కి తాము కూడా స్నేహభావంతో ఉంటారు. తన తర్వాత పుట్టిన పిల్లల బాధ్యత రావడంతో బాధ్యతాయుతంగా మారతారు. తమ్ముడు అల్లరి చేస్తే తప్పు అని చెప్పాలి కదా అనే తల్లిదండ్రుల మాటలతో తనకన్నా చిన్న వారికి తాను రోల్‌మోడల్‌గా ఉండాలనే వ్యక్తిత్వం వస్తుంది.

**మధ్యవాళ్లు..**

తనకన్నా పెద్దవాళ్లు, చిన్నవాళ్లకు మధ్య సతమతుల్యంగా ఉంటారు. తమకంటూఐ గుర్తింపు పొందడానికి కృషి చేస్తూ, నైపుణ్యాలను పెంచుకుంటారు. తమకన్నా పెద్దవారికి, చిన్నవారికి సహకారానినన అందిస్తూ, వాళ్ల మధ్య వచ్చే విభేదాలకు మధ్యవర్తిత్వం వహిస్తారు. ఇక, చివరి పిల్లలు పుట్టే సమయానికి తల్లిదండ్రులకు పెంపకంలో అనుభవం వస్తుంది. ఒత్తిడికి గురికాకుండా పెంచడంవల్ల ఈ పిల్లల్లో ఆందోళన ఉండదట. అందరి ప్రేమ పొంది గారంగా పెరుగుతారు. నిర్లక్ష్యం వైఖరి వస్తుంది. నియమాలు, నిబంధనలు సడలి సాహసోపేతంగా ఉంటారు.

**ఒకే ఒక్కరైతే...** తల్లిదండ్రుల నుంచి ఎక్కువ ప్రేమ దొరుకుతుంది. పోటీ లేకుండా పెరుగుతారు. మనసుకు నచ్చింది చేస్తారు. అమ్మానాన్నతో ఎక్కువ గడుపుతారు. అయితే అనుకున్నది అందకపోతే తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ఉన్నతవిద్యను అభ్యసించడంలో, సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంలో ముందుంటారట. పిల్లల వరుసక్రమం ప్రకారం కాకుండా, ప్రతి సంతానం వ్యక్తిగత జలాలను పెంపొందించేలా తల్లిదండ్రులు మద్దతు అందించగలిగితే వాళ్ల వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో మలచొచ్చు అంటున్నారు నిపుణులు. ❑

# చిన్నారుల మ్యాచింగ్ రెయిన్‌కోట్స్















'వానావానా వల్లప్పా. వాటిట తిరుగు చెల్లప్పా' అంటూ చినుకుల్లో తడుస్తూ.. చిన్నారుల తెగ సంబరపడిపోయే వర్షాకాలం. ఈ సందడితోపాటు పిల్లల్లో ఉత్సాహం నింపడం కోసం రకరకాలుగా వస్తున్న రెయిన్‌కోట్స్ ఇవి. అవేంటో తెలుగుసుకుందాం.

ఒంటినంతా కప్పే మోడల్ మానరతమే కాకుండా రెయిన్‌కోట్ ఇప్పుడు డైనోసార్, ఫైర్‌ఫైటర్ డిజైన్లలో సూట్, గౌను, బ్లేజర్, కాలర్ షర్ట్, పోంఛో, హుడెడ్ జాకెట్ అంటూ, సరికొత్త డిజైన్లలో చిన్నారులను ఆకర్షిసునతన్నాయి. సాధారణ దుస్తుల్లాగే అనిపిస్తూ, పిల్లలను వర్షను చినుకుల్లో తడవకుండా రక్షిస్తాయి. లోపలి దుస్తను పొడిగానూ ఎంచుతాయి. .జత కడుతున్నాయి... చెక్స్ పూల డిజైన్లు పరచుకున్న రెయిన్‌కోట్‌కు మ్యాచింగ్‌గా గొడుగు, బూట్లు కూడా వస్తున్నా

చిన్నారుల మనసుకు నచ్చే కార్టూన్లు, జంతువుల బొమ్మల ప్రింట్స్‌తో రెయిన్‌కోట్, గొడుగు మరింత ఆకర్షణీయంగా ఉంటున్నాయి. అలాగే సాధారణ వర్షాకాలం బూట్లులాంటివి మాత్రమే కాకుండా, నచ్చిన బూట్లకు కవర్స్‌లా తొడుక్కునేలా సౌకరనయంగా జిప్స్‌తో ఉండే కవర్లూ.. వస్తున్నాయి. దీంతో ఖరీదైన బూట్లు పాడవకుండా ఉంటాయి. అంతేకాదు మోకాళ్లపై వరకు వచ్చే ప్లాస్టిక్ సాకునసలాంటివి మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. పలు డిజైన్ల పింట్‌తో వస్తున్న ఇవి ప్యాంటును తడవనివ్వకుండా ఉంచగలవు. ఈ సౌకర్యాలన్నీపిల్లలను వర్షాకాలంలోనూ సరదాగా గడిపేలా చేస్తాయి. ❑



# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏరోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి.



ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు, మందంగా ఉంటాయి. సీల్ వేసినట్లుగా ఉండి. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచుల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు, డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. ❑

.జీల కర్రను దోరగా వేయించి మెత్తగా చూర్ణంచేసి 2 గ్రాముల మోతాదుతో కొద్దిగా నెయ్యికలిపి రోజూ రెండుసార్లు సేవిస్తే బాలింతలకు పాలు వృద్ధి చెందుతాయి. ❑

**చెలి చిట్కా**

# విడాకులు తీసుకుంటే తప్పు లేదు..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ సాధించిన మా అమ్మాయి పెళ్లి విషయంలో ఫెయిల్ అయ్యింది. చిన్నప్పటి నుంచి చాలా చురుగ్గా ఉండేది. ఇప్పుడు బతుకుమీద విరక్తితో జీవశ్చవంలా ఉంది. ఎంఎస్సీ కెమిస్ట్రీలో యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచింది. పిహెచ్‌డి చేయాలనుకుంటున్న దశలో ఒక పెద్ద కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఇంతలో మా దూరపు బంధువుల అబ్బాయి వివరాలు తెలిసాయి. అతను కూడ చదువులో మంచి ర్యాంకులు సాధించారు. ఎంటెక్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా ఉన్నారు. అబ్బాయి చాలా సౌమ్యుడు, ఎవరితోను ఎక్కువ మాట్లాడరు అని చెప్పారు. తన పనిఏదో తాను చేసుకుని పోతాడు తప్ప ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోరు అని అన్నారు. పైగా అమ్మాయి నచ్చినందున కట్నం కూడ అవసరం లేదన్నారు. పెళ్లి కూడా తామే చేసుకుంటామని అన్నారు. అన్ని విధాలా బాగున్నందున పెళ్లి చేశాము. ఇద్దరు బెంగుళూరులోనే కాపురం పెట్టారు. ఏడాదికంతా ఒక పాపకూడ పుట్టింది. అయితే ప్రసవించిన తరువాత నుంచి ఇద్దరి మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. మా అల్లుడి ప్రవర్తనలో చాల మార్పు కనిపిస్తోంది. భార్యపై లేని పోని అనుమానాలు వ్యక్తం చేయడం ప్రారంభించాడు. ఎప్పుడూ తన గదికే పరిమితం అయ్యారు. తాను చేస్తున్న ఉద్యోగం కూడ మానేశారు. దీంతో మా అమ్మాయికి అనుమానం వచ్చి ఆరాతీస్తే అతను దాదాపు పదేళ్ల నుంచి స్కిజోఫ్రెనియా అనే మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని తెలిసింది. సమస్య ఒక మోస్తరుగా ఉన్నందున మందులు వాడుతూ నియంత్రణలో ఉంచుకున్నారు. పెళ్లయిన తరువాత మందులు వాడితే విషయం బయట పడుతుందన్న భావంతో మానేశారు. అప్పుడప్పుడు అతని ప్రవర్తనలో తేడా కనిపించినప్పటికి వ్యక్తిత్వం, పని ఒత్తిడి అని భావించి సరి పెట్టుకున్నది. ఏడాది పాటు మందులు వాడక పోవడం వల్ల రుగ్మత తీవ్రరూపం దాల్చింది. ఈ దశలో మా అమ్మాయి అత్త,మామలను నిలదీసింది. వారు అడ్డదిడ్డంగా వాదించి మా అమ్మాయి వల్లనే అతనికి రుగ్మత ముదిరిందని నిందలు మోపారు. పోతే పోనీయని మా అమ్మాయి సర్దుకుని డాక్టరు (సైకియాట్రిస్టు) వద్దకు వెళదామంటే నిరాకరిస్తున్నారు. గత ఆరుమాసాలుగా వారితో గొడవ పడి, మార్చలేక ఉద్యోగం మానేసి మా ఇంటికి వచ్చేసింది. స్కిజోఫ్రెనియా జీవితకాలం ఉంటుందని, అతనితో కలిసి ఉండటం కష్టమని భావిస్తోంది. స్నేహితులు, సన్నిహితుల సలహా ప్రకారం విడాకులు తీసుకోవాలనుకుంటున్నది. దీనిపై మీ అభిప్రాయం చెప్పండి.

**- ఒక సోదరి, చిత్తూరు.**



**జవాబు :** అమ్మా మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. మీ అల్లుడు స్కిజోఫ్రెనియాతో బాధపడుతున్నారని చెప్పారు. అందులో అనుమానించడం ఒక లక్షణం అయితే పూర్తిగా పరీక్షలు చేయకుండా అతని రుగ్మత తీవ్రతను నిర్ధారించలేము. కాబట్టి మొదట అతన్ని చికిత్సకు ఒప్పించే ప్రయత్నం చేయండి. మీ మాట వినకపోతే మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. వారు నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ చేయించే ప్రయత్నం చేస్తారు. వినకపోతే కేసుపెట్టి కోర్టుకు పంపుతారు. తీవ్రమైన స్కిజోఫ్రెనియా జీవిత కాలం ఉంటుంది. మందులు క్రమం తప్పకుండా వాడుతుంటే కొంత నియంత్రణలో ఉంటుంది. అయినా భార్యగా అతనితో కలిసి ఉండటం కొంత కష్టమే. మన ధర్మం, చట్టాలు ఎలాగైనా కలిసి జీవించాలని చెపుతాయి. అయితే తీవ్రమైన మానసిక రుగ్మతలతో బాధపడేవారినుంచి విడాకులు పొందిన వారు ఉన్నారు. అబ్బాయి తల్లిదండ్రులు, రహస్యం దాచి పెట్టి పెళ్లి చేయడం తప్పు. మీ అమ్మాయి విడాకులు తీసుకుంటే తప్పులేదు. న్యాయ నిపుణులను సంప్రదించి నిర్ణయం తీసుకోండి. ❑

వ్యధ

# పావ్‌భాజీ మసాలా

వీధుల్లో దొరికే తినుబండారాల్లో చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తుంది పావ్ భాజీ. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. ఆ మసాలా పొడి గనుక సిద్ధంగా ఉంటే.. ఈ వర్షాకాలం ఎప్పుడంటే అప్పుడు వేడివేడిగా పావ్‌భాజీ తిని ఆనందించవచ్చు. పావ్‌భాజీ మసాలా కోసం.. ధనియాలు-4 టేబుల్ స్పూన్లు, జీలకర్ర- 2 టేబుల్ స్పూన్లు, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాలు-టేబుల్ స్పూన్ చొప్పున, సోంపు-ముప్పావు టేబుట్ స్పూన్, కశ్మీరీ ఎండుమిర్చి-8, లవంగాలు-10, యాలకులు-2, ఒక బిర్యానీ ఆకు, రెండు అంగుళాల దాల్చినచెక్క, చెంచా పసుపు సిద్ధంగా ఉంచుకోవాలి. కడాయిలో ధనియాలు, జీలకర్రలను మంచి వాసన వచ్చేదాకా వేయించాలి. వాటిని పళ్లెంలోకి తీసి.. బిర్యానీ ఆకు, దాల్చినచెక్క, మిరియాలు, యాలకులు, లవంగాలు, సోంపులను వేయించాలి. చివర్లో కశ్మీరీ ఎండుమిర్చిని కూడా వేయించాలి. అన్నిటినీ చల్లారనిచ్చి.. ఆమ్‌చూర్ పౌడర్, పసుపు చేర్చి మెత్తడి పొడి చేయాలి. ఇక తినాలనిపించినప్పుడు ఉల్లి, టొమాటో, క్యాప్సికం, బంగాళదుపం, బఠాణీలతో చేసే భాజీలో-పావ్‌భాజీ మసాలా జోడించాలి. పావ్‌లను వెన్నతో వేయించి.. భాజీతో తింటే మస్త్ మజానే కదా! ❑





# 'శివమ్మతాయి'

**దక్షిణ భారతదేశం** నుండి మహా సమాధి పూర్వం సాయిబాబాను దర్శించిన వారే తక్కువ. అందులో మహిళలు మరీ తక్కువ. 1889 మే 29న మధ్యాహ్నం ఒంటి గంట సమయాన తమిళ దేశంలో కోయంబత్తూరులోని వెల్లకినారు అనే ఊరిలో రాజమ్మ జన్మించింది. ఈమె పెద్దనాన్న ఈ తంగవేలు గౌండర్ సన్యాసం స్వీకరించి, షిరిడీలోని సాయిబాబాను దర్శించారు. సాయిబాబాను తన గ్రామమునకు కూడా తీసుకొని వచ్చారని, రాజమ్మను శ్రీ సాయి దీవించారని చెబుతారు. ఈమెకు వివాహమైంది. కుమారుడు జన్మించాడు. ఆమెకు సాయి బాబాను దర్శించాలనే కోరిక కల్గింది. దానికి భర్త తన అసమతిని తెలియచేయలేదు. కాని, ఒక షరతు పెట్టినాడు. ఇటువంటి షరతులు పెట్టిన మరియొక భక్తుడు లక్ష్మణ్ కృష్ణాజీ నూల్కర్. ఒకటి నబ్రాహ్మణ వంటమనిషి దొరకవలయునని, రెండు చక్కని నాగపూర్ కమలాఫలములు లభించాలని, సాయి సంకల్పించుకున్నాచో కొదవేమున్నది? ఆ రెండు షరతులు వెంటనే నెరవేరినవి. నూల్కర్ సాయిని దర్శించాడు. రాజమ్మ భర్త సుబ్రహ్మణ్యం గౌండర్ 'మన ఇంటిలోని ఏడు పళ్ళు కలిగిన ఆవు ఏడు దినములలో అమ్ముడుపోయినచో, షిరిడీకి వెళదాము అన్నాడు. సాయి కృపవలన అది 4 రోజులలోనే అమ్ముడుపోయినది. ధర కూడ రూ.55 పలికినది. ఈ సాయి లీలా అనుభూతి ఫలితముగా 1908లో 17 సంవత్సరములు రాజమ్మ, భర్త సుబ్రహ్మణ్యం గౌండర్,పసిబిడ్డతో షిరిడీ వెళ్లి సాయిని దర్శించారు. 'అల్లా అచ్చా కరేగా' అనిదీవించి సాయి రాజమ్మను 'నల్లఇరు' (చల్లంగుండు) అని దీవించారు. సాయి వీరితో తమిళములోనే సంభాషించే వారు ఈమె సాయినాథుని అనేక లీలలను కనులారా గాంచినదని తెలియవస్తోంది. సాయిబాబా 6 అడుగులు ఎత్తు, పొడవైన ఏతులు (మోకాళ్ళు దాటినవి) కొనతేలిన ముక్కు కంటిపాపలు నీలముగా మిలమిల మెరయుచుతీక్షణమైన చూపుతో సాయి ఉండెడివారని ఈమె వర్ణించినది. సాయియే ఆమె నామమును శివమ్మతాయి అని మార్చినాడు. పెక్కుమారులు సాయి దర్శనము చేసిన ఈమె అనేక సాయి మందిరములకు ప్రతిష్ట చేసినది. స్వయముగా సాయి మందిరమును ఏర్పరుచుకున్న ధన్యజీవి. కర్నాటక, తమిళ రాష్ట్రాల్లో ఎందరికో సాయిని గూర్చి తెలిపిన భక్తురాలు.

**- యం.పి.సాయినాథ్**





ఆధ్యాత్మికం

## మంధాన, బుమ్రాలకు ఐసిసి అవార్డులు

**ఢిల్లీ:** టీమిండియా మహిళా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, భారత్ పురుషుల జట్టు స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాలకుఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవార్డులు లభించాయి. ప్లేయర్ ఆఫ్ దిమంత్ పురస్కారాలను ఈఇద్దరూ దక్కించు



కున్నారు. దక్షిణాఫ్రికాతో జరిగిన మహి ళల వన్డే సిరీస్‌లో 343 పరుగులు చేయడం మంధానకు కలిసొచ్చింది. ఇందులో 2సెంచరీలు ఉన్నాయి. దీంతో ప్లేయర్‌ఆఫ్ ది మంత్ పురస్కారాన్ని ప్రకటించింది. ఇక టీ20 వరల్డ్ కప్‌లో విశేషంగా రాణించిన బుమ్రా 15 వికెట్లతో టాప్‌లో నిలిచాడు. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ, ఆఫ్ఘనిస్థాన్ ప్లేయర్ రెహమానుల్లా గుర్బాజ్ నుండి పోటీ ఎదురైనా బుమ్రాను ఈ అవార్డు వరించింది.

## రచిన్‌కు బంపరాఫర్

### కివీస్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు

**ఢిల్లీ:** న్యూజిలాండ్ యంగ్ క్రికెటర్ రచిన్ రవీంద్రకు బంపర్ ఆఫర్ దక్కింది. కివీస్ బోర్డు సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్టులో తొలిసారి అతడు చోటు దక్కించుకున్నాడు. గత ఏడాది కాలంగా న్యూజిలాండ్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న రచిన్‌కు బోర్డు ఈ మేరకు సముచిత స్థానం కల్పించింది. 2024-25 ఏడాదికి గాను సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రతిపాదిత జాబితాలోని 20 మంది ఆటగాళ్లలో 24 ఏళ్ల రచిన్‌కు చోటు ఇచ్చింది. భారత్‌లోని బెంగుళూరు



మూలాలు ఉన్న రచిన రవీంద్ర స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్. గత ఏడాది కివీస్ తరపున అతడు 578 పరుగులు సాధించాడు. వన్డే వరల్డ్ కప్-2023లో అద్భుత ఆట తీరుతో ఐసీసీ ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ ఏడాది మార్చిలో ప్రతిష్టాత్మక సర్ రిచర్డ్ హాడ్లీ మెడల్ అందుకున్నాడు. తద్వారా ఈ మెడల్‌ను గెలిచిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. మూడు ఫార్మాట్లలోనూ నిలకడగా ఆడుతూ తాజాగా సెంట్రల్ కాంట్రాక్టు దక్కించుకున్నాడు.




## విశ్వక్రీడలకు కౌంట్‌డౌన్

### కోవిడ్ తర్వాత ఇదే తొలిసారి

### 32 క్రీడలు, 184 దేశాలు, 10,500 అథ్లెట్లు

### 26 నుండి అగస్టు 11తో ముగింపు

### ప్రపంచాన్ని చుట్టేస్తున్న క్రీడా మేనియా

### పారిస్ ఒలింపిక్స్‌కు ఎదురు చూపులు

**ఢిల్లీ:** పారిస్‌లో జరగనున్న విశ్వ క్రీడలకు కౌండౌన్ ప్రారంభమైంది. ఒలిపింక్స్ సమీపిస్తున్న కొద్దీ ప్రపంచం మొత్తాన్ని క్రీడా మేనియా చుట్టేస్తోంది. కోవిడ్ తర్వాత తొలిసారిగా పారిస్ ఒలింపిక్స్ జరుగుతుండటంతో వీటికి ప్రాధాన్యతన ఏర్పడింది. కరోనా మహమ్మారి కారణంగా 2020లో టోక్యో ఒలింపిక్స్‌ను ప్రేక్షకులు లేకుండా నిర్వహించారు. అయితే ఈసారి లక్షలాది మంది క్రీడాభిమానుల మధ్య ఈ విశ్వ క్రీడలను నిర్వహిస్తున్నారు. మరో రెండు వారాల్లో మొదలు కానున్న ఒలింపిక్స్ కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయి. పసిడి పతకాల వేటకై సమర్థులైన అథ్లెట్లను బరిలోకి వదులు తున్నాయి. దీనికి తగినట్లుగా పోడియంపై తమ దేశాల క్రీడాకారులను చూసేందుకు ఆయా దేశాల క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పారిస్ ఒలింపిక్స్-2024 ఈ నెల 26 శుక్రవారం నాడు ఆరంభ వేడుకలతో ఘనంగా ప్రారంభమై, అగస్టు 11వ తేదీతో ముగియనున్నాయి. అయితే అంతకు రెండు రోజుల ముందే అంటే జూలై 24వ తేదీ నుండి సాకర్, రగ్బీ సెవెన్స్, ఆర్చరీ, హ్యాండ్ బాల్ పోటీలు మొదలుకానున్నాయి. ఈ ప్రారంభ వేడుకలు పారిస్‌లోని డి అస్టర్‌లిట్జ్, పాంట్ డి ఐనాలోన జరుగుతాయి. అయితే ఈసారి ఒలింపిక్స్ చరిత్రలో మొదటిసారిగా ప్రారంభ వేడుకలు స్టేడియంలో నిర్వహించకపోవడం విశేషం. ఈ విశ్వ వ్యాప్త పోటీలకు 32 క్రీడలకు సంబంధించి 45 విభాగాల్లో 329 ఈ వెంట్లను నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 184 దేశాల నుండి 10,000 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. ఈ 184 దేశాల నుండే కాకుండా రష్యా, వెలారస్ నుండి 45 మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. ఈ రెండు దేశాలను అంతర్జాయతీ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేయడంతో వారు తటస్థ అథ్లెట్లుగా పోటీ పదతారు. ఈ ఒలింపిక్స్‌లో మొత్తం 329 బంగారు పతకాల కోసం అథ్లెట్లు తమ శక్తి, యుక్తులను ధారపోస్తున్నారు. ఈ క్రీలకు అత్యధికంగా అమెరికా ఈ ఒలింపిక్స్‌కు 588 మంది అథ్లెట్లను పంపుతోంది. భారత్ 15 విభాగాల్లో పాల్గొంటుండగా, దేశం నుండి దాదాపు 100 మంది అథ్లెట్లు పతకాల కోసం ప్రపంచ దేశాల అథ్లెట్లతో తలపడనున్నారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పారిస్ ఒలింపిక్స్ కోసం 28 మంది సభ్యులతో కూడిన భారతీయ ట్రాక్ అండ్ ఫీల్డ్ బృందాన్ని ఇప్పటికే ఎంపిక చేసింది. భారత్ బృందానికి జూవెలిన్ త్రోయర్, టోక్యో ఒలింపిక్స్ గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా నాయకత్వం వహించనున్నాడు. ఇక ఈసారి ఒలింపిక్స్‌లో బ్రేక్ డ్యాన్స్‌ను మొదటిసారిగా ప్రవేశపెట్టడం విశేషం. స్కేట్‌బోర్డింగ్, స్పోర్ట్ క్లైంబింగ్, సర్ఫింగ్ రెండోసారి కూడా ఒలింపిక్స్‌లో భాగమయ్యాయి. పారిస్ ఒలింపిక్స్‌కు మొత్తం 35 వేదికలను ఉపయోగించనున్నారు. ఇవన్నీ చాలా వరకూ పారిస్ పరిసరాల్లోనే ఉన్నాయి.

## జింబాబ్వేపై టీమిండియా విజయం

### 23 పరుగుల తేడాతో అతిథ్య దేశం ఓటమి

### టి 20లో 2-1తో ముందంజలో భారత్

**ఢిల్లీ:** స్వంత గడ్డ మీద టీమిండియా చేతిలో జింబాబ్వేకు రెండో ఘోర పరాభం ఎదురైంది. జింబాబ్వే పర్యటనలో ఉన్న టీమిండియా ఈ సిరీస్‌లో 2-1తో ముందంజలో ఉంది. టీ 20 మూడో మ్యాచ్‌లో పర్యాటక జట్టును నిర్ణీత 20 ఓవర్లలో 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే 9 వికెట్ల నష్టానికి 159 పరుగుల వద్దే బ్రేక్ పడింది. ఈ భారీ ఛేదనలో జింబాబ్వేకు రెండో ఓవర్లలోనే షాక్ తగిలింది. అవేశ్ ఖాన్ వేసిన అ ఓవర్లో ఓపెనర్ వెస్లీ మద్వెరె ఒక పరుగుకే అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. మరువని 13 పరుగులతో ఉండగా, ఖలీల్ అహమద్ 3వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. ప్రమాదకర బ్రియాన్ బెన్నెట్ 4 పరుగులు చేసేటప్పటికే అవేశ్ ఖాన్ ఔట్ చేయగా, కెప్టెన్ సికిందర్ రజా 15 పరుగులతో మరోసారి విఫలమయ్యాడు. జోనాథన్ క్యాంప్‌బెల్ కూడా ఒక పరుగతో విఫలం చెందాడు. ఈ రెండు వికెట్లూ సుందర్ ఖాతాలోకే వెళ్లాయి. భారత్ బౌలర్ల ధాటికి జింబాబ్వే 7 ఓవర్లలకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. 39 పరుగులకే 5 వికెట్లు నష్టపోయిన జింబాబ్వేను మైయర్స్, క్లైవ్ అదుకున్నారు. ఈ ఇద్దరూ భారత్ బౌలర్లను సమర్థవంతంగా అడ్డుకున్నారు. వేగంగా అడక పోయినా వికెట్లను కాపాడుకున్నారు. ఐదో వికెట్‌కు 77 పరుగులు జోడించి ఈ జోడీని ఎట్టకేలకు సుందర్ విడదీశాడు. దీంతో డియోన్ మైయర్స్ 49 బంతుల్లో 65 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గాను, క్లైవ్ మదండె 26 బంతుల్లో 37 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఇక జింబాబ్వేతో జరుగుతున్న మూడో టీ 20 టోర్నీలో భారత్ భారీ స్కోరు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ వీవిహారం చేయగా, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అర్థ సెంచరీతో పర్యాటక జట్టు ముందు టీమిండియా భారీ స్కోరు చేసింది. హరారే వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకునన గిల్ సేన తుది జట్టులో నాలుగు మార్పులతో బరిలోకి దిగింది. వరల్డ్ కప్ గెలిచిన జట్టులో ఉన్న జైస్వాల్, శాంసన్, దూబె జింబాబ్వేతో తలపడే టీమిండియా జట్టులో తాజాగా జాయిన్ అయ్యారు. ఫేస్ బౌలర్లల ముకేశ్‌కు రెస్ట్ ఇచ్చిన టీమ్ మేనేజ్‌మెంట్ ఖలీల్ అహ్మద్‌ను ఫైనల్ లెవన్‌కు తీసుకుంది. ధ్రువ్ జూరెల్ స్థానంలో శాంసన్‌కు వికెట్ కీపింగ్ బాధ్యతలను అప్పగించింది. గిల్‌తో ఓపెనరల్‌గా వచ్చిన జైస్వాల్ తొలి ఓవర్లోనే రెండు



ఫోర్లు, సిక్సర్‌తో తన ఉద్దేశాన్ని చాటాడు. రెండో ఓవర్లో గిల్ సైతం 4, 6, 4 తో భారత్ స్కోరు రాకెట్ వేగాన్ని తలపించింది. ఈ ఇద్దరూ దూకుడుగా అడటంతో 8 ఓవర్లు ముగిసే సరికి భారత్ వికెట్ నష్టపోకుండా 67 పరుగులు చేసింది. తొమ్మిదో ఓవర్లో రజా వేసిన బంతిని స్వీప్ చేయబోయిన జైస్వాల్, బెన్నెట్‌కుక్యాచ్ ఇచ్చివెనుదిరగడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన అభిషేక్ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. కానీ రుతురాజ్ అండతో గిల్ రెచ్చిపోయాడు. శుభ్‌మన్ గిల్ 49 బంతుల్లో 66 పరుగులు, 7 ఫోర్లు, 3 సిక్సులు, రుతురాజ్ గైక్వాడ్ 28 బతుల్లో 49 పరుగులు, 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించారు. యశస్వీ జైస్వాల్ 27 బంతుల్లో 36 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సలతో అకట్టుకున్నాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో 10 పరుగులతో సరిపెట్టాడు. సంజు శాంసన్ 7 బంతుల్లో 12 పరుగులు, రింకూ సింగ్ ఒక పరుగుతో నాటౌట్‌గా నిలిచారు. దీంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది.

## పాక్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన

### చీఫ్ సెలక్టర్, సెలక్టర్, కెప్టెన్‌పై వేటు

**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9 టోర్నీలో ఘోరంగా వైఫ ల్యం చెందడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్రంగా పరిగణిస్తోంది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రక్షాళన చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తొలుత చీఫ్ సెలక్టర్ వహాబ్ రియాజ్‌పై వేటు వేసింది. అదే విధంగా సెలక్టర్ పదవి నుండి కూడా అబ్దుల్ రజాక్‌ను తప్పించింది. ఇక పాక్ క్రికెట్ జట్టు కెప్టెన్ బాబర్ అజంను కూడా సారధ్య బాధ్యతల నుండి తప్పిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఈ విషయంలో పాక్ టీం హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టన్ నిర్ణయానికే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. అయితే సెలక్షన్ కమిటీ విషయంలో మాత్రం ఈ మేరకు తామే నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది. వహాబ్ రియాజ్, అబ్దుల్ రజాక్‌లను తప్పించాలని పాక్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆదేశించడం విశేషం. వీరిద్దరినీ మినహాయిస్తే సెలక్షన్ కమిటీలో ఇంకో ఐదుగురు మిగులుతారు. హెడ్ కోచ్, కెప్టెన్ (సంబంధిత ఫార్మాట్), మహ్మద్ యాసఫ్, అసద్ షఫిక్, బిలాల్ అఫ్జల్, డేటా అనలిస్టు ఉంటారు. ఇక రియాస్, రజాక్ స్థానాలను ఇప్పట్లో భర్తీ చేసేందుకు పాక్ క్రికెట్ బోర్డు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రజాక్‌కు డబుల్ షాకి చ్చింది. మహిళా సెలక్షన్ కమిటీ విధుల నుండి కూడా అతడిని తప్పించింది. ఇక పరిమిత ఓవర్ల క్రికెట్ ప్రక్షాళనలో భాగంగా వన్డే, టీ 20 జట్ల కెప్టెన్‌గా వ్యవహరించిన బాబర్ అజంపై వేటు వేసేందుకు సిద్ధమవుతోంది. సారధి అతడిని తప్పించేందుకు బోర్డు మొగ్గు చూపుతోంది. వన్డే వరల్డ్ కప్-2023లో పాకిస్థాన్ కనీసం సెమీస్‌కు కూడా చేకుండా నిష్క్రమించిన నేపథ్యంలో బాబర్ అజం మూడు ఫార్మాట్ల కెప్టెన్సీకి గుడ్‌బై చెప్పాడు. ఈ క్రమంలో టెస్టు పగ్గాలను షాన్ మసూద్‌కు, టీ 20కి షాహిన్ అఫ్రిదిని నియమించింది. అయితే షాహిన్ కెప్టెన్‌గా విఫలం కావడంతో టీ 20 ప్రపంచ కప్-2024 ఆంభానికి ముందే బాబర్ అజంకు మళ్లీ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది.

# వాణిజ్యం

## రూ.7 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, జూలై 10:** వరుస లాభాలతో దూసుకెళుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఏ రోజుకారోజు సరికొత్త గరిష్టాలు నెలకొల్పుతున్న సూచీలకు గట్టి షాక్ తగిలింది. బుధవారం ఉదయం కూడా ఎప్పటిలానే రికార్డు స్థాయిల వద్ద ఆరంభమైన సూచీలు, ఒక్కసారిగా యూటర్న్ తీసుకునానయి. సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్లు మేర నష్టపోయింది. నిఫ్టీ కూడా దాదాపు 300 పాయింట్లు నష్టాన్ని చవిచూసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు సూచీల పతనాన్ని శాసించాయి. సెన్సెక్స్ ఉదయం 80,481.36 పాయింట్ల రికార్డు గరిష్టాల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.7 లక్షల కోట్లు హరించుకుపోయింది. ఇంట్రాడేలో 915.88 పాయింట్లు నష్టంతో 79,435.76 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. తర్వాత కోలుకుంది. చివరికి 426.87 పాయింట్లు నష్టపోయి 79,924.77పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 116.20 పాయింట్లు నష్టపోయి 24,317 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.56గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా అత్యధికంగా 6.69 శాతం మేర నష్టపోయింది. ఎక్స్‌యువి 700 వేరియంట్‌పై రూ.2 లక్షల వరకు డిస్కౌంట్ ప్రకటించడం ఇందుకుకారణం. టాటా మోటార్స్ షేర్లపైనా ప్రతికూల ప్రభావం పడింది. సెన్సెక్స్30లోమహీంద్రాతో పాటు టాటా స్టీల్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టపోయాయి. ఏసియన్ పెయింట్స్,పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 84.83డాలర్లు, బంగారం ఔన్సు ధర 2379 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.



## షెల్‌తో జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్స్ జత

**ముంబై, జూలై 10:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో దానికి అనుగుణంగా చార్జింగ్ సదుపాయాలను అందించడంపై కంపెనీలు ప్రముఖంగా దృష్టిసారించాయి. ఇప్పుడు ఇదే బాటలో జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్స్ ఇండియా విభాగం దేశవ్యాప్తంగా ఈవీల కోసం పబ్లిక్ చార్జింగ్ మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి షెల్ ఇండియాతో జత కట్టింది. ఈ విషయాన్ని అధికారులు బుధవారం తెలిపారు. రెండు సంస్థల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం, జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్స్ ఇండియా కస్టమర్లు తమ వాహనాలను ఛార్జింగ్ చేసుకోవడానికి ఇకపై షెల్ కంపెనీకి చెందిన ఛార్జింగ్ స్టేషన్ నెట్‌వర్క్‌లను ఉపయోగించుకోవచ్చు. షెల్ ఇండియా భారతదేశంలోని వివిధ ప్రదేశాలలో 50కెడబ్ల్యు, 60కెడబ్ల్యు సిడి ఫాస్ట్ ఛార్జర్లను అందిస్తుంది. ఒప్పందం ప్రకారం, ఈ సదుపాయాలను జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ వినియోగదారులు వాడుకోవచ్చు. జెఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా ఒక ప్రకటనలో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఈవీ స్వీకరణను వేగవంతం చేయడంలో ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుంది. మౌలిక సదుపాయాల విస్తరణ ఈవీ




ఫాస్ట్ ఛార్జింగ్‌ను మరింత సౌకర్యవంతంగా, అందుబాటులోకి తెస్తుంది. ఈవీ కస్టమర్‌లు అవాంతరాలు లేని సుదూర ప్రయాణాలను ప్లాన్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. షెల్ ఇండియా మార్కెట్స్ డైరెక్టర్ సంజయ్ వర్కీ మాట్లాడుతూ, దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతం చేయడమే ఈ భాగస్వామ్య లక్ష్యం అని తెలిపారు.

## ఎస్‌యువిలపై టాటా, మహీంద్రా డిస్కౌంట్!

**న్యూఢిల్లీ, జూలై 10:** దేశీయ ఆటో మొబైల్ కంపెనీలు తమ ఎస్‌యువిల ధరలను తగ్గిస్తు న్నాయి. ప్రముఖ కంపెనీలైన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా ఇప్పటికే వివిధ మోడళ్లపై డిస్కౌంట్ ప్రకటించాయి. డిమాండ్‌ను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా తన ఎక్స్‌యువి 700ను తీసుకొచ్చి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఏ7 శ్రేణి వాహన ధరలను రూ.2 లక్షల వరకు తగ్గించింది. ఈ మోడల్ ధరలు ఇకపై రూ.19.49 లక్షల నుంచి ప్రారంభం కానున్నాయి. నాలుగు నెలల పాటు తగ్గించిన ధరలుఅందుబాటులో ఉంటాయని మహీంద్రా వెల్లడించింది. మార్కెట్లో ఈమోడల్ ఇప్పటికే విక్రయాల పరంగా 2లక్షల మైలు రాయిని అందుకుంది. మరో ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ టాటా మోటా ర్స్ కూడా తన ఫ్లాగ్‌షిప్ ఎంపిక చేసిన మోడళ్లపై రూ.70వేల వరకు తగ్గిం పునుఅందిస్తోంది. దీంతోపాటు రూ.1.4లక్షల విలువైనప్రయోజనాలనూ అందిస్తోంది.

## జియోకు బిఎస్‌ఎన్‌ఎల్ గట్టి పోటీ!

**ముంబై, జూలై 10:** ఇటీవల భారతీయ టెలికం రంగంలో దిగ్గజంగా కొనసాగుతున్న రిలయన్స్ జియో తనటారిఫ్ రేట్ల పెంపును ప్రకటించింది. దీని తర్వాత ఇతర సంస్థలైన ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు ఇదే దారిలో పెంపులు ప్రకటించిన విషయం విదితమే. దీంతో సెల్‌ఫోన్ వినియోగదారులపై భారం అధికమైంది. ఈ పెంపులకు నిరసనగా అనేక మంది వినియోగదారులు తమ ఆగ్రహాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెట్టారు. రేట్లను అకస్మాత్తుగా పెంచడంపై జియోయూజర్లు అసహనం వ్యక్తం చేశారు. దీంతో వారు తమ ఆగ్రహాన్ని వ్యక్తంచేసేందుకు జియో బైకాట్ అంటూ 40వేల మంది ట్విట్టర్లో పోస్టులు చేశారు. దీంతో బాయ్‌కాట్ జియోఅనేక ట్యాగ్‌ట్రెండ్ అయింది. ఈ క్రమంలో దేశంలోని మూడు అతిపెద్ద ప్రైవేట్ టెలికం కంపెనీలు తమ టారిఫ్ రేట్లను పెంచడంతో చాలా మంది ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్‌ఎన్‌ఎల్‌కు పోర్ట్ అవ్వాలని చూస్తున్నారు. వాస్త వానికి బిఎస్‌ఎన్‌ఎల్ మార్కెట్లోని ఇతర టెలికం కంపెనీల కంటే తక్కువధరలకే మెరుగైన రీఛార్జ్ ప్లాన్లను అందిస్తుందని వినియోగదారులు చెబుతున్నారు.

## అసౌకర్యంగా ఉండేందుకు లగ్జరీ కార్లు కొనరు: సుప్రీం

**న్యూఢిల్లీ, జూలై 10:** వినియోగదారులు తమ అసౌకర్యం కోసం విలాసవంతమైన కార్లను కొనుగోలు చేయరని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంజ్ ఉత్పత్తుల్లో తలెత్తిన సమస్యల పరిష్కారంపై దాఖలైన పిటిషన్‌ను కోర్టు సమర్థించింది. జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, జస్టిస్ పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం రెండు వేర్వేరు కేసుల అప్పీళ్లను పరిష్కరించింది. సంస్థ డైరెక్టర్ల కోసం కొనుగోలు చేసిన బెంజ్ కార్ల విషయంలో సమస్యలను ఎదుర్కొన్న రెండు కంపెనీలు వేర్వేరుగా జాతీయ వినియోగ దారుల వివాదాల పరిష్కార కమిషన్‌ను (ఎన్‌సిడిఆర్‌సి)ను ఆశ్రయించాయి. మొదటి కేసులో కంట్రోల్స్ అండ్ స్విచ్ గేర్ కంపెనీ లిమిటెడ్ దాని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల కోసం రెండు మెర్సిడెస్ కార్లను కొనుగోలు చేసింది. బెంజ్ అనేకసార్లు మరమ్మతులు చేసినప్పటికీ కార్లలోని హీటింగ్ సమస్య ను తగ్గించలేకపోయింది. దాంతో కంపెనీ ఎన్‌సిడిఆర్‌సిని సంప్రదించింది. వినియోగదారులకు అను కూలంగా తీర్పు రావడంతో దాన్ని సవాలు చేస్తూ బెంజ్ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కారును వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించినట్లు కోర్టులో వాదించింది. కానీ అందుకు సరైన ఆధారా లు సమర్పించలేకపోయింది. దాంతో పూర్తి వివరాలు పరిశీలించిన కోర్టు ఎన్‌సిడిఆర్‌సి తీర్పును సమ ర్థించింది. కస్టమర్ మెర్సిడెస్ కారుకు బదులుగా వేరే కొత్త కారు ఇవ్వాలని లేదా బెంజ్ కారు కొనుగోలుకు అయిన రూ.1.15 కోట్లలో సగం తిరిగి చెల్లించాలని ఆదేశించింది. రెండో కేసులో సిజి పవర్ అండ్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ తన మేనేజింగ్ డైరెక్టర్ కోసం మెర్సిడెస్ ఈ-క్లాస్ కారును 2006లో కొనుగోలు చేసింది. ప్రమాదవశాత్తు ఈ కారు వేరే వాహనంతో ఢీకొట్టింది. అయితే సరైన రీతిలో ఎయిర్‌బ్యాగ్‌లు అమర్చకపోవడం వల్ల డైరెక్టర్ తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయంపై



బెంజ్ కంపెనీను సంప్రదిస్తే డ్రైవర్ స్థానంలో ఉన్న వారికి సీట్ బెల్ట్ ఉండడంతో ప్రమాద తీవ్రత అంతగా ఉండదని చెప్పింది. ఈ ప్రమాదంలో ఎయిర్‌బ్యాగ్‌ని అమర్చడం అవసరం లేదని బెంజ్ వాదించింది. ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చకపోవడం వల్ల సర్వీస్‌లో లోపం ఉన్నందుకు ఎన్‌సిడిఆర్‌సి రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలని బెంజ్‌ను ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ మెర్సిడెస్ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. ఈ కేసులోనూ వినియోగదారుకు అనుకూలంగా ఎన్‌సిడిఆర్‌సి ఇచ్చిన తీర్పును కోర్టు సమర్థించింది. ఈ కేసులు విచారించిన ధర్మాసనం తీర్పు వెలు వరిస్తూ 'ఏదైనా ఉత్పత్తులు కొనేప్పుడు వినియోగదారులు కంపెనీలు ప్రచురించిన బ్రోచర్లు చూసి ఆకర్షితులవుతారు. సంస్థలు వాటిపై ఉన్న ప్రతి సౌకర్యాలను వినియోగదారులకు అందించాల్సిందే. దానిపై నమ్మకంతోనే కంపెనీ వస్తువులను కొనుగోలు చేస్తారు అని స్పష్టం చేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.